
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 09-4-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 99 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50






ఎండల్లో ఎన్నికలు

భానుడి భగభగల మధ్య నిర్వహణ ఎలా..?

- గరిష్ట ఉష్ణోగ్రతలు తప్పవంటున్న వాతావరణ విభాగం
- వడగాలుల తీవ్రతా అధికమే
- ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం

స్పందించని ఈసీ
అడ్వైజరీలతో కాలక్షేపం చేస్తున్న ఐఎండీ, ఎన్‌డీఎంఏ

మండు వేసవిలోనూ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో తలమునకలై పోతున్నారు. ఓటర్లు సైతం ఎండను లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో రాజకీయ ర్యాలీలు, సభలకు హాజరవుతున్నారు. ఓటింగ్ రోజు అయితే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం తప్పనిసరి. ఇవన్నీ ప్రమాదంతో కూడుకున్నవే. తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో మన దేశం ఎన్నికలకు సిద్ధంగా ఉన్నదా అనేదే ఇక్కడ ప్రశ్న



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ నెల19తో ప్రారంభమయ్యే ఓట్ల పండుగ జూన్ 1వ తేదీ వరకూ కొనసాగుతుంది. లోక్‌సభ ఎన్నికలు ఎప్పుడూ వేసవిలోనే వస్తుంటాయి. అయితే ఈ ఏడాది సగటు ఉష్ణోగ్రతల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఈ కాలంలో 10 నుండి 20 రోజుల పాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రతి వేసవిలో నాలుగు నుండి ఎనిమిది రోజుల పాటు మాత్రమే వడగాలులు వీస్తుంటాయి. ఈసారి ఆ ప్రమాదం మరింత అధికంగా ఉంది. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ఎన్నికల కమిషన్ మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఎవరేమైతే నాకేమిటంటూ ఎన్నికల నిర్వహణకు సిద్ధ పడుతోంది. వాతావరణ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మాత్రం అడ్వైజరీలు జారీ చేస్తూ కాలక్షేపం చేస్తున్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ అయితే ఆ పని కూడా చేయడం లేదు.

వేసవి ప్రభావం తప్పదు

ఈ నెల 19న తొలి దశలో, 26న రెండో దశలో పోలింగ్ జరుగుతుంది. ఈ రెండు దశలపై వేసవి ప్రభావం తప్పదని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ రెండు దశల్లోనూ ఉత్తర, పశ్చిమ, మధ్య భారతంలోని పలు నియోజకవర్గాల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. పోలింగ్ తేదీ నాడు ఈ ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అంచనా. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కేవలం అడ్వైజరీలు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నాయి. ఈ నెల 19న 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ...5లో

అడ్వైజరీలతో సరి

వాతావరణ అంచనాలపై ఎన్నికల కమిషన్‌కు ఐఎండీ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) అడ్వైజరీలు పంపాయి. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ బయటకు రావద్దని సూచించాయి. అయితే ఎన్నికల సన్నాహాలపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఎలాంటి సూచనలు అందజేయలేదు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉదయం, సాయంత్రం మాత్రమే ప్రచారం నిర్వహిస్తే బాగుంటుందని పార్టీల కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నాయకులు సైతం ఉదయం, సాయంత్రం మాత్రమే ప్రచార సభలు నిర్వహిస్తున్నారు.

41 శాతం స్థానాల్లో నేరచరితులు

మనీ,క్రైమ్ రికార్డుల్లో బీజేపీ అభ్యర్థులే టాప్ :ఏడీఆర్ నివేదిక

వివరాలు 2లో



కరువు నిధులడిగితే కదలరేం?

ప్రతిదానికీ పేచీ పడే పరిస్థితి రానివ్వొద్దు

- కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన సుప్రీం
- కర్నాటక అభ్యర్థనపై స్పష్టమైన ప్రకటనతో రండి : అటార్నీ, సొలిసిటర్ జనరల్స్‌ను ఆదేశించిన కోర్టు

న్యూఢిల్లీ : తీవ్ర కరువు, నీటి ఎద్దడితో అల్లాడుతున్న కర్నాటక జాతీయ విపత్తు సహాయ నిధి (ఎన్‌డీఆర్‌ఎఫ్) నిధుల కోసం అభ్యర్థిస్తే కేంద్రం స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతిదానికి పేచీ పడే పరిస్థితి రానివ్వొద్దని కోర్టు కేంద్రాన్ని హెచ్చరించింది. కేంద్రానికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేస్తూ పలు రాష్ట్రాలు తమ వద్దకు రావాల్సి వస్తోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కరువు నిధుల విడుదల కోసం ఎన్నిసార్లు కేంద్రాన్ని అభ్యర్థించినా ఫలితం లేకపోవడంతో కర్నాటక ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిని విచారణకు స్వీకరించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం కరువు ఉపశమనానికి సంబంధించి కేంద్రం వైఖరిని తెలియజేస్తూ స్పష్టమైన ప్రకటనతో తదుపరి విచారణ తేదీ నాటికల్లా తమ ముందుకు రావాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతానుద్దేశించి ధర్మాసనం ఆదేశించింది. కరువు నిధుల కోసం కర్నాటక చేసిన అభ్యర్థనపై తగాదాపడే దాకా పరిస్థితి రానివ్వొద్దని కేంద్రానికి సూచించింది. ఇటీవల కాలంలో రాష్ట్రాలకు మరీ ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు న్యాయంగా ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకుండా కేంద్రం ఇబ్బందులు పెడుతుండడంతో వేరే గత్యంతరం లేక రాష్ట్రాలు సుప్రీం కోర్టునాశ్రయిస్తున్నాయి. కేరళ, తమిళనాడు, కర్నాటక ఆర్థిక నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై కోర్టునాశ్రయించాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకున్న సుప్రీం ధర్మాసనం ఇలా వ్యాఖ్యానించింది. "కేంద్రం, రాష్ట్రం ...15లో



ఈసీ విశేషాధికారాలతో ఐటీ అధికారులను ఆదేశించాలి



సీపీఐ(ఎం) త్రిస్సూర్ జిల్లా శాఖ ఖాతా స్తంభనపై సీఈసీకి సీతారాం ఏచూరి లేఖ

న్యూఢిల్లీ : త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే లక్ష్యంతో, దుష్ట తలంపుతో సీపీఐ(ఎం) త్రిస్సూర్ జిల్లా కమిటీ బ్యాంక్ అకౌంట్‌ను స్తంభింపచేశారని, ఐటీ నోటీసులు జారీ చేశారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి లేఖ రాశారు. లోక్‌సభ ఎన్నికల ...15లో

కవితకు బెయిల్ నిరాకరణ



కొడుకు పరీక్షలు సరైన కారణం కాదు : ట్రయల్ కోర్టు

ప్రభావితం చేయలేరని, నమ్మలేమని ఉత్తర్వులో వెల్లడి

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ ఎవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు) మధ్యంతర బెయిల్ నిరాకరించింది. ఈ బెయిల్ పై ఈడీ చేసిన అభ్యంతరాలు, కోర్టులో పేర్కొన్న ఆధారాలు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పిల్లల పరీక్షలకు ...6లో

'జైల్ కా జవాబ్ ఓట్ సే'

ఆప్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



న్యూఢిల్లీ : ఆప్ సరికొత్త థీమ్‌తో ఎన్నికల ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టింది. కేజ్రీవాల్‌ను జైలుకు పంపినందుకు ఓటుతో సమాధానం చెప్పండంటూ 'జైల్ కా ...15లో



నాపై కుట్ర జరుగుతోంది

నన్ను కింద పడేయాలని చూస్తున్నారు: సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

- కొడంగల్ నా గుండె చప్పుడు
- వంశీ చందర్‌రెడ్డిని గెలిపిస్తే మీ సిపాయిలా పనిచేస్తాడు : పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీఎం


నవతెలంగాణ-కొడంగల్, పరిగి

"రేవంత్‌రెడ్డిని దెబ్బతీయడానికి వెనుక గూడుపుఠాణి చేస్తున్నారు. నాపై కుట్ర జరుగుతోంది. నన్ను కింద పడేయాలని బీఆర్‌ఎస్, బీజేపీ చూస్తున్నాయి. మనల్ని దెబ్బతీయడానికి పన్నాగాలు పన్నుతున్నాయి. ఇది రేవంత్‌రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడమే. కొడంగల్ నుంచి 60 ఏండ్ల కిందట అచ్యుతరెడ్డి మంత్రి అయ్యారు. మళ్లీ ఆ తర్వాత లేరు. కొడంగల్ నుంచి గెలిచిన నాకు సోనియా గాంధీ ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. 100 రోజుల్లో కొడంగల్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కొడంగల్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో నిర్వహించారు. మండలాల వారీగా సమావేశం నిర్వహించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డితో కలిసి కార్యకర్తలనుద్దేశించి సీఎం మాట్లాడారు. ఆ తర్వాత మీడియా ప్రతినిధులతోనూ మాట్లాడారు. కొడంగల్ తన గుండెచప్పుడు అని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీ చందం రెడ్డిని గెలిపిస్తే సిపాయిలా పనిచేస్తారని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి 60 ఏండ్ల కిందట అచ్యుతరెడ్డి గెలిచి రెవెన్యూ శాఖ ...6లో

రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ ఉగాది శుభాకాంక్షలు

కేసీఆర్, భట్టి సహా పలువురి విషెస్.. 7లో







ఆందోళన వద్దు..

- నీటి సరఫరాకు ఢోకాలేదు
- నెలకు 2.5 లక్షల ట్రిప్పుల మేర నీటి సరఫరాకు ప్రణాళికలు
- అందుబాటులో మరిన్ని ట్యాంకర్లు
- భూగర్భజలాలు అడుగంటడం, బోర్లు ఎండిపోవడంతో పెరిగిన ట్యాంకర్ల వినియోగం
- ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి
- పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

"హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది.. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. తాగునీటి సరఫరాకు ఇబ్బందేం లేదు" అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ తెలిపారు. నగరంలో తాగునీటి సరఫరా పరిస్థితిపై సోమవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది భూగర్భ జలాలు తగ్గడం, బోర్లు ఎండిపోవడంతో నగరంలో గతం కంటే ట్యాంకర్ వాటర్‌కు డిమాండ్ పెరిగిందని అన్నారు. అయినా అందుకు తగ్గట్టుగానే నీరు సరఫరా చేస్తున్నట్టు వెల్లడించారు. ఈసారి అదనంగా 100 ఎంఎల్‌డీల నీరు సరఫరా చేస్తున్నామన్నారు. అవసరమైతే మరో 100 ఎంఎల్‌డీల నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిద్ధంగా ఉందని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి మూడు నెలల్లోనే అదనంగా 10 వేల మంది వినియోగదారులు ట్యాంకర్లు బుక్ చేసుకున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ పంపింగ్ సైతం ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఆయా రిజర్వాయర్లలో కూడా సమృద్ధిగా తాగునీటి లభ్యత ఉందన్నారు. కానీ కొందరు బెంగళూర్ పరిస్థితి నగరంలో వస్తుందని ప్రచారం చేస్తున్నారని, అందులో నిజం లేదన్నారు. ఇతర పట్టణాలతో మరో నగరాన్ని పోల్చడం సరికాదన్నారు. అక్కడి నీటి సోర్స్ వేరు, మన రాష్ట్రంలో నీటి సోర్స్ వేరన్నారు. రాబోయే రోజుల్లో రోజుకు 300 ట్యాంకర్ల ద్వారా 1200 ట్రిప్పులు సరఫరా చేస్తామన్నారు. నెలకు 2.5 లక్షల ట్రిప్పుల మేర నీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు వేశామన్నారు నగరంతోపాటు ఓఆర్ఆర్ పరిధిలో అవసరమైన చోట అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ట్యాంకర్ బుక్ చేసిన 12 గంటల్లోపే డెలివరీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కొత్త ట్యాంకర్ల కోసం ఆర్టీఏ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి సరఫరా చేసే నీటిని శుద్ధి చేసేందుకు గండిపేట్ కాండూట్ మీద చిన్న నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్లు, జంక్షన్లు, ప్రధాన ఆస్పత్రులు, ఇతర జన సంచార ప్రదేశాల్లో 200 చలివేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నగరంలో భూగర్భ నీటి మట్టాల్ని పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ట్యాంకర్ ద్వారా వాటర్ బుక్ చేసుకుంటున్న వినియోగదారులకు, ఒకవైపు నీరు సరఫరా చేస్తూనే మరో వైపు ఇండ్లల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకునేందుకు అవగాహన కల్పిస్తామన్నారు. అందుకోసం పలు స్వచ్ఛంద సంస్థల్ని ఉపయోగించుకుంటామన్నారు. ఇంకుడు గుంతలు లేనివారికి కొత్తవి నిర్మించడం, ఉన్న వాటిని మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకుడు గుంతలు లేని వారు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇలా చేస్తేనే వచ్చే ఏడాది నాటికి ట్యాంకర్ల ద్వారా నీరు బుక్ చేసుకునే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, ఈడీ డా.ఎం.సత్యనారాయణ, డైరెక్టర్లు, ఆర్టీఏ అధికారులు, సీజీఎంలు, జీఎంలు, ఎన్జీవో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రగతిశీల తెలంగాణను నిర్మిద్దాం

- ఉగాది సందర్భంగా గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ స్ఫూర్తితో ప్రగతిశీల తెలంగాణను, స్వావలంబన భారతాన్ని నిర్మిద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆశావహ దృక్పథంతో ఎదుర్కొనేందుకు సంప్రదాయ ఉగాది పచ్చడిలోని విభిన్న రుచులు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

రాజ్‌భవనలో నేడు సాంస్కృతిక ప్రదర్శనలు

ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మంగళవారం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ గవర్నర్... సీఎం, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించారు. ప్రదర్శనల అనంతరం తేనీటి విందు ఇవ్వనున్నారు.

ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి

- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెలికాం రెగ్యులేటరీతోపాటు పోలీసు ఉన్నతాధికారులను కూడా విచారణకు పిలవాలంటూ ఆయన రేవంత్ సర్కార్‌కు సవాల్ విసిరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో క్రిశాంక్ మాట్లాడుతూ... టెలికాం సంస్థలకు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? అని ప్రశ్నించారు. ఈ పేరు చెప్పి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా, మాజీ సీఎం కేసీఆర్‌పైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. ఇదే దాని అసలు లక్ష్యమని తెలిపారు. వంద కోట్లు ఖర్చు చేసి నిర్వహించిన తుక్కుగూడ సభలో కొత్తదనమేమీ లేదని ఎద్దేవా చేశారు. గత నాలుగు నెలల తమ పాలనలో ప్రజలకు ఏం చేశామనే విషయాన్ని ఆ సభ ద్వారా కాంగ్రెస్ నేతలు ప్రజలకు తెలిపితే బాగుండేదని వ్యాఖ్యానించారు. కేవలం బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేసేందుకే ఆ సభను ఆ పార్టీ వాడుకుందని విమర్శించారు.

ఫిబ్రవరి స్టయిఫండ్ చెల్లించండి

- డీఎంఈకి జూడాల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఉపకార వేతనాన్ని (స్టయిఫండ్) చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ-జూడా) డీఎంఈకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం టీజూడా రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లో రాష్ట్ర వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ వాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయా ఆస్పత్రుల్లో డాక్టర్ల భద్రత, డీఆర్పీ సమస్య, రెసిడెంట్లకు బాండ్లు, హాస్టళ్లలో సదుపాయాల లేమి, ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణం తదితరాంశాలపై వారు ఆమెతో చర్చించారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

ఉప్పల్ కీసర ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయుటకు ఒంటరి మహిళా భార్యా భర్తలు వంట వనికి కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. సంప్ర: 9700006699 / 7981467036.

OLD AGE HOME

ఆరోగ్యంగా ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్ &NRI's (A/C Or N/C) రూమ్స్ @ మేడిపల్లి, ఉప్పల్, మానసిక శారీరక, వికలాంగులకు, బెడ్ పేషంట్స్‌కు 24 గంటల వైద్యం, భోజనం వసతి కలదు. ECIL to చెర్యాల క్రాస్ రోడ్, 9700006699/ 9515474083/7981467036.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

pnb Housing Finance Limited రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్,22, కెజి మార్గ్, న్యూఢిల్లీ-110001.ఫోన్: 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com
బ్రాంచ్ కార్యాలయం: 4వ అంతస్తు, హార్లి డేవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ పేర్కొన్న పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3కు అనుగుణంగా మరియు రూల్ 8(1) కు సమ్మతిగా రుణగ్రహీత/లకు దిగువ సూచించిన తేదీల్లో డిమాండ్ నోటీసు/లు పంపించడం జరిగింది. సదరు డిమాండ్ నోటీసు(లు) ముట్టిన తేదీ నుండి 60రోజుల్లోపు బాయిలను మొత్తం తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసులో పేర్కొనడం జరిగింది.
రుణగ్రహీత/లు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీత/లకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తి/ఆస్తులను పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తి/ఆస్తులను దిగువ పేర్కొన్న తేదీల్లో తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.
ఇందుమూలంగా రుణగ్రహీత/లకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి/ ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. సదరు ఆస్తి/ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉంటుందని హెచ్చరించడమైనది. రుణగ్రహీత వడ్డీతో పాటుగా లోన్ అగ్రిమెంట్‌లోని నిబంధనల ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది. రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం	స్వాధీనతా తేది	తనఖాపెట్టిన ఆస్తి/ ఆస్తుల యొక్క వివరాలు
1.	NHL/UPL/ 0922/ 1032478 (బ్రాంచ్ కార్యాలయం ఆఫీస్)	శ్రీ సి.దీపక్ కుమార్ & శ్రీమతి కొడిని కవిత	09-01-2024	రూ.1,56,54,262/- (రూపాయలు కోటి యాభై అరు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల అరవై రెండు మాత్రమే) తేది:09-01-2024 నాటికి	02-04-2024 (లాంఛన ప్రాయంగా)	ఆస్తికి సంబంధించి ప్రెమిసెస్ యొక్క ఇంటి నెం.4-6-146/3, ఈసామియా బజార్, హైదరాబాద్, తెలంగాణ-500080, విస్తీర్ణం 201 చ.గ. (టైటిల్ డీడ్ ప్రకారం) హద్దులు: తూర్పు: పొరుగువారి యొక్క నివాసం, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: పొరుగువారి నివాసం, పడమర:మెయిన్ రోడ్డు.

తేది:08-04-2024, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ అమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మహాలక్ష్మి మెడికల్ ఏజెన్సీస్, వాసవీ గోవింద్, రుషికేష్ వీడెం & వీడెం దినేశ్/ఇంటి నెం. 2-3-70/2, ఫ్లాట్ నెం.2పై, విస్తీర్ణం: 334.75 చ.గజాలు, బాగ్ అంబర్‌పేట వద్ద, హైదరాబాద్-500036/ 000805023622.	(లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఇంటి నెం.2-3-70/2, ఫ్లాట్ నెం.2లోని ఆస్తి అంతా,విస్తీర్ణం: 334.75 చ.గజాలు, బాగ్ అంబర్‌పేట వద్ద, హైదరాబాద్-500036 మరియు అక్కడ ఉనక్కి అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోపాటు మరియు భూమికి అటాచ్ చేయబడిన మెషినరీ లేదా భూమికి శాశ్వతంగా బిగించిన ఏదైనా, ప్రస్తుతం మరియు భవిష్యత్‌లోనూ (విస్తీర్ణం 334.75 చ.గజాలు విస్తీర్ణం గల ఏరియా). సరిహద్దులు:- ఉత్తరం వైపు: పొరుగువారి ఇల్లు, దక్షిణంవైపు : ఇంటి నెం.2-3-70/1, ఫ్లాట్ నెం.1&20 అడుగుల రోడ్డు , తూర్పు వైపు:ఇంటి నెం.2-3-70/1,, పడమర వైపు: ఇంటి నెం.2-3-66/3. లాంఛనప్రాయ స్వాధీనత : 3 ఏప్రిల్ 2024.	20 డిసెంబర్, 2023, రూ.57,62,195.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : ఏప్రిల్ 09, 2024 సం./- అధీకృత అధికారి,
ప్రదేశం : హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

ఫామ్ - జి

హొగర్ కంట్రోల్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ఆపరేటింగ్ ఇన్ హోమ్ ఆటోమోషన్ ఇండస్ట్రీ ఎట్ హైదరాబాద్, తెలంగాణ వారి ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఏ (1) క్రింద)

సంబంధిత వివరాలు			
1.	కార్పొరేట్ డెటార్ పేరు పాన్& సిఐఎన్/ ఎల్ఎల్‌పి నెం.	హొగర్ కంట్రోల్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ PAN: AABCZ0720A CIN: U74999TG2017PTC116470	
2.	రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా	యూనిట్ ఆఫీస్ 1002, 10వ అంతస్తు, సంధ్యా టెక్నో 1, గచ్చిబౌలి రోడ్డు, సన్‌షైన్ హాస్పిటల్స్ ఎదురుగా, రాయ్‌దుర్గ్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500032.	
3.	యుఆర్ఎల్ వెబ్‌సైట్	www.hogarcontrols.com	
4.	గరిష్ట స్థిరాస్తులు కేంద్రీకృతమై ఉన్న ప్రదేశం వివరాలు	యూనిట్ ఆఫీస్ 1002, 10వ అంతస్తు, సంధ్యా టెక్నో 1, గచ్చిబౌలి రోడ్డు, సన్‌షైన్ హాస్పిటల్స్ ఎదురుగా, రాయ్‌దుర్గ్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500032.	
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవలు యొక్క ప్రధానమైన ఇన్‌స్టాల్ చేయబడిన సామర్థ్యం	వర్తించదు	
6.	గత ఆర్థిక సంవత్సరం ప్రధాన ఉత్పత్తులు/సేవలు విక్రయించబడిన పరిణామం మరియు విలువ	వివరాలు	ఆర్థిక సంవత్సరం 2022-23 (మొత్తం రూపాయల్లో) (ఆడిట్ చేయబడినవి)
		ఉత్పత్తి	2275.42
		సేవ	1518.20
7.	ఉద్యోగులు/వర్క్‌మెన్ యొక్క సంఖ్య	120 మంది ఉద్యోగులు 8 మంది వర్క్‌మెన్	
8.	గత రెండు ఏండ్ల నుంచి అందుబాటులో ఉన్న క్రెడిటార్ల యొక్క లిస్ట్ మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉండే యుఆర్ఎల్	దిగువ పేర్కొన్న లింక్ వద్ద ఇ-మెయిల్ చేసి వివరాలను పొందవచ్చును cirp.hogar@gmail.com mark cc to manjeetbucha@gmail.com	
9.	కోడ్‌లోని సెక్షన్25(2)(హెచ్) ప్రకారం రిజల్యూషన్ అప్లికంట్స్ యొక్క అర్హత అందుబాటులో ఉండే యుఆర్ఎల్.	దిగువ పేర్కొన్న లింక్ వద్ద ఇ-మెయిల్ చేసి వివరాలను పొందవచ్చును cirp.hogar@gmail.com mark cc to manjeetbucha@gmail.com	
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	23-04-2024	
11.	ఔత్సాహిక రిజల్యూషన్ అప్లికంట్స్ యొక్క ప్రొవిజనల్ లిస్ట్ జారీ తేది	03-05-2024	
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాల సమర్పణకు చివరి తేదీ	08-05-2024	
13.	ఔత్సాహిక రిజల్యూషన్ దరఖాస్తుదారుల యొక్క తుది జాబితా జారీ తేదీ	18-05-2024	
14.	సమాచారం మెమోరాండమ్ జారీ తేదీ,ఎవాల్యూయేషన్ మ్యాట్రిక్స్ మరియు ప్రాస్పెక్టివ్ రిజల్యూషన్ అప్లికంట్స్ యొక్క జారీ తేదీ	23-05-2024	
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పణకు చివరి తేదీ	22-06-2024	
16.	ఆసక్తి వ్యక్తీకరణ సమర్పణకు ప్రాసెస్ ఇ-మెయిల్ ఐడి	cirp.hogar@gmail.com	

సం/-
మంజీత్ బుచా
రిజల్యూషన్ ప్రొఫెషనల్
హొగర్ కంట్రోల్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కొరకు
Regn No: IBBI/IPA-002/IP-N00808/2019-2020/12551
చిరునామా: 5-9-91&93, డోర్ నెం.204, రెండో అంతస్తు, శ్రీ సాయి కాంప్లెక్స్, ఉదాయ్ క్లినిక్ పక్కన, చాపెల్ రోడ్డు, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ-500001.
తేది:08-04-2024 AFA No: AA2/12551/02/241024/202943 valid up to 24/10/2024
ప్రదేశం: హైదరాబాద్ Ph: +91-9346955001

FORM NO. URC-2

Advertisement giving notice about registration under Part I of Chapter XXI of the Act [Pursuant to section 374(b) of the companies Act, 2013 and rule 4(1) of the companies (Authorised to Register) Rules, 2014]

1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application is proposed to be made after fifteen days hereof but before the expiry of thirty days hereinafter to the Registrar at ROC-Hyderabad, Telangana that "Sysowl Services LLP", an LLP may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares.
2. The principal objects of the company are as follows:
To carry on the Business of providing services relating to IT Managed and Cyber Security Solutions and Services, Common Managed IT Managed and Cybersecurity Solutions and Services including Monitoring and Managing the health and security of client's Digital Assets, Computers, Server and Networks.
3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot No 476/A, Flat No 101, 1st Floor, Gayatrinagar, Allapur, Borabanda, Rangareddi, Hyderabad, Telangana, India, 500018.
4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Central Registration Centre (CRC), Indian Institute of Corporate Affairs (IICA), Plot No 6, 7, 8, Sector 5, IMT Manesar, District Gurgaon (Haryana), Pincode – 122050, within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Date : 09.04.2024 For **Sysowl Services LLP**
Sd/-
Sandeep Rao Julapally
Designated Partner

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	శిరీష బొబ్బ/ వెంకటేశ్వర రావు బొబ్బ/ LBGTR00003641812	గోరంట్ల గ్రామం& జి.పి., ఇప్పుడు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ గుంటూరు పరిధి, గుంటూరు జిల్లా వద్దగల సర్వే నెం.514/1 & 514/2లోని ప్లాట్ నెం.లు 203 & 204పై "నందనవనం అపార్ట్‌మెంట్"గా తెలిసిన బిల్డింగ్, 374చ.గ.లు లేదా 312.70చ.మీ.లకుగాను 37.04చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో (ఉమ్మడి ఏరియా & పార్కింగ్‌తోకలిపి) 1078చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వఅంతస్తులోనిఫ్లాట్ నెం.504 మొత్తం భాగం. సరిహద్దులు: ఫ్లాట్ నెం.501 యొక్క బిల్డింగ్ సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి దారి, ఉత్తరం: గ్రౌండ్‌లో ఒపెన్ ఏరియా, దక్షిణం: 40-00 వెడల్పు రోడ్డు, దక్షిణం: గ్రౌండ్‌లో ఒపెన్ ఏరియా, తూర్పు: ఫ్లాట్ నెం.202, తూర్పు: గ్రౌండ్‌లో ఒపెన్ ఏరియా, పడమర: ఫ్లాట్ నెం.205, పడమర: ఉమ్మడి కారిడార్, లిఫ్ట్& మెట్లు/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.04.2024	27.12.2023 Rs. 26,55,562.00/-	హైదరాబాద్
2.	శ్రీనివాస రావు కోగంటి/ నాగమణి కోడురు/ కోగంటి హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్/ LBHYD00004898686/ LBHYD00005353340/ LBHYD00004898800/ LBHYD00004907904	షెడ్యూలు-ఏ (షెడ్యూలు-ఏ స్థలం వివరాలు): కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా యొక్క ఆర్.ఎస్.నెం.142(పార్ట్), 143/1బి, 144, 145 (పార్ట్), 146/1బిలోని నాగార్జున యూనివర్సిటీఎదురుగా, నేషనల్ హైవే రోడ్, పెద్దకాకాని సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని ఎక 33-69 సెంట్ల భూమి విస్తీర్ణం మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఇతరులఆర్.ఎస్.నెం.149, 149/1బి లోని భూమి, దక్షిణం: కొంత విస్తీర్ణపు ఆర్ఎస్‌నెం.142 (పార్ట్)లోని మొదటి పార్ట్ యొక్క పార్ట్ నెంబరు 2కు చెందినభూమి, గ్రామంనెం.77లోని భూమి, నంబూరు(ఆర్.ఎస్.నెం.201/ఏ డొంక), తూర్పు: లింగామనేని ఎడ్యుకేషనల్ అకాడమిక్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆర్.ఎస్.నెం.141 మరియు 145(పార్ట్)లోని ఇతరులకు చెందిన భూమి మరియు కొంత విస్తీర్ణపు ఆర్.ఎస్. నెం.140 (డొంక)లోని భూమి, పడమర: ఆర్ఎస్ నెం.143/1ఏ, 146/1ఏ మరియు 147 (రైల్వే ట్రాక్)లోని భూమి. షెడ్యూలు-బి: (విల్లా వివరాలు): కాజా గ్రామం, గుంటూరు జిల్లాలోని ఆర్.ఎస్.నెం.142 (పార్ట్), 143/1బి, 144, 145 (పార్ట్), 146/1బి, ఎక 33-69 సెంట్లకుగాను 244 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ పై నిర్మించిన 3305చ.అ.ల నిర్మితమైన ఏరియాతో విల్లా నెం.బి080 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: విల్లా నెం.బి081, దక్షిణం: పార్క్, తూర్పు: 40 రోడ్డు, పడమర: విల్లా నెం.బిడబ్ల్యు066/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.04.2024	22.12.2023 Rs. 1,20,44,544.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఏప్రిల్ 09, 2024 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

టిసిఐ ఫైనాన్స్ లిమిటెడ్ (TCI FINANCE LTD. money matters)
రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెంబర్ 20, సర్వే నెం.12, 4వ అంతస్తు, కొత్తగూడ, కొండాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ.
CIN : L65910TG1973PLC031293.
Website: www.tcifl.in, Email: investors@tcifl.in

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 108,110లోని వర్తింపదగిన నిబంధనల ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ దీనితో పాటుగా చదవదగిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు 22 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్") ప్రకారం మరియు చట్టబద్ధమైన సవరణ(లు) లేదా రీ-ఎనాక్ట్‌మెంట్/ట్స్ మరియు సెక్రెటేరియల్ స్టాండర్డ్-2 ("ఎస్ఎస్-2") మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా వారి ద్వారా జారీ చేసిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ("ఎంసిఏ సర్క్యులర్స్") జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది:25, సెప్టెంబర్,2023 మరియు దీనితో పాటుగా చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది:8,ఏప్రిల్,2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది:13,ఏప్రిల్,2020 మరియు దీని తదనంతరం సర్క్యులర్స్, దీనితో పాటుగా చదవదగిన సర్క్యులర్ నెం.11/2022, తేది:28,డిసెంబర్,2022 మరియు 09/2023, తేది:25,సెప్టెంబర్,2023 ('ఎంసిఏ సర్క్యులర్స్') ప్రకారం వాణిజ్య నిర్వహణలో నిర్వహణలో భాగంగా పైన పేర్కొన్న ఎంసిఏ సర్క్యులర్స్ మరియు రూల్స్‌కు అనుగుణంగా, దిగువ పేర్కొన్న తీర్మానాలకు అనుగుణంగా సాధారణ తీర్మానం/తీర్మానాల ప్రకారం /ప్రత్యేక రూలింగ్కు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటింగ్ నిర్వహించబడును.(రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే)
1) శ్రీ నితిన్ చంద్రకాంత్ దేశాయ్ (డిఐఎన్:10497136) వారిని కంపెనీ యొక్క స్వతంత్ర డైరెక్టర్‌గా నియమించడం.
2) 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంబంధిత పార్టీ లావాదేవీల యొక్క మెటీరియల్ యొక్క ర్యాటిఫికేషన్‌కు అనుగుణంగా ఏర్పాటు చేయడం.
3) ప్రభా దయాల్ అగర్వాల్ ఫౌండేషన్ వారితో మెటీరియల్ సంబంధిత పార్టీ లావాదేవీల యొక్క సమ్మతి కోసం.
4) శ్రీ మహేంద్ర కుమార్ అగర్వాల్ వారితో మెటీరియల్ సంబంధిత పార్టీ లావాదేవీల యొక్క సమ్మతి కోసం.
5) శ్రీ మహేంద్ర కుమార్ అగర్వాల్ వారితో మెటీరియల్ సంబంధిత పార్టీ లావాదేవీల యొక్క సమ్మతి కోసం & కుమారుడు హెచ్‌యుఎఫ్
6) మణిష్ అగర్వాల్ బెనిఫిట్ ట్రస్ట్ వారితో మెటీరియల్ సంబంధిత పార్టీ లావాదేవీల యొక్క సమ్మతి కోసం.
పైన పేర్కొన్న సర్క్యులర్స్ మరియు ఫ్రేమ్‌వర్క్‌కు సమ్మతిగా, కంపెనీ వారు సోమవారం, 8,ఏప్రిల్,2024 తేదీన ఎవరైతే సభ్యులు రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్/లబ్ధిదారులైన యజమానుల జాబితా కటాఫ్ తేదీ అనగా శుక్రవారం, 29,మార్చి,2024 నాటికి కల్గివుంటారో వారందరికీ ఎలక్ట్రానిక్ మార్గమం ద్వారా ఎవరైతే ఇ-మెయిల్ ఐడీలను కంపెనీ/డిపాజిటరీల వద్ద సమర్పించారో వారందరికీ పంపిణీ చేయడమైనది. సభ్యులందరికీ వారి యొక్క రిజిస్టర్డ్ చిరునామాల వద్ద పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసును రిజిస్టర్డ్ పోస్ట్, స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా పంపించడం జరగదని తెలియజేయనైనది.సదరు యాక్ట్‌లోని సెక్షన్ 108 మరియు దీనితో పాటుగా చదవదగిన రూల్ 20, లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 44 ప్రకారం సవరించబడినది, కంపెనీ వారి ఎన్ఎస్‌డిఎల్ యొక్క సాయంతో రిమోట్ ఇ-ఓటింగ్ నిర్వహించేందుకు మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా వారి యొక్క ఓట్లను పోస్టల్ బ్యాలెట్ నోటీస్ తేది:2,ఏప్రిల్, 2024, మంగళవారం రోజున నమోదు చేయించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయడమైనది.
ఈ క్రమంలో సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదయి ఉన్నవారు/కంపెనీ యొక్క లబ్ధిదారులైన వారి యొక్క జాబితాలో సంబంధిత కటాఫ్ తేదీ నాటికి అనగా శుక్రవారం, 29,మార్చి, 2024 నాటికి నమోదై ఉన్న అర్హులైన వారందరికీ వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలకు పంపించడం జరిగింది. సభ్యుడు ఎవరైతే కటాఫ్ తేదీ నాటికి సభ్యుడిగా నమోదై లేకపోయినట్లయితే వారంతా ఈ నోటీసు కేవలం సమాచారం నిమిత్తంగా మాత్రమే భావించాల్సిందిగా కోరడమైనది.
సభ్యులంతా గమనించాల్సింది ఏమనగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మంగళవారం, 9,ఏప్రిల్,2024, ఉ.గం.9-00 (ఐఎస్‌టి) ప్రారంభమై బుధవారం, 8,మే,2024, సా.గం.5-00 (ఐఎస్‌టి) ముగుస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం బుధవారం, 8,మే,2024 తేదీన సా.గం.5-00 (ఐఎస్‌టి) తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు అనుమతించబడదు. అంతేకాకుండా, ఎన్ఎస్‌డిఎల్ వారి ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. ఒక్కసారి ఒక్క సభ్యుడి ద్వారా ఓటు నమోదు చేసిన తర్వాత, అతడు/ఆమె మరోసారి ఓటు నమోదు చేయడానికి లేదా ఓటును మార్చడానికి అనుమతించబడదు. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క సమ్మతి లేదా ప్రతి సమ్మతి తెలియజేయబడుతుంది.
పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనబడిన రిజల్యూషన్స్ ఒకవేళ సభ్యుడి ద్వారా సభ్యుల యొక్క సమావేశంలో ఆమోదం పొందినట్లయితే, కంపెనీ వారి ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా అనగా బుధవారం,8,మే,2024 తేదీన అనుమతించబడును.
సభ్యులు ఎవరైతే భౌతిక రూపంలో వాటాలను కల్గివున్నారో మరియు వారియొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా, వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను investors@tcifl.in వద్ద అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈక్రమంలో వారి యొక్క అభ్యర్థన పత్రం, వారి యొక్క పేరు మరియు ఇ-మెయిల్ చిరునామా, ఫోలియో నెంబర్, షేర్ సర్టిఫికేట్ యొక్క స్కాన్డ్ కాపీ, పాన్ (పాన్ కార్డు యొక్క స్వీయ ధ్రువీకరణతో కూడిన కాపీ) మరియు దిగువ పేర్కొన్న డాక్యుమెంట్‌లో ఏదో ఒకదాన్ని స్వీయ ధ్రువీకరణతో పొందుపరచాలి. (ఉదాహరణ: డ్రైవింగ్ లైసెన్స్, ఎన్నికల గుర్తింపు ధ్రువీకరణ, పాస్‌పోర్ట్), మొబైల్ నెంబర్ మరియు షేర్ చేసిన పత్రం యొక్క పిడిఎఫ్ లేదా జెపెగ్ ఫార్మాట్ కాపీ, పైన పేర్కొన్న అభ్యర్థన పత్రంతో పాటుగా సమర్పించాల్సి ఉంటుంది. సభ్యులు ఎవరైతే డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కల్గివున్నారో వారంతా డిపిఐడి-సిఎల్ఐడి (16 అంకెల డిపిఐడి+సిఎల్ఐడి లేదా 16 అంకెల లబ్ధిదారుడి ఐడి), పేరు, క్లయింట్ మాస్టర్ లేదా కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్, పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన కాపీ), ఆధార్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన ఆధార్ కాపీ) చిరునామాను investors@tcifl.in వద్ద అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. డీమాట్ ఖాతాలో ఒకవేళ వ్యక్తిగత వాటాదారులు వాటాలను కల్గివున్నట్లయితే, దిగువ విధానం ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది. స్టెప్ 1(ఏ): ఇ-ఓటింగ్ కోసం లాగిన్ విధానం మరియు డీమాట్ విధానం ద్వారా సెక్యూరిటీలను కల్గివున్నట్లయితే వర్చువల్ సమావేశం ద్వారా వ్యక్తిగత వాటాదారులు జాయిన్ కావాల్సి ఉంటుంది.
కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీ తన్సుఖ్‌లాల్ డియోరా (మెంబర్‌షిప్ నెం.ఎఫ్‌సిఎస్ 13087) వారిని, తన్సుఖ్‌లాల్ డియోరా & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీస్, హైదరాబాద్ వారిని పోస్టల్ బ్యాలెట్ విధానం యొక్క నిర్వహణ నిమిత్తం పరిశీలకులుగా మరియు పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించేందు కోసం నియమించడం జరిగింది. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు, విచారణలు, సందేహాలు ఉన్నట్లయితే దయచేసి పల్లవి మ్హాత్రే గారిని, సీనియర్ మేనేజర్, ఎన్ఎస్‌డిఎల్ వారిని/శ్రీ అమిత్ విశాల్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్, ఎన్ఎస్‌డిఎల్ వారిని evoting@nsdl.com వద్ద సంప్రదించగలరు లేదా 022-4886 7000 వద్ద సంప్రదించగలరు. కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in వద్ద పోస్టల్ బ్యాలెట్ నోటీసు అందుబాటులో ఉంటుంది. దీనితో పాటుగా స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ వద్ద www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com వద్ద అందుబాటులో ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా నిర్వహించిన ఇ-ఓటింగ్ యొక్క ఫలితాలు శుక్రవారం, 10,మే,2024 తేదీన లేదా అంతకంటే ముందుగా వెలువరించబడును మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద కూడా ప్రదర్శించబడును. వీటి యొక్క ఫలితాలు, స్క్రుటినైజర్ యొక్క ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcifl.in మరియు ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com వద్ద కూడా అందుబాటులో ఉంచబడును.

టిసిఐ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు,
సం/-
ప్రదేశం: హైదరాబాద్ మహేంద్ర కుమార్ అగర్వాల్,
తేది:08-04-2024 డైరెక్టర్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-2, ఇ-వేలం అమ్మకపు ప్రకటన
11వ అంతస్తు, జవహర్ వ్యాపర్ భవన్, 1-టాల్‌స్టాయ్ మార్గ్, న్యూఢిల్లీ-110001. E mail id : sbi.50950@sbi.co.in, Ph. : 011-43179555

"అనుబంధం-2-ఏ" (రూల్ 6(2) నియమం ప్రకారం) స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్
రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, హామీదారులు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు దిగువ పేర్కొన్న తేదీలలో "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును.

చిరునామా/లతో రుణగ్రహీత/ హామీదారు(ల) పేరు	వేలం క్రింద కవరుచేసిన చార్జ్‌చేసిన సెక్యూరిటీ చిరునామా	రిజర్వుధర (ఆర్‌పి) / రిజర్వు ధరలో 10% ఇఎండి మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం	విక్రయించబడు ఆస్తి రికవరీ కొరకు సెక్యూర్డు డెట్	అధీకృత అధికారి పేరుతో ఆస్తి యొక్క సైట్ తనిఖీచేయు తేదీ/ సమయం	బిడ్ దరఖాస్తు ఫారం, కెవైసి పత్రాలు, పాన్ కార్డు, ధరావత్తు రుజువు మరియు ఎంఎస్‌టిసి వ్యాలెట్ ద్వారా ధరావత్తు దాఖలుచేయు తేది మరియు సమయం:	10 నిమిషాల చొప్పున ఆటోపొడగింపులతో ఇ-వేలం తేదీ& సమయం
మెసర్స్ ఏకెఎస్ ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, రిజిస్టర్డు చిరునామా: ఇ-216, మొదటి అంతస్తు, కైలాష్ తూర్పు, దక్షిణ ఢిల్లీ, న్యూఢిల్లీ-110065, మరియు ఇక్కడ కూడా: 472/13, చిస్తీ చమన్, జైపూర్ ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, కిషన్ గంజ్, న్యూఢిల్లీ, పిన్:110007 ఇక్కడ కూడా: ఎస్-1 &ఎస్-15, బులంద్‌షహర్ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్యానగర్, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్, పిన్: 201009. శ్రీ. అరుణ్ కుమార్ సోమ్ తండ్రి శ్రీ షేర్ సింగ్, 3వ హెచ్-145, నెహ్రూనగర్, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ 201001, శ్రీమతి లవికా సోమ్ భర్త అరుణ్ కుమార్ సోమ్, 3వ హెచ్-145, నెహ్రూనగర్, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ 201001. శ్రీ ఉత్కర్ష్ శ్రీవాస్తవ తండ్రి శ్రీ అభయ్ కుమార్ శ్రీవాస్తవ, నివాసం:69, పరాస్ బంగ్లా, నవ నరోడా, అహ్మదాబాద్-382330. శ్రీ.మనీష్ కసానా తండ్రి శ్రీ రాజేంద్ర, నివాసం: ఇ.నెం.డి-2/41, స్ట్రీట్ నెం.2, బిల్లుకిచక్కి దగ్గర, భజన్‌పురా, ఈశాన్య ఢిల్లీ-110053. శ్రీ.యష్ తివారీ, నివాసం: 117/748, శివపురి, కాకాదేవ్, రావత్‌పూర్ గావ్, కాన్పూర్ నగర్, ఉత్తర ప్రదేశ్-208019. శ్రీ సంకల్ప్ మాథూర్ తండ్రి శ్రీ నవీంద్ర శంకర్ మాథూర్, 101, మహానగర్, లక్నో ఉత్తర ప్రదేశ్-226006. శ్రీ రాజేందర్ నూతనగంటి తండ్రి శ్రీ కృష్ణ మూర్తి నూతనగంటి, ఫ్లాట్ నెం.7, జి-ఫ్లోర్, బిఎల్‌నగర్, బోడుప్పల్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500092. శ్రీ ప్రేమ్ సింగ్ తండ్రి శ్రీ రఘువర్ సింగ్, ఇంటి నెం.439, నంగ్లా వాల్ ఉర్ఫ్ బాల్కా, ఔరంగాబాద్ బాల్కా బులంద్‌షహర్, ఉత్తర ప్రదేశ్-245409.	1) ఢిల్లీ వద్ద 04.01.2017న టైటిల్ డీడ్ నెం.16, బ్లాక్ 1, వాల్యూ నెం.221 ఆధారంగా శ్రీమతి లావిక సోమ్ వారిపేరున 372.20 చ.మీ.ల బేస్‌మెంట్ ఫ్లోర్, కైలాష్ ఈస్ట్, న్యూ ఢిల్లీ-110065 వద్దగల నివాసిత బిల్డింగ్ ఇ-216.	₹ 173.00 Lakh / ₹ 17.30 Lakh / ₹ 1.00 Lakh	అన్ని ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోకలిపి సంబంధిత కాంట్రాక్చువల్ రేటుతో సదరు మొత్తాలపై తదుపరి వడ్డీతోసహా 06.10.2023 నాటికి రూ.31,35,74,362.13 (రూపాయలు ముప్పైఒకటి కోట్ల ముప్పైఐదు లక్షల డెబ్బైనాలుగువేల మూడువందల అరవైరెండు& పదమూడు పైసలు మాత్రమే)	10-05-2024 ఉ.11.00గం.ల నుండి మ.12.00గం.ల; అధీకృత అధికారి: శ్రీ సుజీత్ కుమార్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.7017350652	రిఫర్ చేయండి: https://www.mstcecommerce.com; ఫండ్స్ కేర్ (రిజల్యూషన్/ రికవరీ ఏజెంట్) శ్రీ రామన్ పాస్సర్-9991606363	14-05-2024 10 నిమిషాల చొప్పున ఆటో పొడగింపులతో మ.12.00గం.ల నుండి సా.4.00గం.ల వరకు
	2) ఢిల్లీ వద్ద 04.01.2017న టైటిల్ డీడ్ నెం.17, బ్లాక్ 1, వాల్యూ నెం.221 ఆధారంగా శ్రీమతి లావిక సోమ్ వారిపేరున 376.20 చ.మీ.ల మొదటి అంతస్తు, కైలాష్ ఈస్ట్, న్యూ ఢిల్లీ-110065 వద్దగల నివాసిత బిల్డింగ్ ఇ-216.	₹ 544.00 Lakh / ₹ 54.40 Lakh / ₹ 1.00 Lakh				
	3) ఢిల్లీ వద్ద 04.01.2017న టైటిల్ డీడ్ నెం.18, బ్లాక్ 1, వాల్యూ నెం.221 ఆధారంగా శ్రీమతి లావిక సోమ్ వారిపేరున 376.20 చ.మీ.ల రెండవ అంతస్తు, కైలాష్ ఈస్ట్, న్యూ ఢిల్లీ-110065 వద్దగల నివాసిత బిల్డింగ్ ఇ-216.	₹ 543.00 Lakh / ₹ 54.30 Lakh / ₹ 1.00 Lakh				
	4) హౌజ్‌ఖాస్, ఢిల్లీ వద్ద 17.07.2019న రిజిస్టర్డుగల ఏకెఎస్ ఎలక్ట్రికల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, శ్రీ.అరుణ్ కుమార్‌సోమ్, డైరెక్టర్ (తాకట్టుదారు) పేరునగల పూర్తి విస్తీర్ణం 355.55చ.గ.లు అనగా 297.28చ.మీ.ల విస్తీర్ణపు పూర్తి బేస్‌మెంట్ ఫ్లోర్, గ్రీన్ పార్క్ మెయిన్, న్యూ ఢిల్లీ-110016 వద్దగల నివాసిత బిల్డింగ్ నెం.ఇ-4.	₹ 186.00 Lakh / ₹ 18.60 Lakh / ₹ 1.00 Lakh	ఎస్ఐఎఫ్‌టి విధానం ద్వారా మెసర్స్ ఎంఎస్‌టిసి లిమిటెడ్ దీని ఇ-వేలం సైట్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp చే కల్పించిన అతని/ఆమె/వారి స్వంత వ్యాలెట్‌లో బిడ్డరుదారుచే ధరావత్తు జదిలీచేయాలి/ డిపాజిట్ చేయాలి.			

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధంగా కలవు:
ఇ-వేలం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది.
బ్యాంకు ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఎంఎస్‌టిసి లిమిటెడ్ (హెల్ప్‌డెస్క్ నెం.033-2290-1004) వారి వెబ్ పోర్టల్: https://www.mstcecommerce.com వద్ద వేలం నిర్వహించబడుతుంది, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన ప్రకటన, సాధారణ నిబంధనలు మరియు షరతులు https://www.mstcecommerce.com, https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లో అందుబాటులో ఉన్నాయి
అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తి/లపై ఎటువంటి రుణభారాలు లేవు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు క్లెయిమ్‌లు/హక్కులు/ ఆస్తి టైటిల్‌కు సంబంధించి వారి బిడ్‌ను సమర్పించుటకు ముందుగా ఆస్తిని ప్రభావితంచేయు విషయాలను స్వంత స్వతంత్ర విచారణలను నిర్ణీత బిడ్డరుదారులు చేసుకోవాలి.
ఈ విషయంలో, ఇ-వేలం ప్రకటనకు సంబంధించి బ్యాంక్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. విజయవంతమైన బిడ్డర్ యొక్క ధరావత్తును అమ్మకంలో పరిశీలనలో ఉంచబడుతుంది మరియు విజయవంతం కాని బిడ్డరుదారులకు ధరావత్తు తిరిగి చెల్లించబడుతుంది. ధరావత్తుకు ఎలాంటి వడ్డీని ఇవ్వబడదు. విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే ధరావత్తుని సర్దుబాటు చేసిన తర్వాత, విక్రయ ధరలో 25% డిపాజిట్ చేయాలి. అధీకృత అధికారి వేలం ధరను అంగీకరించిన తర్వాత, వెంటనే అంటే అదే రోజు లేదా తర్వాత తదుపరి పని దినాలు మరియు అమ్మకానికి 15వ రోజు లేదా ముందు అమ్మకపు ధరలోని మిగతా మొత్తాలను చెల్లించాలి. విజయవంతమైన బిడ్డరుదారు మొత్తాల డిపాజిట్ చేయడంలో డిఫాల్ట్ అయితే ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి వేలం వేయబడుతుంది మరియు డిఫాల్ట్ బిడ్డర్‌కు ఆస్తి మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్ / హక్కు ఉండదు.
బ్యాంకుకు తెలిసిన లేదా తెలియకపోయినా, అన్ని సర్దుబాటు & భవిష్యత్తు భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది.
అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. ఈ విక్రయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద నిర్దేశించిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది, ఇ-వేలం యొక్క ఇతర నిబంధనలు మరియు షరతులు క్రింది వెబ్‌సైట్‌లలో ప్రచురించబడ్డాయి. 1) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, 2) http://www.sbi.co.in
SARFAESI చట్టం, 2002 ప్రకారం చట్టబద్ధమైన అమ్మకపు ప్రకటన

తేది: 04-04-2024, ప్రదేశం: న్యూ ఢిల్లీ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

మేడిగడ్డపై న్యాయ విచారణ చేపట్టాలి

రైతులకు నష్టం జరగకుండా చూడాలి

- ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- నిజానిజాలను ప్రజల ముందుంచాలి : రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, నాగయ్య, జూలకంటి
- ప్రాజెక్టును పరిశీలించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ బృందం



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో ప్రధానంగా చర్చనీయాంశమైన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ నిర్మాణ లోపంపై న్యాయ విచారణ చేపట్టాలని, రైతులకు నష్టం జరగకుండా చూడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ (కాళేశ్వరం) ప్రాజెక్టును సోమవారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో విలేకర్ల సమావేశంలో వీరయ్య మాట్లాడారు. "దేశ చరిత్రలో నీటిపారుదల రంగానికి అత్యధిక నిధులతో నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరం. అందులో మేడిగడ్డ, లక్ష్మీ బ్యారేజీ పూర్తైన కొద్ది కాలానికే కుంగిపోవడం నిర్మాణ లోపమా? డిజైన్ లోపమా? నాణ్యతా లోపమా? ఏమి జరిగిందో నిపుణులతో న్యాయవిచరణ చేపట్టాలి" అని డిమాండ్ చేశారు. తక్షణమే నిజానిజాలు తేల్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అన్నీ తానై నిర్మించడం వల్లే మూడు పిల్లర్లు కుంగాయని అన్నారు. కమీషన్ల కోసం రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం కట్టి ప్రజాధనాన్ని వృథా చేశారని చెప్పారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రి హయాంలో ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణంతో 100 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని వ్యాప్‌కో కంపెనీ అధ్యయనంలో తెలిపిందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అదే వ్యాప్ కో కంపెనీ అధ్యయనంలో 110 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి ఖర్చు అంచనా వ్యయం పెంచారని ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల అధ్యయనంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రాజెక్టులో పూర్తి నీటిమట్టం ఉన్నప్పుడు పిల్లర్లు కుంగితే సమస్య తీవ్రత ఎక్కువ ఉండేదన్నారు. గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయే పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇదంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రస్తుతం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని ఆరోపించారు. లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టినప్పుడు.. అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని విధాలుగా ఆలోచన చేసి.. నిపుణుల అభిప్రాయం తీసుకొని నిర్మించాల్సి ఉండేదని అన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జి.నాగయ్య మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టి నిజా నిజాలను ప్రజలకు వివరించాలన్నారు. నిపుణులు, ఇంజినీర్ల అభిప్రాయాలను తోసిపుచ్చి కేసీఆర్ అన్నీ తానై ప్రాజెక్టును డిజైన్ చేశారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలను నీటిపాలు చేశారన్నారు. మే చివరి వారంలో ప్రాణహిత పై నుంచి వచ్చే నీటిని వినియోగించుకోలేని పరిస్థితిలో ఉన్నామని అన్నారు.

నిపుణుల అధ్యయనం పూర్తి అయ్యేసరికి పుణ్యకాలం పూర్తవుతుందన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం 10 గ్రామాలను హుటాహుటిన తరలించారని గుర్తు చేశారు. ప్రజలు ఏడుస్తున్నా కనికరించలేదన్నారు. పేరు కోసం పాకులాడుతూ ప్రజల ఉసురు పంచుకున్న నాయకుడెవరు బాగుపడ్డట్టు చరిత్రలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలేం రాజేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్, నాయకులు సూదుల శంకర్, ఆకుదారి రమేష్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఏఐపీఈఎఫ్ నూతన కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గానికి సన్మాన సన్మాన కార్యక్రమం సోమవారంనాడిక్కడి జూబ్లీక్లబ్‌లో జరిగింది. గతనెల 16న చెన్నైలో ఆ సంఘం ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. దీనిలో 23 రాష్ట్రాలకు చెందిన విద్యుత్ ఇంజినీర్లు పాల్గొని కూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పీ రత్నాకర్‌రావు మూడోసారి ఏఐపీఈఎఫ్ సెక్రటరీ జనరల్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఏఐపీఈఎఫ్ చైర్మెన్‌గా ఉత్తరప్రదేశ్‌కు చెందిన శైలేంద్ర దూబే కూడా వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. తెలంగాణ నుంచి సదరన్ రీజియన్ అడిషనల్ సెక్రటరీ జనరల్‌గా ఎమ్ శివశంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీ శ్రీనాథ్‌రెడ్డి, సెక్రటరీగా పీ సదానందం, జాయింట్ సెక్రటరీలుగా మంగీలాల్, జనప్రియ, వెంకట నారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అంజయ్య, రమణారావు, పీవీరావు, వరప్రసాద్ రావు, విద్యాసాగర్‌లు ఎన్నికైయ్యారు. వీరందరికి తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్‌రంగ విధానాలను వ్యతిరేకించాలని సన్మాన గ్రహీతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌పీఈఏ నాయకులు సత్యనారాయణ రాజు, కిషోర్, సతీష్, సురేష్, వెంకటేష్, బుచ్చయ్య, గోపాల్ రావు బాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లౌకికవాదంతోనే భారతదేశ మనుగడ

- డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లౌకికవాదంతోనే భారతదేశం మనుగడ కొనసాగుతున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలోఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. దేశ మనుగడకు మూలాధారమైన లౌకికవాదంపై బీజేపీ తీవ్రమైన దాడులకు పాల్పడుతున్నదని సుధాకర్ ఈ సందర్భంగా చెప్పారు.

ా ఆ పార్టీకి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్యవాదులు ఏకమై దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, సొలొమోన్ రాజ్, ఎం.ఏ.మాజీద్‌తో పాటు వివిధ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.









సంపాదకీయం

ఎన్ని'కల' క్రోధి

కాలచక్రం గిర్రున తిరుగుతోంది. కాలగమనంలో మరో తెలుగు ఏడాది కరిగిపోయింది. 'శోభకృత్'కు వీడ్కోలు చెబుతూ కొత్త ఆశలు.. కొంగొత్త ఊసులతో నేటి ఉగాది పర్వదినాన 'క్రోధి'నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాం. తెలుగు వత్సరానికి ఆహ్వానం పలుకుతున్న వేళ.. తీపి, పులుపుల మకరందం జీవితంలో అందరూ ఆస్వాదించాలి. క్రోధి నామలో ప్రవేశిస్తున్న వేళ దేశంలో సార్వత్రిక ఎన్నికలు, మరో నాలుగురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల 'వేడి' సుర్రుమంటోంది. అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు, ఆధునిక సౌకర్యాలు అందివచ్చినప్పటికీ, దేశ తొలిసార్వత్రిక ఎన్నికల తరువాత మళ్లీ అంతటి సుదీర్ఘ(44రోజుల) ఎన్నికల ప్రక్రియలో దాదాపు97కోట్ల మంది ఓటర్లు తమ నేతల భవిష్యత్తుని నిర్ణయించే బటన్ నొక్కనున్నారు. అందుకే ఎన్ని'కల' బరిలో దిగిన నేతలంతా కొత్త పంచాంగంలో రాశిఫలాలను చూసుకుంటూ... ఉగాది పచ్చడిని ఇష్టంగా ఆస్వాదించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రోధి నామ సంవత్సరం ఎవరికి క్రోధమో.. ఎవరికి లాభమో మరి?

> ఉగాది పర్వదినం పూట.. రాశిఫలాల వారిగా రాజపూజ్యాలు, అవమానాలు, ఆదాయాలు, వ్యయాలు... ఎలా ఉన్నా ఎన్నికల రోజు తరుముకొస్తున్న వేళ.. తమ రాజపూజ్యాన్ని పెంచుకోవడానికి ...ఉగాది పూట ప్రచార పంచాంగాన్ని వినిపించనున్నారు నేతలు. ఎవరికి వారు గెలుపు ధీమాతో ప్రచారాన్ని సాగిస్తున్నారు. తీపెవరికో, చేదెవరికో, వగరు, కారం ఫలితాలు ఎలా వస్తాయో వేచిచూడాలి.

ఏటా ఉగాది రోజున పంచాంగ శ్రవణం పరిపాటే అయినా... ఈ ఏడాది మాత్రం దానికి మరింత ప్రత్యేకత చేకూరనుంది. గ్రామాల్లో, మండలాల్లో, నియోజకవర్గంలో నాయకులు తాము బలపరుస్తున్న అభ్యర్థుల భవిష్యత్‌పై పంచాంగ బలాలను చూపించుకోనున్నారు. పంచాంగ శ్రవణం పార్టీల ఆధ్వర్యంలో జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం ప్రచారం చేసుకోవడం రెండు జరిగిపోతాయని నాయకులు దూర దృష్టితో వ్యవహరిస్తున్నారు. జన్మ నక్షత్రాలు, రాశుల ఆధారంగా వారి భవిష్యత్ తెలుసుకోనున్నారు. మంచి ముహూర్తంలో తమ నేతలతో నామినేషన్‌లు వేయించి 'క్రోధి' అందించే విజయాల కోసం నాయకులంతా ఎదురు చూస్తున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తిని, పంచాంగాన్ని విని రాశిఫలితాలను తమకు అనుకూలంగా "మలుచుకుంటూ"... భవిష్యత్ ఆశలతో.. కొత్త ఊసులతో నేతలంతా పార్లమెంట్‌లో అడుగు



పెట్టాలని లక్ష్యంతో ప్రచారంలో పరుగులు తీస్తున్నారు.

గెలుపు లక్ష్యంతో ఎవరికి వారు పోటీ పడుతున్నారు. కానీ ఓటరు మారాజు ఎవరిని దీవిస్తాడో పంచాంగ పఠనం చేసే వేదమూర్తులకు అంతుచిక్కడం లేదు. ఉగాది పర్వదినం పూట.. రాశిఫలాల వారిగా రాజపూజ్యాలు, అవమానాలు, ఆదాయాలు, వ్యయాలు... ఎలా ఉన్నా ఎన్నికల రోజు తరుముకొస్తున్న వేళ.. తమ రాజపూజ్యాన్ని పెంచుకోవడానికి ...ఉగాది పూట ప్రచార పంచాంగాన్ని వినిపించనున్నారు నేతలు. ఎవరికి వారు గెలుపు ధీమాతో ప్రచారాన్ని సాగిస్తున్నారు. తీపెవరికో, చేదెవరికో, వగరు, కారం ఫలితాలు ఎలా వస్తాయో వేచిచూడాలి.

ఉగాది కవిసమ్మేళనంలో కవులు, రచయితల వాడే భాషను బట్టి, వాటి అర్థాల స్పష్టతను బట్టి వారి మనోగతాన్ని గుర్తించవచ్చు. కానీ, మన రాజకీయ నాయకులు ఉపన్యాసాల్లో చెప్పే మాటలకు అర్థాలు ఏ డిక్షనరీల్లోనూ దొరకవు. వాటికి పర్యాయపదాలూ వుండవు. సామాన్యులకు మాటలు, సంపన్నులకు మూటలు కట్టబెట్టడం మన పాలకులకు వెన్నతో పెట్టిన విద్య. 'ఎన్ని ఓట్లు వచ్చాయన్నదే లెక్కకాని, ఎంత సారా ఖర్చయిందన్నది లెక్క కాదే' అంటారు రావిశాస్త్రి. ఏదోవిధంగా అధికారం దక్కించుకోడమే వారి లక్ష్యం. ఎన్నికల్లో ప్రజలకు ఎన్నెన్నో వాగ్దానాలు చేసి, ఎన్నికల తర్వాత గాలికొదిలేసిన అనేక రాజకీయ పార్టీలను చూస్తున్నాం. ఎన్ని వాగ్దానాలు చేసినా, వాటికి చట్టబద్ధత వుండదు కనుక ఇబ్బడిముబ్బడిగా హామీలిస్తూనే వుంటారు.

'ఎన్నికలలో ఎన్నికలలో?/ ఒక్క చేపకై ఎన్ని వలలో' అని బాపురెడ్డి అన్నట్టుగా... మాటలతో, ప్రలోభాలతో మభ్యపెడుతూనే వుంటారు. ప్రతి రాజకీయపక్షానికి తన సిద్ధాంతాలకు అనుగుణమైన లక్ష్యాలు వుంటాయి. ఆ లక్ష్యసాధనకు ఉపకరించే కార్యక్రమాలను రూపొందించుకుంటారు. వాటిని ప్రజలకు వివరించి, అధికారం ఇమ్మని కోరుకునే పార్టీలు కొన్నే. దేశంలోని అనేక రాష్ట్రాలలో పాలక పార్టీలన్నీ తమ మ్యానిఫెస్టోలను పథకాల చుట్టూనే తిప్పుతున్నాయి. బీజేపీ మరో రెండడుగులు ముందుకేసి ఒక చంకలో కార్పొరేట్ శక్తులను, మరో చంకలో మతాన్ని అంటిపెట్టుకొని భారత్ వెలిగిపోతోందంటూ ప్రచారం చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాల పట్ల బాహాటంగానే తన వ్యతిరేకతను ప్రదర్శిస్తోంది. 'మాన్యగలిగితి కత్తికోతలు,/ మాన్ప వశమే, మాట కోతలు?/ కత్తి చంపును, మాట వాతలు/ మానవేనాడున్' అంటారు గురజాడ. మాటలు మూటలు గాలిలో కలిసిపోగా, ప్రపంచ ఆకలి సూచీలో, నిరుద్యోగం వంటి అనేక విషయాల్లో భారత్ అథమ స్థానంలో వుందని లెక్కలు చెబుతున్నాయి. మట్టిగుర్రాన్ని నమ్ముకుని ఏట్లోకి దిగిన చందంగా మారింది దేశం పరిస్థితి. అందుకే కొత్త ఏడాది ఓటరు కొంగొత్త ఆలోచన చేయాలి. ఎన్నికల బరిలో నిలిచిన నేతల ఆదాయాలను, వ్యయాలను గమనిస్తూ.. ఎవరిపై క్రోధం ప్రకటించాలో.. ఎవరికి రాజయోగం కల్పించాలో యోచించాలి.

రాంజీ గోండ్ ఎవరు?

మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు, గోండు పరిపాలనదక్షుడు, గోండ్వాన రాజు రాంజీ గోండ్. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులు, గోండుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. నేడు ఆయన వర్ధంతి. ఈ సందర్భంగా రాంజీ గోండ్‌ను ఎందుకు స్మరించుకోవాలి? అనేది నేటితరానికి తెలియాల్సిన అవసరం ఉన్నది. 1857 తర్వాత భారత దేశ స్వాతంత్ర్యం కోసం- బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌లోని గొలుసు కట్టు చెరువుల నీళ్ల తాగించి ముప్పుతిప్పలు పెట్టిన ధీరుడు రాంజీ. గోండుల స్వయం పరిపాలన కోసం, ఆదివాసీలపైన బ్రిటిషర్ల అత్యాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకుడు. ఆయనతోపాటు పాటు తాంతీయ తోపే అనుచరులైన రోహిల్లాలతో కలిసి రెండుసార్లు ఆ కాలంలోనే అత్యాధునిక ఆయుధాలు కలిగిన బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. నిర్మల్‌లో ఉన్న కొండలు, గుట్టలు, అడవుల్ని ఆసరా చేసుకొని రాంజీ బ్రిటిష్ సైన్యాన్ని ఓడించగలిగాడు. రాంజీ గోండ్‌తో ముఖాముఖిగా తలపడి



ఓడించడం, అంతం చేయడం సాధ్యం కాదని బ్రిటిష్‌వారు భావించి అప్పటి నిర్మల్ కలెక్టర్‌తో కలిసి కుట్రకు తెరదీశారు. రాంజీ తన వెయ్యి మంది అనుచరులతో ప్రస్తుత సోన్ ప్రాంతంలోని గోదావరి నది పక్కన నిద్రిస్తున్న సమయంలో ఒక్క ద్రోహి ఇచ్చిన సమాచారంతో దొంగచాటుగా పట్టుకున్నారు. ప్రస్తుత నిర్మల్‌లోని ఎల్లపెల్లి, ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండ్‌తో సహా వెయ్యిమందిని ఒక్కో ఊడకు ఒక్కొక్కరిని ఉరితీశారు. రాంజీ గోండ్ గురించి అప్పటి ప్రభుత్వాల రికార్డులు పరిశీలిస్తే ఈ విషయాలన్నీ తెలుస్తాయి.

కానీ కేంద్రంలోని బీజేపీ నాయకులు ఈ చరిత్రను వక్రీకరించి, తమ స్వార్థ ఓట్ల కోసం రాంజీ గోండ్‌ను రాజకీయం చేస్తున్నారు. ఆయన వీరోచిత పోరాటాన్ని ముస్లింలపై చేసిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. ఈ ప్రచారం రాంజీగోండ్ భారత స్వాతంత్ర్యం కోసం ఆదివాసీల స్వయం పాలన కోసం చేసిన వీరోచిత పోరాటానికి మసిపూసి, దానిని ఒక తెగ నాయకులు ఒక మతంపైన దాడి చేశారని చరిత్రను వక్రీకరించి, ఆదివాసీలను, సమాజాన్ని పక్కతోవ పట్టించడమే అవుతుంది. ఇది గోండుల పరిపాలన సామర్థ్యం, వీరత్వానికి కళంకంగా వుంటుంది. కాషాయ నేతలకు చరిత్ర తెలియకుంటే తెలుసుకోవడం మంచిది. కానీ ఇలా దుష్ప్రచారం చేయడం తగదు. గోండులు, ఆదివాసీలు కొన్ని వందల సంవత్సరాల నుండి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు (1240 నుంచి 1750 వరకు) పరిపాలన చేశారు. ఈరోజు ప్రస్తుత ప్రభుత్వాలు ఆదివాసీలను అడవులలో అక్రమంగా చొచ్చుకొని వచ్చారని చెబుతూ వారిని వ్యవసాయ భూముల నుంచి, నివాస ప్రాంతాలనుండి తరిమేస్తున్నారు. ఈ రోజు వారసత్వంగా చూసినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవులు, భూములు వాస్తవంగా ఆదివాసిలవే. వారు ప్రస్తుతం సాగు చేసుకుంటున్న అన్ని భూములకు పట్టాలిచ్చి, వారు నివాసిస్తున్న ప్రాంతాలను అబాదిలుగా గుర్తించాల్సిన ప్రభుత్వం విద్వేషపూరిత వాదనలు, ఆరోపణలు చేయడం అనైతికం. రాంజీగోండ్‌పై చేసే బీజేపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడటంతో పాటు ఆదివాసీ హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది.

(ఏప్రిల్ 9 రాంజీ గోండ్ వర్ధంతి)

- కిషన్

హిందూ రాజ్యం అంటే ?



ప్రభాత్ పట్నాయక్

హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి పనిచేస్తోంది. ఈ హిందూ రాజ్యం అంటే ఏమిటి? ఏదో ఒక్క మతానికి మాత్రమే తక్కిన మతాలకన్నా అధిక ప్రాధాన్యతనిచ్చిన దేశాలు ప్రపంచంలో చాలానే ఉన్నాయి. వీటిని మత ప్రమేయం ఉండే రాజ్యాలని అంటాం. అంతమాత్రం చేత ఆ రాజ్యాల వర్గ స్వభావంలో అణు మాత్రమైనా తేడా రాదు. అంటే మత ప్రాతిపదికన ఒక రాజ్యం వర్గ స్వభావాన్ని నిర్ధారించలేం. నిజానికి అటువంటి రాజ్యాలు అనివార్యంగా భయోత్పాతాన్ని సృష్టించే నియంతృత్వ రాజ్యాలుగా, గుత్త పెట్టుబడిదారుల కోసం మాత్రమే పనిచేసే రాజ్యాలుగా ఉంటాయి. మరీ ముఖ్యంగా ఆ గుత్త పెట్టుబడిదారీ శక్తులలో కొత్తగా బలపడిన శక్తుల సేవలో అవి పనిచేస్తాయి. కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు జార్జి డిమిట్రోవ్ ఏడవ అంతర్జాతీయ మహాసభలో ఫాసిస్టు రాజ్యం గురించి ఈ విధంగా నిర్వచించాడు: "ద్రవ్య పెట్టుబడి శక్తులలో అత్యంత తిరోగామి స్వభావం కలిగిన, రాజ్య విస్తరణవాద స్వభావం కలిగిన తరగతుల భయోత్పాత నియంతృత్వమే ఫాసిజం". హిందూ రాజ్యమంటే ఇటువంటి ఒక ఫాసిస్టు రాజ్యమే అని ఇప్పుడు వివరించబోతున్నాను.

హిందూ రాజ్యంగా ఏర్పడితే, అందులో అన్ని అధికారిక కార్యకలాపాలూ హిందూ దేవతల ఆరాధనలతో మొదలౌతాయి. అన్ని రహదారులకి, రైల్వే స్టేషన్లకి, నగరాలకి పాత, మధ్యయుగాల నుంచీ కొనసాగుతున్న పేర్లను మార్చి హిందూత్వ చిహ్నాల పేర్లు పెడతారు. విద్యా కార్యకలాపాలన్నీ సరస్వతీ వందనంతో మొదలౌతాయి. ప్రభుత్వ నిధులను సైతం వెచ్చించి మరెన్నో దేవాలయాలను నిర్మిస్తారు. కాని ఈ చర్యలేవీ సామాన్య హిందువు జీవితంలో ఏ చిన్నపాటి అభివృద్ధినీ తీసుకురాలేవు. టర్కీ పాలకుడు ఎర్డోగన్ దేశ రాజధాని ఇస్తాంబుల్‌లో ప్రసిద్ధి చెందిన హగియా సోఫియా కట్టడాన్ని ఒక మసీదుగా మార్చి తద్వారా ఇస్లామిక్ మనోభావాలను సంతృప్తిపరచడానికి పూనుకున్నాడు. కాని దాని వలన టర్కీలోని సగటు పౌరుడి జీవితంలో ఏ చిన్నపాటి మెరుగుదలా రాలేదు.

మనం ఇంకా మరికాస్త ముందుకు పోవచ్చు. ఇక్కడ ప్రస్తుత హిందూత్వ శక్తుల పాలనలోనే మనకున్న అనుభవాలను చూద్దాం. గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నడూ చవిచూడనంత తీవ్ర నిరుద్యోగాన్ని ఇప్పుడు మనం చూస్తున్నాం. భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించే సిఎంఐఇ సంస్థ లెక్కల ప్రకారం 2008-2019 మధ్య కాలంలో 5 లేదా 6 శాతంగా ఉంటూ వచ్చిన నిరుద్యోగం ప్రస్తుతం 8 శాతానికి పెరిగింది. అంటే హిందూత్వ శక్తుల పాలనలో ప్రభుత్వం నిరుద్యోగ పరిస్థితి క్షీణించకుండా అడ్డుకోవడంలో విఫలమైందని కనపడుతోంది. నిరుద్యోగాన్ని తగ్గించడంలో ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదని స్వయంగా కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడే బహిరంగ ప్రకటన చేశాడు! ఆ తర్వాత ఈ ప్రకటనను అతడు ఉపసంహరించుకున్నదీ లేదు, అతగాడి ప్రకటనతో తమకు సంబంధం లేదని ప్రభుత్వం అధికారికంగా ఏ ప్రకటనా చేసిందీ లేదు. అంటే అది అధికారిక ప్రకటనగానే భావించాలి. అంటే ప్రస్తుతం కార్మిక వర్గానికి అత్యంత సమస్యాత్మకంగా ప్రస్తుత దయనీయ పరిస్థితులలో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తాను చేయగలిగింది ఏమీలేదని ప్రభుత్వమే ప్రకటించిందన్నమాట.

అంటే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగితే సామాన్య ప్రజల దుస్థితి కూడా కొనసాగుతుంది. దాని విషయంలో ప్రభుత్వం చేసేది ఏమీ ఉండబోదు. తప్పుడు లెక్కలతో అంచనాలు కట్టిన జీడీపీ వృద్ధి రేటు ఎంత గొప్పగా పెరుగుతోందో టాం టాం చేసుకోవడం మాత్రం జరుగుతుంది. ఆ పేరు చెప్పి తమ ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రజా సంపదను దోచి పెట్టడాన్ని సమర్థించు కుంటుంది. సామాన్య ప్రజల దుర్భర పరిస్థితుల గురించి వాస్తవ పరిస్థితిని వెల్లడించే ప్రయత్నాలు చేసే వారిని ఆడిపోసు కుంటుంది.ఇప్పుడు హిందూత్వ శక్తుల ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వం తీరు ఇలాగుందంటే ఇక హిందూ రాజ్యం అంటూ ఏర్పడితే ఎలా ఉంటుంది? ఇప్పుడు ప్రభుత్వం సామాన్య ప్రజల జీవితాల భౌతిక అవసరాలను పట్టించుకోకుండా బేఖాతరుగా వ్యవహరి స్తున్నదే అప్పుడు ఏకంగా ప్రభుత్వ అధికారిక విధానం అయిపోతుంది.అలా వ్యవహరించాలంటే అటువంటి ప్రభుత్వం తప్పనిసరిగా నియంతృత్వ ప్రభుత్వమే అయివుండాలి. అది ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించేది అయివుండాలి.

ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం కూడా, అది ఆస్తిపర వర్గాల నాయకత్వంలో నడిచేది అయితే అక్కడ శ్రామిక వర్గం మీద పెట్టుబడిదారులు సాగించే వర్గ నియంతృత్వ పాలనే ఉంటుంది (దానర్థం ప్రజాస్వామిక ప్రభుత్వానికి, నియంతృత్వ ప్రభు త్వానికి పెద్ద తేడా ఏమీ లేదు అని మాత్రం కాదు సుమా). ప్రజాస్వామ్య ప్రభుత్వమే అలా వ్యవహరించేటప్పుడు, ఇక సామాన్య ప్రజల పరిస్థితులు నానాటికీ దిగజారిపోతూ, వాటి గురించి ఏ మాత్రమూ పట్టించుకోని ప్రభుత్వాలు ఉన్నప్పుడు పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వం మీద తన పట్టు బిగించాలనుకుంటే ప్రజల హక్కుల్ని కాలరాయకా తప్పదు, ప్రజాస్వామ్య వ్యవస్థల్ని కొర గాకుండా చేయనూ తప్పదు.

గుత్త పెట్టుబడి ఆధ్వర్యంలో వ్యవహరించే ఒక వర్గ నియంతృత్వ సాధనంగా హిందూ రాజ్యం ఉంటుంది. ఇప్పుడు ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గం నయా ఉదారవాద చట్రంతో మమేకమైపోయింది. ఇది శ్రామిక ప్రజల జీవితాలను మరింత దిగ జారుస్తుంది. ఇప్పుడు ఆ నయా ఉదారవాద వ్యవస్థే మొత్తంగా సంక్షోభంలో కూరుకుపోయింది. అందుచేత తన పెత్తనాన్ని నిలబెట్టుకోవడానికి అది నియంతృత్వంగా వ్యవహరించడం అనివార్యం, భయోత్పాతంతో సామాన్య ప్రజానీకాన్ని అదుపు చేయ బూనుకోవడమూ అనివార్యం. హిందూ రాజ్యం ఏర్పడితే జరిగేది ఇదే.

హిందూ రాజ్యం ఏర్పరచాలనే ప్రాజెక్టుకు దాదాపుగా గుత్త పెట్టుబడిదారీ వర్గం యావత్తూ తమ మద్దత్తును ప్రకటించడం ఇందుకే. ఇక భయోత్పాతం సృష్టించడం అనేది మత ఘర్షణలను రెచ్చగొట్టడం, ఒక మతానికి చెందిన ప్రజలను మెజారిటీ మతస్తుల దృష్టిలో "శత్రువులు"గా, మన దేశానికి చెందని "బయటవారు"గా చిత్రించే ప్రచారం చేయడం, వారిపై ద్వేషభావాన్ని రెచ్చగొట్టేవిధంగా తప్పుడు ప్రచారాలు చేయడం వంటి రూపాలతో మొదలౌతుంది. హిందూరాజ్యం అనేది ఈ ప్రక్రియను మరింత బలపరుస్తుంది.

"హిందూ ఆధిక్యత" అనే భావాన్ని, మరోపక్క భయోత్పాతాన్ని పెంచడంతోబాటు మూడవ పార్శ్వం కూడా



హిందూ రాజ్యం చేపడుతుంది. సామాజిక అభివృద్ధి నిరోధక మార్పులను తీసుకురావడమే ఆ మూడవ పార్శ్వం. 20వ శతాబ్దంలో మనం రెండు సమాంతర ఉద్యమాలను చూశాం. ఒకటి సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం కాగా రెండవది కులాధిపత్య ప్రాతిపదికన నడిచిన భూస్వామ్య సమాజంలో వేల సంవత్సరాలపాటు అణచివేతకు, వివక్షకు గురైన సామాజిక తరగతుల విముక్తి కోసం సాగిన ఉద్యమం. మొదటి ఉద్యమంలో పాల్గొన్న వారందరూ రెండవ ఉద్యమానికి సానుభూతిగా వ్యవహరించారని చెప్పలేం కాని, ఈ రెండు ఉద్యమాలూ ఒకదానిని ఇంకొకటి బలోపేతం చేశాయి. సాధారణ ప్రజానీకం రెండింటినీ వేరు వేరుగా చూడలేదు. అలా రెండింటి మధ్యా సమన్వయ సంబంధం సాధించడంలో వామపక్ష శక్తులు కీలక పాత్ర పోషించాయి.

ఈ జంట ఉద్యమాల ఫలితంగా దేశంలో చాలా పెద్ద సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ మార్పులు సంపూర్ణమైనవీ కావు, సమగ్రమైనవీ కావు. అవి బూర్జువా చట్ర పరిమితుల వరకే జరిగాయి. వాటిని దాటి ముందుకు పోలేక పోయాయి. అయినప్పటికీ జరిగిన మార్పు, పురోగతి గణనీయమైనది. అదిముఖ్యమైన ఒక ముందడుగు. దాని ప్రాముఖ్యతను ఒకే ఒక్క ఉదాహరణతో వివరిస్తాను.

20వ శతాబ్దం ప్రారంభంలో కేరళ ప్రాంతంలో అస్పృశ్యతతో బాటు "కంట పడకూడని" ఆచారం కూడా ఉండేది. అంటే ఒక అగ్ర కులస్తుడు ఒక తక్కువ కులస్తుడిని చూస్తే చాలు. అతడు మైలపడి పోతాడన్నమాట. అందుచేత అగ్రకులస్తుల కంటబడకుండా మెలగవలసిన బాధ్యత ఆ తక్కువ కులస్తులదే. అటువంటి స్థితిలో ఉండిన కేరళ రాష్ట్రంలో ఇప్పుడు మానవా భివృద్ధి సూచికలను పరిశీలిస్తే తక్కిన రాష్ట్రాల కన్నా, చాలా మూడవ ప్రపంచ దేశాలకన్నా మెరుగుగా ఉన్నాయి. కొన్ని విషయాలలో అభివృద్ధి చెందిన దేశాల సూచికలతో పోల్చదగ్గ స్థాయిలో ఉన్నాయి. అంటే సామాజిక మార్పు ఏ స్థాయిలో జరిగిందో మనం ఊహించ వచ్చు. కేరళలో జరిగినంత స్థాయిలో కాకపోయినా, దేశంలో తక్కిన ప్రాంతాలలో కూడా సామాజిక పురోగతి తరతమ తేడాలతో కొనసాగింది.

ఇప్పుడు హిందూత్వ భావజాలం పైచేయి సాధించింది. దాని వెనుక అంతర్లీనంగా హిందూత్వ శక్తులు ఇచ్చిన హామీ ఒకటుంది. రాజకీయ. సామాజిక రంగాల్లో సాధించిన పురోగతిని ఆపి వెనక్కి తిప్పుతామన్నదే ఆ హామీ. అది నెరవేరడానికి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడం చాలా అవసరం. రాజకీయంగా, సామాజికంగా వెనక్కిపోయే క్రమంలో లౌకికతత్వాన్ని బలహీన పరచం ఒక్కటే చర్య కాదు. హిందూత్వ ఆధ్వర్యంలో అమలు జరిగే నయా ఉదారవాద విధానాలు ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచడం కూడా ఒకటి. అదేవిధంగా విద్యా విధానంలో తెస్తున్న మార్పులు కూడా ఉన్నాయి. ఇవన్నీ కలిసి సమాజంలో వెనుక బడిన తరగతులకు విద్య, ఉపాధి రంగాల్లో ఉన్న అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. ఇంతవరకూ జరుగుతున్న పురోగతి ఇప్పుడు వెనుకపట్టు పడుతోంది. దీనినే మనం సామాజిక తిరోగమనమని అంటాం.

మాటలు ఒక్కోసారి చాలా మోసం చేస్తాయి. ఈ విషయంలో హిందూ రాజ్యానిది అందెవేసిన చెయ్యి. హిందూ రాజ్యం గురించి హిందూత్వ శక్తులు చేసే ప్రచారం ప్రకారం హిందూ రాజ్యం గనుక ఏర్పడితే అది హిందువుల విముక్తికి దారి తీస్తుంది. కాని వాస్తవం దానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. హిందూ రాజ్యం అనేది నయా ఉదారవాద చట్రంలో గుత్త పెట్టుబడి దారీ శక్తులు సంక్షోభంలో చిక్కుకున్న ఆర్థిక వ్యవస్థలో తమ సొంత ప్రయోజనాలను కాపాడు కోడానికి ఉపయోగించే సాధనం. ఇది ఒక సామాజిక తిరోగమనానికి దారితీసే రాజ్యం అవుతుంది. గత శతాబ్ద కాలంగా సాధించుకున్న విజయాలన్నింటినీ తిరగదోడి మళ్లీ వెనక్కి సామాన్య ప్రజల్ని నెట్టివేస్తుంది. ఈ హిందూ రాజ్య స్థాపనను అడ్డుకోవడానికి రైతాంగంతో కలిసి ఉద్యమించ వలసిన చారిత్రక కర్తవ్యం కార్మికవర్గం భుజ స్కందాలపై ఉంది.

(స్వేచ్ఛానుసరణ)

> గుత్త పెట్టుబడి ఆధ్వర్యంలో వ్యవహరించే ఒక వర్గ నియంతృత్వ సాధనంగా హిందూ రాజ్యం ఉంటుంది. ఇప్పుడు ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గం నయా ఉదారవాద చట్రంతో మమేకమైపోయింది. ఇది శ్రామిక ప్రజల జీవితాలను మరింత దిగ జారుస్తుంది. ఇప్పుడు ఆ నయా ఉదారవాద వ్యవస్థే మొత్తంగా సంక్షోభంలో కూరుకుపోయింది. అందుచేత తన పెత్తనాన్ని, నిలబెట్టుకోవడానికి అది నియంతృత్వంగా వ్యవహరించడం అనివార్యం, భయోత్పాతంతో సామాన్య ప్రజానీకాన్ని అదుపు చేయ బూనుకోవడమూ అనివార్యం. హిందూ రాజ్యం ఏర్పడితే జరిగేది ఇదే.

> ఇప్పుడు హిందూత్వ భావజాలం పైచేయి సాధించింది. దాని వెనుక అంతర్లీనంగా హిందూత్వ శక్తులు ఇచ్చిన హామీ ఒకటుంది. రాజకీయ. సామాజిక రంగాల్లో సాధించిన పురోగతిని ఆపి వెనక్కి తిప్పుతామన్నదే ఆ హామీ. అది నెరవేరడానికి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడం చాలా అవసరం. రాజకీయంగా, సామాజికంగా వెనక్కిపోయే క్రమంలో లౌకికతత్వాన్ని బలహీన పరచం ఒక్కటే చర్య కాదు. హిందూత్వ ఆధ్వర్యంలో అమలు జరిగే నయా ఉదారవాద విధానాలు ప్రభుత్వ రంగాన్ని బలహీన పరచడం కూడా ఒకటి. అదేవిధంగా విద్యా విధానంలో తెస్తున్న మార్పులు కూడా ఉన్నాయి. ఇవన్నీ కలిసి సమాజంలో వెనుక బడిన తరగతులకు విద్య, ఉపాధి రంగాల్లో ఉన్న అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. ఇంతవరకూ జరుగుతున్న పురోగతి ఇప్పుడు వెనుకపట్టు పడుతోంది. దీనినే మనం సామాజిక తిరోగమనమని అంటాం.

ఎందుకీ వక్రీకరణలు?



కె.ఎల్. కాంతారావు
9490300449

31 మార్చి 2024న తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) 'ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో "మన ప్రాచీన భారతీయ సాహిత్యం- ఆధునిక విశ్వవిజ్ఞాన శాస్త్ర వికాసానికి మూలం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం జరిగింది. అందులో ఆ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ కొన్ని వాస్తవాలను వక్రీకరించారు. అవి భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల దృష్టిలో భంగపరిచేవిగా ఉన్నాయి కాబట్టి వాటిని ప్రస్తావించి వాస్తవాలను పాఠకుల ముందుంచే ప్రయత్నమే ఈ వ్యాసం ఉద్దేశం.

డాక్టర్ ప్రసాద్ వియత్నాం విప్లవీరుడూ, ఆ తరువాత దేశాధినేతా అయినా హోచిమిన్ గురించి మాట్లాడారు. అమెరికాను కూడా ఎదిరించి విజయాన్ని సాధించడానికి గల కారణాన్ని ఒక విలేకరి హోచిమిన్‌ను అడిగారట. దాని కాయన జవాబిస్తూ భారతదేశానికి చెందిన రాణా ప్రతాప్ అనే యోధుడే తమకు ఆదర్శమనీ, ఆయన స్ఫూర్తితోనే తాము యుద్ధం చేసి గెలిచామనీ అన్నారట. అంతేకాదు.. హోచిమిన్ సమాధిపై "ఈయన మహారాణా ప్రతాప్ అభిమాని" అనే అర్థం వచ్చే వాక్యం రాయబడిందని కూడా డాక్టర్ ప్రసాద్ చెప్పారు. దాని వివరాలు పరిశీలిద్దాం.

హోచిమిన్, "భారతదేశానికి చెందిన ఒక రాజు తమకు స్ఫూర్తి" అని ప్రకటిస్తే ఆనాటి భారత బూర్జువా మీడియా తాటికాయంత అక్షరాలతో ఆ విషయాన్ని ప్రకటించకుండా ఉంటుందా? హోచిమిన్ ఒక కమ్యూనిస్టు నాయకుడు. ఆయనకు ఆదర్శంగా జార్ చక్రవర్తి వంటి ఒక సామ్రాజ్యాధినేతను ఎదిరించి గెలిచిన లెనిన్ ఉండగా, చైనా నియంత చాంగ్- కై-షేక్‌ను ఎదిరించి గెలిచిన మావో సేటుంగ్ ఉండగా, ఒక రాజు తనకు ఆదర్శమని చెప్పాడనడం అసంబద్ధంగా లేదా?

ఇక హోచిమిన్ సమాధి ఫొటోను ఇంటర్‌నెట్‌లో పరిశీలించాను. దానిపై" ప్రెసిడెంట్ హోచిమిన్ " అని మాత్రమే ఉంది. సమాధి పక్కనున్న బ్యానర్‌లో "లాంగ్ లీవ్ ది సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం" అని ఉంది. ఈ విషయాన్ని నెట్‌లో కనుగొనడానికి అత్యున్నత విద్యాధికులైన ప్రసాద్ గారికి ఎక్కువ సమయం పట్టి ఉండేది కాదు. ఎవరో సృష్టించిన కట్టు కథను వారు వల్లించే వారు కాదు.

ఇక వేదాలల్లో సూర్యుడు ఒక గోళమని రాయబడిందనీ, భూమికీ, సూర్యుడికీ మధ్య దూరం కచ్చితంగా చెప్పబడిందనీ, వేదాల వ్యాఖ్యాత సాయణాచార్యులు కాంతి వేగాన్ని కచ్చితంగా ఆనాడే చెప్పాడనీ ప్రసాద్ గారు చెప్పారు. వేదాలు గ్రహాలను గూర్చీ, నక్షత్రాలను గూర్చీ మన పూర్వీకుల అజ్ఞానాన్ని తెలియజేస్తున్నాయే కానీ మన వేద రుషుల విజ్ఞానాన్ని తెలియజేయడం లేదు. భూమిని గూర్చి వారేం చెప్పారో తెలుసుకుందాం.



1)"సకల భూతములకు సుఖములు కలిగించు ద్యావా పృధ్వులను (ఆకాశమును, భూమిని) భగవానుడు సృష్టించినాడు. ఆ రెంటినీ కదలకుండా మేకులతో బిగించిన భగవానుడు సర్వదేవతలందు శ్రేష్టుడు.(రుగ్వేదం, ఒకటవ మండలం, 160వ సూక్తం, నాల్గవ మంత్రం. అనువాదం: రంగాచార్య).

2)"ధ్రువాసి భూమీ!" అంటే" భూమీ! నీవు స్థిరత్వము కలదానవు".(కృష్ణ యజుర్వేదము1-1-13-6).

3)" స్థిరము, విస్తారము అగు భూమికి నమః"(అధర్వవేదము,12-3-1-11).

అంటే వేదాలన్నింటిలోనూ భూమి స్థిరంగా, కదలకుండా ఉంటుందని చెప్పబడింది. అంతేకాని, భూమి గుండ్రంగా ఉంటుందని గానీ, దానికి భ్రమణం, పరిభ్రమణం ఉంటాయని గానీ చెప్పబడలేదు. భూమిని గూర్చే కనీస పరిజ్ఞానం లేని వేద రుషులకు సూర్యుని గూర్చీ, దానికీ, భూమికీ గల దూరాన్ని గూర్చీ, కాంతి వేగాన్ని గూర్చీ తెలుసునని చెప్పడం హాస్యాస్పదం కాదా?

ప్రసాద్ గారు మహాభారత కథలో కౌరవుల జననం టెస్టు ట్యూబ్ బేబీలను సృష్టించే సైన్స్ విజ్ఞానం మన పూర్వీకులకు వేల ఏండ్ల నాడే తెలుసునని రుజువు చేస్తున్నదన్నారు. అలాగే శివకుమార్ బాపూజీ తల్పడే అనే ఆయన 1895 లోనే బొంబాయి బీచ్‌లో విమానాన్ని మొట్ట మొదటిగా నడిపేడనీ, ఆ విమానాన్నీ, తల్పడే అభివృద్ధి చేసిన వైమానిక విజ్ఞానాన్నీ, ఆంగ్లేయులు స్వాధీనం చేసుకుని నాశనం చేశారనీ ఆ తరువాత ఎనిమిది ఏళ్లకు రైటు సోదరులు విమానాన్ని నడిపారనీ, కానీ వారే విమానాన్ని మొట్టమొదటిగా నడిపినట్లు తెల్లవారు ప్రచారం చేశారనీ ప్రసాద్ గారన్నారు.

డా.ప్రసాద్ గారికి తెలిసిన విషయం ఏమిటంటే, ఒక వైజ్ఞానిక విషయం కనుగొన బడాలంటే అంతకు ముందు దానికి సంబంధించిన అనేక వైజ్ఞానికాంశాలు శాస్త్రవేత్తలచే కనుగొన బడాలి. టెస్ట్ ట్యూబ్ బేబీని సృష్టించాలంటే మానవ శరీర శాస్త్రం, గైనకాలజీ లాంటి అనేక శాస్త్రాల విజ్ఞానం ఉండాలి. అలాగే విమానాన్ని నడపడానికి భౌతిక శాస్త్రం, ఏరోనాటికల్ ఇంజనీరింగ్ వంటి అనేక శాస్త్రాల విజ్ఞానం ఉండాలి. ఈ విజ్ఞానం మన పూర్వీకుల వద్ద ఉన్నట్లు గ్రంథాల ఆధారాలు, శాస్త్రీయ ఆధారాలు ఏమీ లేవు. కేవలం కథలు మాత్రమే ఉన్నాయి. మహాభారత కథను టెస్ట్ ట్యూబ్ బేబీల సష్టికి ఆధారంగా అంగీకరిస్తే, 1980లలో వచ్చిన ఆదిత్య 369 ఆధారంగా మన వారు 1980 లలోనే టైం మిషన్‌ను కనుగొన్నట్లు అంగీకరించాల్సి ఉంటుంది.

వాస్తవాలు ఇలా ఉండగా అత్యున్నత విద్యాధికులు కూడా కనీసం అంతర్జాలంలో పరిశీలించకుండా, అవాస్తవాలు ప్రచారం చేయడం వలన భారతదేశ ప్రతిష్ట ప్రపంచ మేధావుల దృష్టిలో నవ్వుల పాలవుతుంది. సుశ్రుతుడు, ఆర్యభట్ట, భాస్కర వంటి మన శాస్త్రజ్ఞుల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుదాం.అంతేకానీ కొందరు స్వార్థపరులు పక్షపాత బుద్ధితో చేసే వాస్తవాల వక్రీకరణలను నిగ్గు తేల్చకుండా, వారి ప్రచారహోరులో కొట్టుకు పోకుండా ఉందాం. అదే నేటి అత్యున్నత విద్యావంతుల బాధ్యత. అంతేకాదు. మరో ముఖ్య విషయం.మహా శాస్త్రవేత్త ఆర్యభట్ట రాసిన ఖగోళ శాస్త్రం "ఆర్యభటీయ" పూర్తి ప్రతి 1847 వరకు శాస్త్రవేత్తలకి ఎవరికీ దొరకలేదు. అప్పటి వరకు ఇతరులు ఆయనను సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ రాసిన అంశాలు మాత్రమే ఖగోళ శాస్త్రజ్ఞులకు అందుబాటులో ఉన్నాయి. పురాణ గ్రంథాల నకళ్లు తీసి కాపాడుకున్న పండితులు ఆర్యభటియ గ్రంథాన్ని ఎందుకు 1600 ఏండ్ల పాటు మరుగున ఉంచారో, ఆ కారణాన్ని వెలికితీయటం విద్యాధికులూ, పరిశోధకులూ చేయవలసిన మరో ఆవశ్యక విషయం. నిజాల నిగ్గుతేల్చి, వక్రీకరణలను బట్టబయలు చేసి, భారతదేశ ప్రతిష్ఠను పెంచడమే దేశభక్తుల కర్తవ్యం.

కవి కోయిలలు ప్రజా రాగమెత్తాలే...



మన దేశంలో వసంత రుతువు
ఎన్నికల రుతువును తోడుకొని వస్తుంది..
పాత ఆకుల్ని రాల్చి, కొత్త చిగుళ్ల పూయించడం
రుతు ధర్మం..
వసంతం ప్రజల బతుకుల్లోకి వచ్చినా! రాకున్నా?
రుతువు వచ్చిపోతోంది..
కోయిలలు, కవి కోయిలలు
సం(స్కృతి)ప్రదాయ రాగమెత్తాల్సిందే..
ఎన్నికల రుతువులో మన నాయక కోయిలలు
అధికారం(ఓట్ల)కోసమో
కొత్త ఆశల చిగుళ్ల పూయించేలా
హామీల,తాయిలాల రాగం ఎత్తుకొంటున్నాయి..
ఏ రాగం వెనుక ఎవరి ప్రయోజనం దాగి ఉందో..
చిగుళ్ల (సత్కారాల)మత్తులో,
కవి కోయిలలు గ్రహించకపోతే?
ప్రమాదం పచ్చదనానికి, ప్రజానీకానికే..
ఎన్నికల్లో నాయక కోయిలలు
చెట్ల చిగుళ్ల నుండి గొంతెత్తడం లేదు..
రాముని గుడి గోపురం నుంచి అలౌకిక
మత రాగామృతంలో ముంచుదేందో!
లౌకిక రాజ్యంలో..
ఆకలి కేకల సంగతేందో? ఆలోచించాలి..
ఈ దేశపు పచ్చని చెట్టు లాంటి
సంపదనే చిగుళ్ల తింటూ..
శ్రీమంతుల పాట పాడుతున్న నాయక కోయిలలు
హోరులో.. కనిపించకపాయె!
కోయిలల కుహూ.. కుహూ రాగాలు..
కవి కోయిలైనా.. "శ్రీ క్రోధి"నామ వత్సరాన
ఉగాదుల, ఉషస్సులు పూయించే ప్రజారాగం ఎత్తాలి..

- మేకిరి దామోదర్
9573666650

వడగాల్పులు..వర్షాలు

- సికింద్రాబాద్‌లో 4.5 సెంటీమీటర్ల వర్షం
- వడ్డేపల్లిలో 41.6 ఉష్ణోగ్రత నమోదు
- వచ్చే రెండ్రోజులు తేలికపాటి నుంచి ఖ మోస్తరు వానలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొంది. ఓ పక్క భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుంటే మరో వైపు పలుచోట్ల వర్షం కూడా పడింది. కొన్ని ప్రాంతాల్లో వాతావరణం చల్లబడటంతో నిన్నటితో పోలిస్తే ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల మేర తగ్గాయి. సోమవారం సికింద్రాబాద్‌లో అత్యధికంగా 4.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కామారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్‌జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. నిజామాబాద్ గాంధారి మండలంలో భారీ వడగండ్ల వర్షం పడింది. సుమారు నలభై నిమిషాల సేపు ఆకాశం నుంచి వడగండ్లు పడ్డాయి. సాయంత్రం చల్లటి గాలులు వీచాయి. మంగళ, బుధ వారాల్లో రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ, జోగులాంబ గద్వాల, జనగాం, యాద్రాద్రి భువనగిరి, సూర్యాపేట సిద్దిపేట, మంచిర్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచాయని పేర్కొంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

వడ్డేపల్లి(జోగులాంబ గద్వాల)	41.6 డిగ్రీలు
జనంపేట(మహబూబ్‌నగర్)	41.4 డిగ్రీలు
దగడ(వనపర్తి)	41.4 డిగ్రీలు
గద్వాల	41.4 డిగ్రీలు

ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్

- మార్చి 31తో ముగిసిన రాయితీల పొడిగింపు
- మరో ఆరు నెలలపాటు మూడు ఆఫర్లు అందుబాటులో..
- హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉగాది పండుగ వేళ నగర ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్ చెప్పింది. సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డ్, మెట్రో స్టూడెంట్ పాస్, సూపర్ పీక్ అవర్ ఆఫర్లను పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉగాది వేడుకల్లో భాగంగా ఆఫర్లను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నామని తెలిపారు. తక్కువ ధరలో నగర ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి హెచ్ఎంఆర్ఎల్ హైదరాబాద్ కట్టుబడి ఉందని, ఈ ఆఫర్ తేదీని పొడగించడంతో మెట్రో ప్రయాణాన్ని మరింతగా ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ మూడు ఆఫర్లను మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల తాము సంతోషంగా ఉన్నామని ఎల్అండ్‌టీ మెట్రో సీఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు.

కాగా.. సెలవు రోజుల్లో రూ.59కే ప్రయాణ సదుపాయం కల్పించే సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డు, రద్దీ లేని సమయాల్లో ప్రయాణ చార్జీల్లో 10 శాతం రాయితీ ఇచ్చే సూపర్ ఆఫ్ పీక్ అవర్, మెట్రో స్టూడెంట్ పాస్‌లపై రాయితీలన్నీ మార్చి 31తో ముగిసిన విషయం తెలిసిందే. ఈ రాయితీ ఆఫర్లకు మెట్రో ప్యాసింజర్స్ నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ ఆఫర్లను పునరుద్ధరించకపోవడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో తాజాగా వాటిని పొడిగిస్తూ మెట్రో నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలు మూడు కారిడార్లలో ప్రతిరోజూ సగటున 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం ఎండల నేపథ్యంలో ఎక్కువ మంది ప్రయాణికులు మెట్రో ప్రయాణానికి మొగ్గుచూపుతున్నారు.

ఏపీది వ్యూహాత్మక ఆలస్యం

- నీటివాటా తేల్చే విషయమై నేడు ఢిల్లీలో భేటీ
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎస్ఓసీ ఇవ్వలేం : ఏపీ అధికారుల విన్నపం
- ఈనెల 29లోగా దాఖలు చేయాలని చైర్మెన్ ఆదేశం
- మే 15 నుంచి మళ్లీ విచారణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల్లో నీటి వాటాలను తేల్చే విషయంలో కేడబ్ల్యూడీటీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించడం లేదని తెలంగాణ సర్కారు విమర్శించింది. ఎన్నికలు ఉన్నాయని తెలిసినా ముందుగా స్పందించలేదని వ్యాఖ్యానించింది. తీరా ఎన్నికల కోడ్ వచ్చాక అపద్ధర్మ ప్రభుత్వం ఉందంటూ సాగదీత వైఖరిని అవలంభించడం సరికాదని తప్పుబట్టింది. తెలంగాణ వాదనకు కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్(కేడబ్ల్యూడీటీ) సైతం అంగీకరించింది. ఈమేరకు ఏప్రిల్‌లో 19లోగా స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ) సమర్పించాలని ఏపీని ట్రిబ్యునల్ ఆదేశించింది. మే 15 నుంచి 19 వరకు మళ్లీ విచారణ చేస్తామని ప్రకటించింది. సోమవారం న్యూఢిల్లీలోని కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) కార్యాలయంలో కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్-2 చైర్మెన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన సభ్యులు జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ తాళపత్ర విచారణ చేపట్టారు. ఇందులో తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, ఏపీ తరపున జయదీప్‌గుప్తా వాదనలు వినిపించారు. కృష్ణా జలాల్లో నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్‌కు బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ట్రిబ్యునల్ విధులు నిర్వర్తించాలి. కేడబ్లూడీటీ నిర్దేశాల ప్రకారం రెండు రాష్ట్రాలు స్టేట్‌మెంటు ఆఫ్ కేస్‌కు సంబంధించి రాతపూర్వకంగా వాదనలు సమర్పించాల్సి ఉంది. కాగా ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం గత మార్చి 20న ఎస్‌వోసీ సమర్పించింది. ఏపీ తన వాదనలను సమర్పించేవరకు తెలంగాణ వాదనలు బయటపెట్టరాదని విజ్ఞప్తి చేసింది. కాగా ఏపీ మాత్రం ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎస్‌వోసీ సమర్పించలేదు. అంతేగాక ఎస్‌వోసీ సమర్పించడానికి జూన్ నెలాఖరు వరకు సమయం కావాలంటూ మధ్యంత దరఖాస్తు(ఐఏ)ను దాఖలు చేసింది. దీన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం వాదనలు చేసింది. రాష్ట్రంలో ఎన్నికల నిబంధనావళి అమల్లో ఉన్నందున ఎస్‌వోసీ సమర్పణ సాధ్యం కాదని ట్రిబ్యునల్‌కు ఏపీ విజ్ఞప్తి చేసింది. జూన్ నెలాఖరు వరకు సమయం కావాలనీ, అప్పటి వరకు ఎన్నికల ఫలితాలు వస్తాయని చెప్పింది. దీనికి తెలంగాణ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలు వినిపిస్తూ ఇది వ్యూహాత్మంగా ఆలస్యం చేయడమేనని చెప్పారు. డిసెంబరు 2023 చివరలో, జనవరి 2024 ప్రారంభంలోనే ఏపీ అధికారులకు ఎన్నికల గురించి తెలుసని వాదించారు. ఏపీ ప్రభుత్వం ఆదేశాలు, భారత ఎన్నికల సంఘం ప్రోసీడింగ్‌లను ట్రిబ్యునల్‌కు సమర్పించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అభ్యర్థనలను దాఖలు చేస్తే, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు కాదని వివరించారు. దీంతో చైర్మెన్ స్పందిస్తూ ఇది చివరి అవకాశమనీ స్పష్టం చేశారు. దీన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకించింది. వాస్తవానికి ఏపీ వాదన సరికాదని, సుప్రీంకోర్టు వేసిన రిట్‌పిటిషన్ నేపథ్యంలోనే ఎస్‌వోసీ దాఖలులో ఏపీ సర్కారు జాప్యం చేస్తున్నదని స్పష్టం చేసింది. ఈ తరుణంలో సోమవారం జరిగిన విచారణలో ఏపీ మధ్యంతర విన్నపాన్ని ట్రిబ్యునల్ ఆమోదించింది. చివరి అవకాశాన్ని ఇస్తూ ఏప్రిల్ 29 లోగా ఎస్‌వోసీ దాఖలు చేయాలని సూచించింది. రెండు వారాల్లోగా తెలుగు రాష్ట్రాలు తమ కౌంటర్లను సమర్పించాలని సూచించింది. తదుపరి విచారణను వచ్చేనెల 15కు వాయిదా వేసింది. ఇదిలావుండగా ఏపీలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ట్రిబ్యునల్‌ను కృష్ణా జలాల అంశంపై విచారణకు అనుమతించడం కేంద్రంలోని బీజేపీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందడానికేననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



విజేతలు తక్కువే...!

- పెరుగుతున్న మహిళా అభ్యర్థుల సంఖ్య
- అయినా లోక్‌సభలో అడుగు పెట్టింది కొద్ది మందే
- ధనబలం, కండబలాన్ని తట్టుకోవడం కష్టమవుతోందన్న నిపుణులు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. 1957 ఎన్నికల్లో కేవలం 45 మంది మహిళలు మాత్రమే పోటీ చేయగా గత లోక్‌సభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 726కి పెరిగిందని ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న సమాచారం చెబుతోంది. అదే సమయంలో పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం కూడా పెరుగుతోంది. 1957లో పార్లమెంటులో 4.5% మంది మహిళలు మాత్రమే ఉండగా 2019లో వారి ప్రాతినిధ్యం 14.4%కి పెరిగింది. లోక్‌సభకు పోటీ చేస్తున్న



పురుష అభ్యర్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. 1957లో 1,457 మంది పోటీపడగా గత ఎన్నికల్లో 7,322 మంది పురుషులు బరిలో నిలిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే పురుష అభ్యర్థుల సంఖ్య ఐదు రెట్లు పెరిగితే మహిళా అభ్యర్థుల సంఖ్య ఏకంగా 16 రెట్లు పెరిగింది. 1957లో లోక్‌సభకు పోటీ చేసిన అభ్యర్థుల్లో కేవలం 2.9% మంది మాత్రమే మహిళలు. 2019లో ఆ సంఖ్య 9%కి పెరిగింది. అయితే మహిళా అభ్యర్థుల సంఖ్య ఇప్పటి వరకూ వెయ్యి దాటకపోవడం గమనార్హం.

పోటీ చేస్తున్నారు కానీ...

1957లో జరిగిన రెండో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ పడిన 45 మంది మహిళా అభ్యర్థుల్లో 22 మంది (48.88%) విజయం సాధించారు. అయితే అప్పటి నుండి మహిళా అభ్యర్థుల్లో విజేతల సంఖ్య తగ్గుతూ వస్తోంది. 2019 ఎన్నికల్లో పోటీ చేసిన 726 మంది మహిళల్లో కేవలం 78 మంది (10.74%) మాత్రమే లోక్‌సభలో అడుగు పెట్టారు. పురుష అభ్యర్థుల విషయానికి వస్తే 1957లో 31.7% మంది గెలుపొందగా గత ఎన్నికల్లో కేవలం 6.4% మంది మాత్రమే విజేతలయ్యారు. పోటీ పడిన వారిలో విజేతలవుతున్న వారి సంగతి పక్కన పెడితే లోక్‌సభ ఎన్నికల్లో తలపడుతున్న పురుష, మహిళా అభ్యర్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది. చట్టసభలో స్థానాలు మాత్రం అప్పటి నుండి అలాగే ఉన్నాయి.

పార్టీల్లో చిత్తశుద్ధి లేదు

గణాంకాలను పరిశీలిస్తే భారతీయ ప్రజాస్వామ్యం పరిణితి చెందుతోందని, మహిళలు అధిక సంఖ్యలో ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకుంటున్నారని 'పొలిటికల్ శక్తి' అనే స్వచ్ఛంద సంస్థ సహ వ్యవస్థాపకుడు, రాజకీయ విశ్లేషకుడు తారా కృష్ణస్వామి వ్యాఖ్యానించారు. పోటీ పడుతున్న పురుషులు, మహిళల మధ్య వ్యత్యాసం అధికంగా ఉంటోందని, మహిళలకు పోటీ చేసే అవకాశాలు తక్కువగా ఉండడమే దీనికి కారణమని నిపుణులు తెలిపారు. మహిళలకు గెలిచే అవకాశాలు అధికంగానే ఉన్నప్పటికీ వారిని పోటీకి నిలిపే విషయంలో రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదని మహిళా హక్కుల కార్యకర్త, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్ డైరెక్టర్ రంజనా కుమారి అభిప్రాయపడ్డారు.

ఒకవేళ మహిళలకు టిక్కెట్లు ఇచ్చేందుకు పార్టీలు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ వారిని క్లిష్టమైన నియోజకవర్గాల్లో నిలుపుతున్నారని ఆమె చెప్పారు. కండబలం, ధనబలం అధికంగా ఉన్న బలమైన పురుష అభ్యర్థులతో వారు తలపడాల్సి వస్తోందని అంటూ అలాంటప్పుడు అందరికీ సమానావకాశాలు ఎలా లభిస్తాయని ప్రశ్నించారు.


ఉచిత చేప,రొయ్య పిల్లలకు

సొసైటీల ఖాతాలో నగదు జమ చేయాలి

- టెండర్ల పంపిణీలో పదేండ్లుగా జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలి :టీఎంఎంకేఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎండిన చెరువులు, కుంటల లీజులను రద్దు చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం(టీఎంఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా అధ్యక్షతన గెట్‌టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల కృష్ణ మాట్లాడుతూ కరువు ప్రభావంతో రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఎండిపోయాయని తెలిపారు. దీంతో మత్స్య పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య కారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది చేప, రొయ్యపిల్లల పంపిణీ టెండర్ల విధానం కాకుండా మత్స్య సొసైటీల ఖాతాల్లో నగదు జమచేయాలని విజ్ఞప్తి చేశారు. పదేండ్ల నుంచి చేపల, రొయ్యల పంపిణీ



టెండర్లలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యపరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిని నియమించాలని కోరారు. సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఈవృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. దాదాపు 5,500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4.20లక్షల మంది సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వమైనా వారి అభివృద్ధికి తగిన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులు, కుంటలను కబ్జా చేస్తున్నారని, మరో పక్క పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల్లో రసాయనాలను డ్రైనేజీని చెరువులు, కుంటల్లోకి వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మత్స్య సంపద అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాలకు గురైన చెరువులు, కుంటలు, జలవనరులను గుర్తించి కాపాడాలని డిమాండ్ చేశారు. పదేండ్లలో మత్స్య శాఖలో ఎన్‌సీడీసీ నుంచి తెచ్చిన రూ. వెయ్యి కోట్ల రుణాలు, సంక్షేమ పథకాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృత్తి ప్రమాదంలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ అందక ఆయా కుటుంబాలు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు.

ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాల మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరిపి రాష్ట్ర పెడరేషన్‌కు కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకన్న, మామిళ్ల జగదీష్ పాల్గొన్నారు.

ఎండల్లో ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతాయి. వీటిలో నాలుగు రాష్ట్రాల్లో ఆ రోజు ఉష్ణోగ్రతలు 38-40 డిగ్రీల మధ్య ఉండవచ్చునని వాతావరణ శాఖ చెబుతోంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పుదుచ్చేరి, రాజస్థాన్ రాష్ట్రాలలోని కొన్ని నియోజకవర్గాల్లో తొలి దశలో పోలింగ్ జరుగుతుంది. ఈ రాష్ట్రాల్లో ఈ నెల 5వ తేదీ నుండి మే 2 వరకూ...అంటే సుమారు నెల రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయట.

పోలింగుకు వారం ముందు నుండే...

తొలి దశ పోలింగుకు ముందు వారం రోజుల పాటు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తాయి. తొలి దశ పోలింగ్ జరిగే రోజు కొన్ని నియోజకవర్గాల్లో 38-40 డిగ్రీలు, మరికొన్ని చోట్ల 34-38 డిగ్రీలు, ఇంకొన్ని స్థానాల్లో 34-36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు. పశ్చిమ ప్రాంతంలో మాత్రం 34 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతే నమోదవుతుందట. ఇక రెండో దశ పోలింగ్ జరిగే 26వ తేదీన దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటతాయి. వీటిలో మధ్య, తూర్పు, ఉత్తర ప్రాంతాలు ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం 32 డిగ్రీల కంటే తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అంటోంది.

ఆరోగ్యంపై ప్రభావం

అధిక ఉష్ణోగ్రతలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరించారు. ముఖ్యంగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యే రాజకీయ ర్యాలీలలో ఈ ప్రమాదం అధికంగా ఉంటుంది.

ఎందుకంటే వారు గంటల తరబడి తమ నాయకుల కోసం మండుటెండలో ఎదురు చూస్తుంటారు. గత సంవత్సరం మహారాష్ట్రలో జరిగిన ఓ భారీ ర్యాలీ సందర్భంగా వేలాది మంది ప్రజలు ఎండలోనే ఆరేడు గంటల పాటు సభాస్థలిలో కూర్చోవాల్సి వచ్చింది. ఫలితంగా వడదెబ్బకు గురై 14 మంది ప్రాణాలు కోల్పోయారు. వడగాల్పుల ప్రభావం ప్రత్యక్షంగానే కాదు...పరోక్షంగా కూడా ఉంటుంది. ఎండలో కూర్చోకపోయినా వృద్ధులు వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురవుతారు. డీహైడ్రేషన్ కారణంగా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఉంది.

గాలిలో తేమ ఉంటే...

ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువ ఉన్నప్పటికీ మన ఆరోగ్యం గాలిలో తేమపై ఆధారపడి ఉంటుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉంటే శరీరం నుండి చమట త్వరగా విడుదల కాదు.

శరీరం చల్లబడకుండా అది అడ్డుకుంటుంది. దీనివల్ల గుండెపోటు రావచ్చు. వాతావరణం చల్లగా ఉండే సమయంలో పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద హైడ్రేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ వేసవిలో పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణ స్థాయి కంటే అధికంగానే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

రాత్రి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటే శరీరాన్ని చల్లబడనివ్వవని, దీనివల్ల మరునాడు ఉదయం శరీరంపై ఒత్తిడి ఏర్పడుతుందని వారు చెప్పారు.

బీఆర్ఎస్ తప్పిదాలతోనే కరువు

- కాళేశ్వరం నీళ్లు లేకపోవడం ఎవరి వైఫల్యం?
- బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం : రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ పదేండ్ల తప్పిదాల వల్లే రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అధికారం కోల్పోయిన ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి సోమవారం ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో విలేకరుల సమావేశంలో



మంత్రి మాట్లాడారు. రైతాంగంపై కపట ప్రేమ చూపుతూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తక్కువగా పడిన దృష్ట్యా కొన్నిచోట్ల నీరందని మాట వాస్తవమేనని అంగీకరించారు. ఇది కాంగ్రెస్ తీసుకొచ్చిన కష్టం ఏమాత్రం కాదని స్పష్టం చేశారు. వర్షాకాలం పూర్తయ్యాక తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. అధికారం లేదనో.. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారనో.. అక్కసుతో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. గోదావరి, కృష్ణా నది పరివాహకంలో 56శాతం వర్షపాతం తక్కువగా కురిసిందని ఆనాడు త్రీ మ్యాన్ కమిటీ, కేఆర్ఎంబీ కమిటీ తేల్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అప్పట్లో మీరు దీనిపై లెటర్లు రాసిన మాట మరిచి కాంగ్రెస్‌పై అబాండాలు వేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో కిందకు నీళ్ల వదిలింది మీరు కాదా? అని నిలదీశారు. రూ.46వేల కోట్లతో నెలకొల్పిన మిషన్ భగీరథ పథకం చిన్నపాటి కరువుకే తాగునీళ్ల ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే ఎవరి వైఫల్యం అనాలి? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ బాగోతాన్ని ఆడబిడ్డలు గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. 'మొసలి కన్నీరు కారుస్తూ' బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై చేస్తున్న విమర్శలను యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీకు, మీకు ఏ టీంగా ఉన్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ మరోమారు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఐరీస్ తిప్పలు..!

- మార్కెట్‌కు వచ్చి విక్రయించాలనే షరతుతో రైతులకు ఇబ్బందులు
- కౌలు రైతు ఒప్పంద వివరాలు చూపడం కష్టం
- గత విధానం వల్ల కొన్ని చోట్ల బినామీల పేరిట అక్రమాలు
- దళారుల్ని అరికట్టేందుకే..: డీసీఎస్ఓ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు విధానంలో కొత్తగా తీసుకొచ్చిన ఐరీస్ పద్ధతి రైతులకు తలనొప్పిగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. ఈ యాసంగి సీజన్ నుంచి కొత్తగా ఐరీస్ విధానం తీసుకొచ్చారు. ఐరీస్ పద్ధతి వల్ల పండించిన రైతులే మార్కెట్‌కు వచ్చి ధాన్యాన్ని విక్రయించాలి. అప్పుడే అతని ఐరీస్ నమోదు చేస్తారు. ఇంతకుముందు కుటుంబంలో ఎవరో ఒకరు ధాన్యం తూకం వేసే సమయంలో ఉండి ఆధార్ నెంబర్, ఓటీపీ చెబితే సరిపోయేది. కొత్త విధానం వల్ల రైతే మార్కెట్‌కు వెళ్లి ఐరీస్ ఇవ్వాలి. టోకెన్ పద్ధతిలో ధాన్యం ఎప్పుడు కాంటా వేస్తారో తెల్వని పరిస్థితుల్లో రైతు కళ్లాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తది. కౌలు రైతు యజమాని నుంచి ఒప్పంద వివరాలివ్వాలి. లేదంటే ధాన్యం అమ్ముకోలేరు.

రాష్ట్రంలో యాసంగి వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ ఇతర జిల్లాల్లో ధాన్యం మార్కెట్‌కు వస్తోంది. ఈ సీజన్‌లో నీటి ఎద్దడి వల్ల ధాన్యం దిగుబడులు తగ్గే అవకాశముంది. రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ ద్వారా గతేడాది యాసంగిలో 66.85 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఈ సీజన్‌లో 60.70 లక్షల టన్నుల ధాన్యమే సేకరించే అవకాశముంది. ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏడు వేల కొనుగోలు కేంద్రాలు పెట్టనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో యాసంగి సీజన్‌లో 7.46 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 800 కేంద్రాలు పెట్టి 6.88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల చేయనున్నారు.

కొత్తగా ఐరీస్ విధానం

ధాన్యం కొనుగోలు విధానంలో పౌర సరఫరాల శాఖ కొత్తగా ఐరీస్ విధానాన్ని అమలు చేస్తుంది. గతంలో రైతు ధాన్యాన్ని విక్రయించేందుకు ఆధార్ నంబర్ ఇచ్చేవారు. ఆ నెంబర్‌ను బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయగానే రైతు సెల్‌ఫోన్‌కు ఓటీపీ వచ్చేది. దానిని ట్యాబ్‌లో నమోదు చేసి ఓటీపీ ద్వారా ధాన్యం కొనుగోలు చేసేది. ఈ విధానం వల్ల కొందరు దళారులు సైతం రైతుల పేరిట ధాన్యం విక్రయాలు చేసిన పరిస్థితి ఉంది. మిల్లర్లు, వ్యాపారులు దళారుల ద్వారా బినామీ రైతుల పేరిట ధాన్యం అమ్మకాలు జరిపి అక్రమాలకు పాల్పడిన ఉదంతాలు రాష్ట్రంలో అనేక చోట్ల వెలుగు చూశాయి. అందుకే ఈ సీజన్ నుంచి కొత్తగా ఐరీస్ పద్ధతిని తీసుకొచ్చారు. ధాన్యం పండించిన రైతు మార్కెట్‌కు ఖచ్చితంగా రావాలి. ధాన్యాన్ని కాంటా వేసిన తర్వాత సెంటర్ నిర్వాహకులు రైతు ఐరీస్‌ను తీసుకుంటారు. ఆధార్ నంబర్‌ను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా వచ్చే ఓటీపీతోపాటు అదనంగా ఐరీస్‌ను కూడా ట్యాబ్‌లో నమోదు చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారు. అన్ని సెంటర్లకు కూడా ఐరీస్ పరికరాల్ని అందజేశారు. ఐరీస్ విధానం గురించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు.

కౌలు రైతులు ఒప్పంద పత్రాలు చూపేదెట్ల..

ఐరీస్ నమోదు విధానం కౌలు రైతులకు కొత్త తిప్పలు తెచ్చింది. రాష్ట్రంలో 40 శాతానికి పైగా పంట భూముల్ని కౌలు రైతులు సాగు చేస్తున్నారు. కౌలుదారి రక్షిత చట్టం అమల్లో ఉన్నందున భూమి యజమానులెవ్వరూ కౌలుదారులకు ఒప్పంద పత్రాలు రాసి ఇవ్వడం లేదు. పరస్పర అంగీకారంతోనే కౌలు విధానం కొనసాగుతుంది. తాజాగా ప్రభుత్వం తెచ్చిన ఐరీస్ విధానంలో కౌలు రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలంటే ముందుగా పట్టాదారుతో రాసుకున్న కౌలు ఒప్పంద పత్రాల వివరాల్ని మండల వ్యవసాయ విస్తరణాధికారికి ఇవ్వాలి. ఎవరి భూమిని కౌలుకు తీసుకున్నారో వివరాలను నమోదు చేయించాలి. ఆ వివరాలను ఎఈఓ ఓపీఎంఎస్ (ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)లో నమోదు చేస్తారు. తద్వారా కౌలు రైతు పండించిన ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశముంటది. అయితే రాష్ట్రంలో కౌలు విధానానికి చట్టబద్ధత లేదు. వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాలను బట్టి కౌలు సాగు కొనసాగుతోంది. సీజన్ ప్రారంభానికి ముందే చెబితే ఒప్పందం చేసుకునే వీలుంటుంది. యాసంగి సీజన్ ముగింపులో ఒప్పంద వివరాలు ఇవ్వడం ఎలా సాధ్యమని కౌలుదారులు ప్రశ్నిస్తున్నారు.

కళ్లాల్లోనే రైతు పడిగాపులు

ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకెళ్లాలి. తేమ లేకుండా ఆరబోసుకుని శుభ్రం చేయాలి. గ్రేడ్-ఎ, సాధారణ రకాలకు వేర్వేరు ధర ఇస్తారు. ధాన్యం శుభ్రం చేశాక సెంటర్ నిర్వాహకులు రైతుకు టోకెన్ నెంబర్ ఇస్తారు. సీరియల్ ప్రకారం కాంటా వేస్తారు. వారాల తరబడి ధాన్యం కాంటాకు నోచుకోక రైతులు మార్కెట్‌లో ఉండాల్సి వస్తోంది. ధాన్యం కాంటా వేసే సమయంలో రైతు తప్పకుండా సెంటర్‌కు రావాలనే షరతు పెట్టడంతో కళ్లాల వద్దనే పడిగాపులు కాయాల్సి వస్తదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వ్యాపారుల వైపు రైతుల మొగ్గు

రైస్ మిల్లర్లు, వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. నీటి ఎద్దడి వల్ల వరి పైర్లు ఎండిపోయాయి. దీంతో ధాన్యం దిగుబడుల్లో తాలు, ఇతర వేస్టేజి అధికంగా ఉంటుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే తేమ, తాలు, చెత్త లేకుండా ఉండాలి. అయినా బస్తాకు 3- 5 కిలోల వరకు తరుగు తీస్తారు. హమాలీ చార్జీలు చెల్లించాలి. వీటికి తోడు ఐరీస్ తిప్పలు రావడంతో కొందరు రైతులు కోత కోయగానే నేరుగా మిల్లులకు తరలిస్తున్నారు. వారం పది రోజుల ఒప్పందంతో డబ్బులు తీసుకుంటున్నారు.

దళారుల్ని అరికట్టేందుకే ఐరీస్

ధాన్యం కొనుగోళ్ల విషయంలో దళారులు అక్రమాలకు పాల్పడకుండా ఉండేందుకే ఐరీస్ విధానం. పక్క రాష్ట్రాల నుంచి ధాన్యం తెచ్చి ఇక్కడి కేంద్రాల్లో విక్రయించడానికి వీలుండదు. మిల్లర్లు, వ్యాపారులు బినామీ రైతుల పేరిట ధాన్యం తెచ్చి మద్దతు పొందడం కూడా ఉండదు.

కె.వనజాత, జిల్లా పౌర సరఫరాల అధికారి, సంగారెడ్డి

హైదరాబాద్‌కు కాళేశ్వరం జలాలు

కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేసినా...
కండ్ల ముందే ప్రయోజనాలు :కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాళేశ్వరం ప్రాజెక్టుపైన ఎన్నో రకాల అసత్య ప్రచారాలు చేస్తున్నా ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు కండ్ల ముందే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు. కాళేశ్వర ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్, హైదరాబాద్ నగరవాసులను ఆదుకోబోతున్నదని తెలిపారు. త్వరలో మల్లన్న సాగర్ 100 ఎంఎల్ డీల నీళ్లతో హైదరాబాద్ దాహాన్ని తీర్చనున్నాయంటూ ఒక వార్తా కథనాన్ని ఆయన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు.

కాంగ్రెస్ ఐదేండ్ల పాటు అధికారంలో ఉన్న రాష్ట్రాలు తక్కువే

- రాష్ట్రంలో ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు : సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యలు
- కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధిప్పాలని పిలుపు
- పదేండ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చని మోడీ..

నవ తెలంగాణ - సిద్దిపేట

"కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్ట్రాలు చాలా తక్కువ. కొన్ని రాష్ట్రాల్లో సెల్ఫ్‌గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే" అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నా బలం.. బలగం యువతే.. వారు తలచుకుంటే సాధ్యం కానిదేమీ ఉండదని హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గొంతు వినిపించడానికి మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుందామని తెలిపారు. ఎన్నికల హామీల అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు, ధరలతోపాటు నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచిన బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు.. తెలంగాణ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఒక్క పరీక్షనైన నిర్వహించారా, మా హయాంలో ఉద్యోగాలు వొస్తే మీరుగా చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. తెలంగాణ వద్దు అంటూ తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ ఈ రోజు సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

నల్లధనం తెస్తానని, దేశవ్యాప్తంగా ఉద్యోగాలు ఇస్తామని, ఎన్నో వాగ్దానాలు చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మోడీ అందులో ఒకటైన నెరవేర్చరా అని ప్రశ్నించారు. జిల్లాలు రద్దు చేస్తానంటున్న రేవంత్ కు ఓట్లు రద్దు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు.

చివరి దశలో పంటలెండుతున్నాయ్..

- ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఆదుకోవాలి : రైతుల రాస్తారోకో



నవతెలంగాణ - చొప్పదండి

చివరి దశలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి.. వెంటనే ఎస్ఆర్ఎస్పీ ప్రధాన కాలువ నుంచి డీ-86, డీ-87 కాలువకు నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం సమీపంలోని డీ-87 కాలువ వద్ద ప్రధాన రహదారిపై కొలిమికుంట, చాకుంటా, వెదురుగట్టు, చొప్పదండి గ్రామాల రైతులు సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న పంటలు చివరి దశలో నీళ్లలేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ వరకు ఎస్సారెస్పీ నీళ్ల వచ్చాయన్నారు. ఈ ఏడాది అధికారులు నీళ్ల విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు ఉన్నతాధికారులు స్పందించి.. చివరి మడి వరకు ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రచారి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయగా.. ఎమ్మెల్యే, కలెక్టర్ రావాలని నినాదాలు చేశారు. ఎస్ఐ రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

మార్చినెల జీతాలను తక్షణమే చెల్లించండి

- మే అంతా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు సెలవులివ్వండి : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు మార్చినెలకు సంబంధించిన జీతాలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ల యూనియన్ (సీఐటీయూ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మే నెలంతా వారికి ఒకేసారి సెలవులివ్వడంపై తొందరగా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సునీత, ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి, కోశాధికారి పి మంగ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల ఎనిమిదో తేదీ వచ్చినా గతనెల వేతనాలు ఇంకా రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగాది, రంజాన్ పండుగలున్నాయని వివరించారు. పండుగల నేపథ్యంలో వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలు అవీ సకాలంలో రాకపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు ఒకపూట బడిని నిర్ణయిస్తూ సర్క్యులర్‌ను జారీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

వచ్చేనెలంతా సెలవులు ఇవ్వడంపైన ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. దీంతో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అసంతృప్తికి గురవుతున్నారని తెలిపారు. ఎండల తీవ్రత, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల్లేకపోవడం, పెద్ద పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు చిన్న పిల్లలు ఎంత బలవంతం చేసినా కేంద్రాలకు రాకపోవడం తదితర సమస్యలు వేధిస్తున్నాయని వివరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 24 రోజులపాటు సమ్మె సందర్భంగా వచ్చేనెల సెలవులపైన గత ప్రభుత్వం ఇచ్చిన హామీలనూ అనేకసార్లు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ దృష్టికి తెచ్చామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని తెలిపారు.

మహిళపై కత్తితో దాడి



- పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దుండగుడు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో...

నవతెలంగాణ-మేడ్చల్

గుర్తుతెలియని యువకుడు ఓ ఇంట్లోకి చొరబడి కత్తితో మహిళపై దాడి చేసి బంగారం, పుస్తెలతాడు ఎత్తుకెళ్లాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలోని ఎస్ఎల్ ఆర్ వెంచర్‌లోని ఓ ఇంట్లో బాగారి మహామాయ అనే మహిళ నివసిస్తోంది. ఆదివారం రాత్రి ఆమె ఇంట్లోకి మంకీ క్యాప్ పెట్టుకుని గుర్తు తెలియని యువకుడు చొరబడ్డాడు. కత్తితో ఆమెపై దాడి చేసి మెడలోని బంగారు పుస్తెల తాడు, మరో బంగారు గొలుసు లాక్కుని పరారయ్యాడు.

ఈ దాడిలో మహిళ కుడి చేతికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ చేరుకొని పరిశీలించారు. పోలీసులు సీసీటీవీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

నాపై కుట్ర జరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. అప్పటి నుంచి అనేకమంది ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎవరికీ మంత్రి పదవి అవకాశం రాలేదన్నారు. కొడంగల్‌లో నామినేషన్‌కు వచ్చి వెళ్లిన తన కోసం.. ప్రతి కార్యకర్తా ఎంతో కష్టపడి 33వేల మెజార్టీ ఇచ్చారన్నారు. కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రిగా సోనియా గాంధీ అవకాశం ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఎవరికీ అవకాశం రాలేదని, సోనియాగాంధీ ఈ ప్రాంతానికి మళ్లీ అవకాశం ఇచ్చారని అన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి పాఠశాలలు, మెడికల్, ఇంజినీరింగ్, వెటర్నరీ, నర్సింగ్ కళాశాలలు, మహిళా డిగ్రీ, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండలాలకు జూనియర్ కళాశాల తీసుకొచ్చామన్నారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకంతో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. కొడంగల్‌ను అభివృద్ధి చేస్తుంటే.. కొందరు తనను ఓడించాలని చూస్తున్నారని, అభివృద్ధి చేస్తున్నందుకు తనను ఓడించాలా అని



ప్రశ్నించారు. డీకే అరుణ కాంగ్రెస్‌లో మంత్రి పదవులు అనుభవించి బీజేపీలోకి వెళ్లి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. పదేండ్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా రాలేదని, డీకే అరుణ మాత్రం జాతీయ ఉపాధ్యక్ష పదవి తీసుకున్నారని అన్నారు. రాజకీయాలకతీతంగా కొడంగల్ నియోజకవర్గం నుంచి వంశీ చందర్‌రెడ్డికి 50 వేల మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకొస్తారని హామీ ఇచ్చారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. ఈ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలైనా వచ్చాయా అని ప్రశ్నించారు. మతం, భాష పేరుతో కోస్గిలో పంచాయితీ పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో కొడంగల్‌కు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదన్నారు. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడి ప్రజలు నిలబడితేనే తను నాయకుడైనానని తెలిపారు.

ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి తప్పిన ప్రమాదం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటనకు వెళు తుండగా మన్నెగూడ దగ్గర తన కాన్వాయ్‌లో ఒక కారు టైరు పంచర్ అయి పగిలిపోయింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. వెంటనే కారు టైరు మార్చుకొని కొడంగల్ బయలుదేరారు.

కవితకు బెయిల్ నిరాకరణ

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన ఆందోళనను పరిష్కరించడానికి తల్లినే సరైన ప్రత్యామ్నాయం అన్న 'బలవంతపు కారణం'తో కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని అభిప్రాయపడింది. అలాగే సెక్షన్ 45(1) అనేది మైనర్లు, అమాయకులు, పలు నేరాల్లో బలిపశువులు, మోసపోయిన మహిళకు వర్తిస్తుందని, కానీ కవిత లాంటి ఉన్నత విద్యావంతురాలు ఈ కేసులో బలిపశువైనట్లు భావించడం లేదని స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ మంజూరు విషయంలో స్కాంలో కవిత ప్రమేయం, ఆమెకు వ్యతిరేకంగా సేకరించిన సాక్ష్యాలు, ఆమె ప్రవర్తనను పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరమని పేర్కొంది. ఈడీ కోర్టు ముందుంచిన ఆధారాల ప్రకారం.. దర్యాప్తునకు ముందు సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి కవిత తన ఫోన్లను ఫార్మాట్ చేశారని పేర్కొంది. నోటీసులందిన తరువాత డిజిటల్ డివైజ్‌లలోని సమాచారాన్ని తొలగించినట్లు ఫోరెన్సిక్ రిపోర్ట్ ద్వారా వెల్లడించబడిందని తెలిపింది. అలాగే సాక్ష్యులను ప్రభావితం చేయడంలోనూ కీలక పాత్ర పోషించారని, బెయిల్ వస్తే అదే తీరును కొనసాగించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపింది. అందువల్ల ఆమెకు మధ్యంతర బెయిల్ నిరాకరిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. కాగా, మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న కవిత తన చిన్న కొడుకుకు 11వ తరగతి పరీక్షల నేపథ్యంలో తనకు అండగా ఉండేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. అలాగే పీఎంఎల్ఏ 45 ప్రకారం మహిళనైన తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఈడీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు ఈనెల 1, 4 తేదీల్లో ఈ పిటిషన్‌పై సుదీర్ఘంగా ఇరువైపు వాదనలు విన్న సీబీఐ స్పెషల్ కోర్టు జడ్జ్ కావేరి బవేజా 4న తీర్పును సోమవారానికి రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా సోమవారం 21 పేజీలతో తీర్పు వెలువరించారు. వాది, ప్రతివాదులతో పాటు తీహార్ జైల్ సూపరిండెంటెండ్‌కు ఈ మెయిల్ ద్వారా ఈ కాపీని అందజేశారు. కవితను బలిపశువుగా భావించలేంలిక్కర్ స్కాంలో కవితను బలిపశువును చేశారనే వాదనతో తాము ఏకీభవించడం లేదని కోర్టు పేర్కొంది. వాదనల సందర్భంగా కవిత న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టు ముందుకు తెచ్చిన అంశాలపై తీర్పులో స్పష్టత ఇచ్చారు. సౌమ్య చౌరాసియా (సుప్ర) కేసులో సుప్రీంకోర్టులో చేసిన వ్యాఖ్యలను కోర్టు గుర్తు చేసింది. సెక్షన్ 45 ప్రొవిజన్స్‌ను తప్పనిసరిగా, విధిగా భావించలేమని పేర్కొన్నట్లు తెలిపింది. మైనర్లు, అమాయకులు, పలువురి చేతిలో బలిపశువుగా మారిన వారి విషయంలో సానుభూతి చూపాలని, అంతేకానీ నేడు కొందరు విద్యావంతులు, ఉన్నత స్థానంలో ఉన్న మహిళలు వ్యాపారంలో ఉన్నవారిపై కాదని తీర్పులో పొందిపరిచినట్లు తెలిపింది. ఇదే కోవలో కవిత కూడా ఉన్నారని పేర్కొంది. బ్యాచులర్ ఇన్ ఇంజనీరింగ్, మాస్టర్ ఇన్ సైన్స్ డిగ్రీలో కోర్సులను ఉన్నతమైన వర్శిటీలలో పూర్తి చేసినట్లు గుర్తు చేసింది. అలాగే ప్రస్తుతం ఎమ్మెల్సీగా, మాజీ ఎంపీగా, లోక్‌సభ కమిటీల్లో పని చేశారని పేర్కొంది. ఉప రాష్ట్రపతి, లోక్‌సభ ప్రతినిధులతో కలిసి ఆమె కొలంబియా, బ్రెజిల్, బెల్జియం సందర్శించారని వెల్లడించింది. రాజకీయాల్లోకి రాకముందు ఆమె తెలంగాణ జాగృతి స్కిల్ సెంటర్‌తో సేవలందించారని, అలాగే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు తెలంగాణ స్టేట్ కమిషనర్‌గా చిన్న వయసులోనే బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా నిలిచారని తెలిపింది. ఈ అంశాల నేపథ్యంలో కవితను ఏవిధంగా బలిపశువుగా భావించలేమని స్పష్టం చేసింది. కవితపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, ఈడీ ఇంకా దర్యాప్తులో కీలక విషయంలో రాబట్టాల్సి ఉన్నందున బెయిల్ ఇవ్వలేకపోతున్నట్లు స్పష్టం చేసింది.

41 శాతం స్థానాల్లో నేరచరితులు

- మనీ,క్రైమ్ రికార్డుల్లో బీజేపీ అభ్యర్థులే టాప్ : ఏడీఆర్ నివేదిక

కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికీ మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీక్రోధినామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని ఈ సందర్భంగా సబితమ్మ కోరుకున్నారు. షడ్రు చుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం,వసంత కోయిల గానంతో పాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాదన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

హాయత్ నగర్‌లో రూ. 10 లక్షల 32 వేలు పట్టివేత

నవతెలంగాణ-హాయత్ నగర్

పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీల్లో భాగంగా హాయత్ నగర్ పోలీసులు సోమవారం హాయత్ నగర్ కుంట్లూర్ రోడ్ లో కొండగారి సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి 10,32000నగదును పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు హాయత్ నగర్ పోలీసులు తెలిపారు.

నేత కార్మికులకు చేయూతనిద్దాం

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-నాగోల్



చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతనిచ్చి ధరించి చేనేత కార్మికులకు సామాజికంగా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడి చేయూతనిద్దామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ,అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వా హక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులను సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఉద్దేశంతో తాను మూడు సంవత్సరాల నుండి చేనేత వస్త్రాలను ప్రతీ సోమ వారం ప్రత్యేకంగా ధరించి రాష్ట్రంలోని యువతకు, మేధావులకు అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలపై ప్రాధాన్యత ఇచ్చినట్టయితే రాష్ట్రంలోని చేనేత రంగం బలపడుతూ నేత కార్మికులకు సరైన ఉపాధి లభించి ఇతరులపై ఆధారపడకుండా వారు ఆర్థిక అభివృద్ధి చెందుతూ జీవనోపాధి పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సోమవారం చేనేత వస్త్రాలను ధరించడం జరిగిందన్నారు.

పారిశుధ్య కార్మికులు ఆరోగ్య భద్రత పాటించాలి



- చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

వేసవి కాలంలో ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా పారిశుధ్య కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి సూచించారు. సోమవారం కమిషనర్ సత్యనారాయణరెడ్డితో కలిసి ఇంజాపూర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో కార్మికుల పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యానికి ప్రాధాన్యమిస్తున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఇంటింట చెత్త సేకరణ వంద శాతం జరగాలని, ఆరుబయట చెత్త వేయొద్దని సూచించారు. లేదంటే భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా పొదలను, తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదునుచేయుట, ప్లాస్టిక్ సేకరణ, ఫాగింగ్ చేయుట, దోమల లార్వాను నివారించే రసాయనాలను పిచికారీ చేయాలన్నారు. ఈ క్రమంలో కార్మికులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, వేసవిలో ఎండలు మండుతున్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, నగేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నా ఆరోగ్యం నా హక్కు

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం అనే పదానికి వ్యాధి, అంగ వైకల్యం లేకపోవడమే కాకుండా సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక స్వస్థతను కలిగి ఉండే స్థితిగా నిర్వచించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరపు నినాదం నా ఆరోగ్యం - నా హక్కుని గురించి చర్చించే ముందు ప్రపంచ ఆరోగ్య సంస్థ తీసుకున్న ఈ అద్భుత నిర్ణయం గురించి తెలుసుకోవాలి అన్నారు. అదే 1978 అల్మా - ఆటా 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం అనే ఈ డిక్లరేషన్ ప్రజారోగ్య తీరుతెన్నులను మార్చిందన్నారు. వ్యాధి చికిత్స నుంచి నివారణకు, నివారణ నుంచి సంపూర్ణ స్వస్థత వైపు ప్రపంచ ఆరోగ్య రంగాన్ని చూసేలా చేసిందన్నారు. ఇందులో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ భావనలను విశదీకరించిందన్నారు. ప్రతీ మానవునికి మంచి ఆరోగ్యం పొందే హక్కు ఉందని, మనిషికి కావాల్సినకనీస ఆరోగ్య అవసరాలైన స్వచ్ఛమైన గాలి, పరిశు భ్రమైన నీరు, పోషకాలతో కూడిన ఆహారాన్ని, ఈ యుద్ధాలు, విధ్వంసం, శిలాజ ఇంధన వినియోగం, అవసరాన్ని మించిన ఎరువుల వినియోగం ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాయన్నారు. ఈ ఆరోగ్య హక్కుకు భంగం కలిగించే ప్రత్యక్ష, పరోక్ష కారకాల నుంచి మానవుడికి స్వేచ్ఛ లభించినప్పుడే అతడికి ఆరోగ్య హక్కు సాకారమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ శ్రీకళ, ఎస్‌బీహెచ్ఓలు, మాస్ మీడియా అధికారి రాములు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న



- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా

నవతెలంగాణ - చైతన్యపురి

అన్ని దానాలలో కెల్ల అన్నదానం మిన్న అని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. ఆర్కే పురం డివిజన్ ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శ్రీకృష్ణ మందిరం ఆవరణలో 500 మంది పేదలకు అన్నదాన ప్రసాదం, జీహెచ్ఎంసీ డివిజన్ పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్త, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీ నాగేంద్రయ్య , ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలా శ్యామ్, అడ్వైజర్ శ్రవణ్ కుమార్ ఎన్టీఆర్ నగర్ ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు వేణుగోపాల్, పెద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నూమ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ-సంతోష్ నగర్



గౌలిపూర డివిజన్ ఛత్రినాక పాత పోలీస్ స్టేషన్ వద్ద ఫలక్ నూమా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న వారిపై ఫలక్ నూమ డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ లక్ష్మణ్, ఆదేశం అనుసారంగా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ పి. రఘునాధరావు హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రతీ సంవత్సరం విధిగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ట్రాఫిక్ ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉగాది పర్వదిన శుభాకాంక్షలు : అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు ప్రసాదించాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ అన్నారు. ఆయన మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం, వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని అన్నారు.ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచ నలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ కోట్లాదిమంది తెలుగు ప్రజలందరికి శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

హాయత్‌నగర్‌లో 10 కేజీల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-హాయత్ నగర్



బైక్‌పై ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ కు గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తి ని మహేశ్వరం ఎస్ ఓ టీ పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి సుమారు 10 కేజీల గంజాయిని పట్టుకుని హాయత్ నగర్ పోలీసులకు అప్పగించారు. హాయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడ,సికింద్రాబాద్ కు చెందిన మోతిలాల్ నర్సింగ్ బాలాజీ సింగ్ ఆదివారం తన ద్విచక్ర వాహనంపై అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి గంజాయిని తీసుకుని హైదరాబాద్‌కు వస్తుండగా పెద్ద అంబర్ పేట లోని జేసీబీ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా అతని వద్ద తనిఖీ చేశారు. ఈ మేరకు నిందితుని వద్ద నుంచి సుమారు 10 కేజీల గంజాయి,ఒక ఫోన్, ద్విచక్ర వాహనం సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

కలెక్టరేట్ వాచ్‌మెన్‌కు కలెక్టర్ నివాళి

నవతెలంగాణ-సిటీబ్యూరో



అనారోగ్యంతో మరణించిన కలెక్టరేట్ వాచ్‌మెన్ డి.సత్యనారాయణకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నివాళులర్పించారు. అయిదేండ్లుగా హైదరాబాద్ కలెక్టరే ట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ఆదివారం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.కదిరవన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, కలెక్టరేట్ ఏవో సదానందం, పర్యవేక్షకులు రాములు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
మంగళవారం | ఏప్రిల్ 09, 2024 | www.navatelangana.com

కాల భైరవ ఆలయంలో బన్నాల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఉప్పల్

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ కాల భైరవ స్వామి ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీత సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనీ, సకాలంలో వర్షాలు పడి ప్రజలకు, రైతులకు లాభం చేకూరాలని కాలభైరవ స్వామిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల మహేందర్, ఈగ సంతోష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు షామీర్‌పేట్ వినోద్, రాజశేఖర్, తదితరులున్నారు.

ఏటీఎం కార్డు దొంగిలించి రూ. 1 లక్ష 73 వేలు చోరీ




నవతెలంగాణ-మేడ్చల్

ఏటీఎం నుంచి డబ్బులు విత్ డ్రా చేసి ఇవ్వాలని సాయం కోరితే ఏకంగా కార్డు మార్చి రూ.ఒకలక్ష 73వేలు కాజేశాడో కేటుగాడు. ఈ ఘటన మేడ్చల్ పీఎస్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన వర్గంటీ పుణ్యవతి జనవరి 27వ తేదిన మేడ్చల్ పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంకు వెళ్లింది. అక్కడే ఉన్న ఓ యువకుడిని తన పిన్ నెంబర్ చెప్పి డబ్బులు డ్రా తీసి ఇవ్వాలని కోరగా అతడు రూ.4వేలు డ్రా చేసి ఆమె ఏటీఎంకు బదులుగా తన వద్ద ఉన్న మరో ఎస్బీఐ బ్యాంకుకు చెందిన ఏటీఎం ఇచ్చాడు. దీంతో దొంగలించిన ఏటీఎంతో కార్డుతో విడుతల వారీగా పుణ్యవతి ఖాతాలో ఉన్న ఒక లక్షా73వేల రూపాయలను కాజేశాడు. కాగా గత నాలుగు రోజుల క్రితం డబ్బు అవసరమై బ్యాంకుకు వెళ్లి డబ్బులు విత్ డ్రా కోసం ప్రయత్నించగా ఖాతాలో డబ్బు లేకపోవడంతో షాక్ గురైన పుణ్యవతి తన కుమారుడు వర్గంటి కిషోర్‌తో కలిసి సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

రామకృష్ణ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని రామకృష్ణ కాలనీలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం పర్యటించారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో గెలుపే లక్ష్యంగా కాలనీల్లోని ప్రజలను కలుస్తున్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్‌లో అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీవాసులు ఆమె దృష్టికి నీటి, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలను తీసుకెళ్లడంతో అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షులు దేవరాజు, కాలనీ సెక్రెటరీ ఏ. రమేష్, కాలనీవాసులు రమేష్, కృష్ణ, ఎన్. మహేష్, నాయకులు బాల్‌రెడ్డి, ప్రభు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రాజుగౌడ్, సదానంద్, భానుచందర్, వెంకట్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కాప్రా

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు పెద్ది నాగరాజు గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తాలు అన్నారు. అమావాస్య సందర్భంగా సోమవారం కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ప్రతీ అమావాస్యకి అన్నదాన కార్యక్రమంతో పాటు మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీనెల పేద వృద్ధురాలు మాలే వరమ్మకు అందజేసే రూ.1,000 పింఛన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం

మానవులుగా మనకు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటాం.. కానీ కడుపునిండా అన్నం పెడితే మాత్రం మళ్లీ అడగరని నిరూపిస్తు న్నారు కుషాయిగూడకు చెందిన మారుతీ మిత్ర మండలి సభ్యులు. ప్రతి నెలా అమావాస్య నాడు నిర్వహించే అన్నదానాన్ని సోమవా రం కుషాయిగూడ పోచమ్మ దేవస్థానం ప్రాంగణంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి కుషాయిగూడకు చెందిన వ్యాపారవేత్త ములుగు భాస్కర్ రెడ్డి, శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మెన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి హాజరయ్యారు. పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్విరామంగా ప్రతి అమావాస్య రోజున పేదలకు కడుపునిండా అన్నం పెడుతున్న మారుతీ మిత్ర మండలి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అశోక్‌చారి, ప్రధాన కార్యదర్శి హనుమంతు, కోశాధికారి మచ్చ బాబుగౌడ్, సభ్యులు వేణుగోపాల్‌చారి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాసుల సురేష్ గౌడ్, వెంకటేష్ చారి, శ్రీకాంత్ గౌడ్, అమరాచారి, సతీష్, పాల్గొన్నారు.

అరోరా పీజీ కళాశాలలో ఉగాది వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

అరోరా పీజీ కళాశాలలో సోమవారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదనం ఉట్టి పడేలా కళాశాల ప్రాంగణాన్ని అలంకరించారు. ఉగాది వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాధారణతో అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఉగాది పచ్చడి తయారీ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పచ్చళ్లను కళాశాల డైరెక్టర్ జె.శ్రీకాంత్ రుచి చూసి విజేతలకు బహుమతులు అందజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఉగాది పండగ అందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలను తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యాక్టివిటీ క్లబ్‌ను ప్రారంభించి, లోగోను ఆవిష్కరించారు. దీని కోసం 21 మంది విద్యార్థులతో కమిటీ వేశారు. కాలేజీ క్యాంపస్‌కు సంబంధించిన సమాచారంతో న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విజయ డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో కళాశాలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచితంగా రక్త పరీక్షలు, డెంటల్ చెకప్ చేశారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొట్ల పల్లి శకుంతల తన భర్త పాండు, కొడుకు చంద్రశేఖర్, కూతురు ధనలక్ష్మితో కలిసి ముత్తు స్వామి కాలనీలో ఉంటున్నారు. పొట్లపల్లి చంద్రశేఖర్ ప్రమాదానికి గురై కొద్ది రోజులుగా ఇంట్లోనే ఉంటున్నాడు. శుక్రవారం శకుంతల తన భర్తతో కలిసి బయటకు వెళ్లింది. వారు వెళ్లిన తర్వాత కొడుకుతో ఫోన్లో మాట్లాడారు. నాలుగు గంటలకు మరోసారి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో ఇంటికెళ్లి చూశారు. ఇంట్లో కన్పించకపోవడంతో శకుంతల సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంతకుముందు ఇలాగే వెళ్లి మూడు రోజుల తర్వాత తిరిగి వచ్చాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో ఎండీ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
-నవతెలంగాణ,కాప్రా

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైబర్ నేరాలపట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తు, నమోదు చేయాల్సిన సెక్షన్లు, విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ హౌస్ అధికారులు, ఆయా స్టేషన్ల సైబర్ నేరాల దర్యాప్తు సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ సేఫ్టీ ఎకోసిస్టమ్‌లో భాగంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ, క్లౌడ్ సెక్యూరిటీ, డేటా సెక్యూరిటీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ వంటి వాటి మీద అవగాహన కల్పించారు. మహిళలకు అంతర్జాలంలో ఎదురవుతున్న వివిధ రకాల వేదింపులు, సామాజిక మాధ్యమాలలో జరిగే మోసాల వంటి సున్నితమైన కేసుల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల డేటా చౌర్యం, లేదా ప్రజల వ్యక్తిగత, సున్నితమైన డేటా చౌర్యం వంటి కేసుల నమోదు సెక్షన్లు, వాటి విచారణ పద్ధతుల గురించి వివరించారు. స్వదేశీ, విదేశీ హ్యాకర్ల సైబర్ టెర్రరిజం ద్వారా దేశ అంతర్గత భద్రతకు ఎదురవుతున్న సవాళ్లు, దాన్ని ఎదుర్కోవాల్సిన పద్ధతులు, సైబర్ టెర్రరిజం వంటి నేరాలకు పాల్పడిన నేరస్తుల కేసుల విచారణలో అవలంబించాల్సిన విధివిధానాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. డీప్ ఫేక్ వీడియోలు, బ్యాంక్ లావాదేవీల మోసాలను త్వరిత గతిన విచారణ చేయడంలో పాటించాల్సిన విధానాలు, సోషల్ మీడియా సంబంధిత నేరాల విచారణలో పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్ జోషి మాట్లాడారు. సైబర్ నేరాల దర్యాప్తులో ఎంతో అభివృద్ధి చెందిన యూరప్ దేశాల పోలీసు వ్యవస్థ కంటే భారతదేశ పోలీసులు ఎక్కువ సమర్ధవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాలం ఆధారంగానే నేరాలు జరుగుతాయని, వివిధ దేశాల మధ్య జరిగే యుద్ధాలు కూడా సైబర్ దాడుల ద్వారానే జరుగుతాయని అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాల విచారణ వేగవంతం చేయడానికి ఉపయోగపడేలా త్వరలోనే సిబ్బందికి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తు అధికారులు ఆన్లైన్ మరియు ఆన్లైన్ విధానాల ద్వారా లినేషనల్ సైబర్ ఫోరెన్సిక్ లేబొరేటరీ సహాయం తీసుకోవచ్చని తెలిపారు. దేశ సైబర్ భద్రతను పెంచడానికి నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ ప్రకారం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు, దర్యాప్తు చేయడంలో లా ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలను బలోపేతం చేయడంలో 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' పోషిస్తున్న పాత్రను గుర్తు చేశారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో వివిధ రకాల అవసరాలకు ఎన్నో రకాల సాంకేతిక పరికరాలు ఉపయోగించడం జరుగుతోందని, వాటి వల్ల పలు రకాల మార్గాలలో జరిగే నేరాల వల్ల ఎంతో మంది బాధితులు నష్టపోతున్నారని కమిషనర్ తెలిపారు. డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల వివరాలను సురక్షితంగా ఉంచుకునేలా, సరైన సైబర్ సెక్యూరిటీ లేని ప్రదేశాల్లో అటువంటి కార్డులు వీలైనంత వరకు ఉపయోగించకుండా ప్రజలలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నా రు. యువత సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. అంతర్జాలంలో ఎటువంటి వేధింపులు ఎదురైనా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, అవసరమైన పక్షంలో పోలీసులు బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. సైబర్ క్రైమ్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1930 ను సంప్రదించడం ద్వారా సైబర్ నేరాల మీద ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ చంద్ర మోహన్, ఏసీపీలు వెంకటేశం, నరేందర్ గౌడ్, రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆశిష్ రెడ్డి, అడ్వకేట్ అశ్విన్ రెడ్డి, ఇతర అధికారులతోపాటు వివిధ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం

- మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్
- రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - జవహర్‌నగర్

ఇటీవల గ్యాస్ లీకై మరణించిన బాలుడి కుటుంబానికి అండగా ఉంటామని జవహర్‌నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ 21వ డివిజన్ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో నివాసం ఉంటున్న మల్లేష్,కవిత దంపతుల కుమారుడు బన్నీ (7) ఈ నెల రెండో తేదీన గ్యాస్ సిలిండర్ పేలి గాయాల పాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ చింతల ప్రేమల శ్రీనివాస్‌తో కలిసి మేయర్ శాంతి కోటేష్‌గౌడ్‌లు బన్నీ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులకు మేయర్ రూ.10వేలు, కార్పొరేటర్ రూ.5వేలు అందజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల భాస్కర్, అనంతలక్ష్మి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



- ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నాయని అధిక ఫీజు వసూళ్లకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఉప్పల్ డిపో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిన్న అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజు పేరిట లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య, నారాయణ, ఇతర విద్యా సంస్థలకు విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకే కళాశాల అనుమతితో పదుల సంఖ్యలో కళాశాలలు నడుపుతున్నా రని తెలిపారు. ఇంటర్ బోర్డు విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతూ తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన చేసిందన్నారు. పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై వేసిన తిరుపతి రావు కమిటీ నివేదికను బహిర్గతం చేయలేదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, ఆఫీస్ బేరర్లు అరవింద్, సాయి పాల్గొన్నారు.

ఉగాది పండుగ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్కృతి, సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



అనిరుధ్ (ఫైల్)

నవతెలంగాణ-కీసర

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా వృద్ధూరు గ్రామానికి చెందిన అనిరుధ్ (22) సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం ఉదయం కళాశాల నుంచి ఘట్కేసర్ మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ గ్రామంలోని శ్రీనివాసనగర్ కాలనీ ఉంటున్న హాస్టల్‌కు తన బుల్లెట్ వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో వేగంగా ఢీకొట్టడంతో అనిరుధ్ తలకు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమ్మితం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర సీఐ వెంకటయ్య తెలిపారు.

జవహర్‌నగర్‌లో మరో వ్యక్తి..

నవతెలంగాణ-జవహర్‌నగర్

గుర్తు తెలియని ఆటో ఢీ కొట్టి ఒక వ్యక్తి మరణించిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం గుత్తెముక్కుల గణేష్ చారి (57) వృత్తి రీత్యా కార్పెంటర్, అతడి భార్య గుత్తెముక్కుల ధన లక్ష్మీ (48) ప్రయివేట్ ఉద్యోగం చేస్తుంది. వీరిరువురూ పనులు ముగించుకొని చేతక్ బండి AP10S2483 మీద సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి తిరిగి వస్తుండగా జవహర్ నగర్‌లోని బీజేఆర్ నగర్ కాలనీ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోకి రాగానే, గుర్తు తెలియని గ్యాస్ సిలిండర్ల ఆటో ట్రాలీ చేతక్ బండిని ఢీ కొట్టింది.

దీంతో చేతక్ బండి మీదున్న గణేష్‌చారి అతడి భార్య ధనలక్ష్మీకి తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఈసీఐఎల్‌లోని శ్రీకరా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సలహా మేరకు నాచారంలోని ఈఎస్ఐ ఆస్పత్రికి తరలించారు. గణేష్ చారి చికిత్స పొందుతూ రాత్రి 9 గంటలకు మరణించారు. ధనలక్ష్మీ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ మేరకు మృతుడి కొడుకు గుత్తేముక్కల శేఖర్ చారి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని ఎలా చేర్చుకుంటారు'



నవతెలంగాణ-ఘట్కేసర్

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర జరిపి చెప్పుతో కొట్టిన వ్యక్తిని కాంగ్రెస్‌లో ఎలా చేర్చుకుంటారని చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌదరిగూడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూ కబ్జాలు, అవినీతిపరుడైన బైరు రాములును పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడం ద్వారా ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, గ్రామంలో ఓట్లు అడిగే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. చేరికల కమిటీలోని వేముల మహేష్‌గౌడ్, అబ్బసాని యాదగిరి యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు పార్టీ ప్రతిష్టను దిగజారేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనను, ఇతర నాయకులను సంప్రదించ`కుండా బైరు రాములు గౌడ్ దంపతులను చేర్చుకోవడం తగదన్నారు. వారు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బైరు రమాదేవి రాములు గౌడ్ దంపతులు తమపై అడ్డగోలు కేసులు పెట్టి వేధించారని వాపోయారు. కాంగ్రెస్ బీ ఫాంపై గెలిచిన ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లో చేరి నేడు అధికారం కోల్పోవడం తో తిరిగి కాంగ్రెస్‌లో చేరడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా చేరికల కమిటీ సభ్యులు మంచి, చెడులను ఆలోచించి భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నాగేష్‌గౌడ్, బోజిరెడ్డి, వినోద్ కుమార్, నర్సింగ్‌రావు, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఉన్నారు.

నర్సింగరావు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



- ప్రారంభించిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ గ్రామంలో ముచుకుంద ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చిలక గణేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టు పిట్టల నర్సింగరావు జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది చలివేద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. పిట్టల నర్సింగరావు తన చిన్ననాటి మిత్రుడని, పాత్రికేయుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని తెలిపారు. చిన్న వయస్సులో మరణించడం వారి కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సిద్ధార్థ ప్రకృతి ఆశ్రమం డాక్టర్ రాంచంద్రారావు సూచిస్తున్న నేచురల్ పద్ధతుల్లో ఆరోగ్యానికి మేలు చేసే ప్రకృతి సిద్ధమైన జ్యూస్ అందిస్తున్నారని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, జర్నలిస్ట్ పిట్టల శ్రీశైలం, జీవన్ రెడ్డి, పిట్టల వెంకటేష్, చిలుక గణేష్, గోపాల్ రెడ్డి, శివ, రమేష్ ముదిరాజ్, నరసింహ చారి, శంకర్ తదితరులున్నారు.

మేడ్చల్ మున్సిపల్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి మున్సిపల్ ప్రజలకు సోమవారం క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది అంటే తెలుగు వారికి నూతన సంవత్సర ప్రారంభోత్సవ పండగని, తెలుగుదనం ఉట్టిపడే పండగని పేర్కొన్నారు. పురాణాల్లో ఉగాది గురించి విశిష్టంగా చెప్పబడి ఉందని, ఉగాది రోజే బ్రహ్మ సమస్త సృష్టిని ప్రారంభించారని తెలిపారు. ఉగాది పచ్చడిలో అన్ని రకాల షడ్రుచులు ఉన్నట్టే జీవితంలో కూడా కష్ట సుఖాలు ఉంటాయని తెలిపారు. ఈ క్రోధినామ సంవత్సరం పట్టణ ప్రజలకు శాంతి, సుఖ సంతోషాలు కలిగించాలని, ప్రజలు అనుకున్న పనులన్నీ సజావుగా సాగి, లక్ష్యాలను సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు.

విజయానికి నెట్‌వర్కింగ్ కీలకం

- డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విజయానికి నెట్‌వర్కింగ్ కీలకం అని డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఛాంబర్స్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ 43వ జనరల్ బాడీ మీటింగ్‌కు గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. విజయాన్ని సాధించడంలో నెట్‌వర్కింగ్ ప్రాముఖ్యతను ఎత్తి చూపారు. అబిడ్స్‌లోని రాయల్ టన్ హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ అగర్వాల్ ఛాంబర్ సభ్యులతో వ్యాపారాల్లో విజయాన్ని సాధించడానికి తెలివైన మార్గాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ బాలకష్ణ హాజరై నియమాలు, నిబంధనలకు కట్టుబడి వ్యాపారాలను ఇబ్బంది లేని పద్ధతిలో నిర్వహించడంపై మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఘిసులాల్ జైన్ గౌరవ అతిథులకు, ఛాంబర్ సభ్యులకు స్వాగతం పలికారు. ప్రతిభావంతులైన కళాకారులతో మనోహరమైన ప్రదర్శనతో ఈవెంట్ ప్రారంభమైంది, హాజరైన వారందరి నుంచి ప్రశంసలను పొందింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ సామల, పర్వతారోహకురాలు జాహ్నవి కూడా సభను ఉద్దేశించి ప్రసంగించారు. వేడుకలో, ఛాంబర్ అధ్యక్షుడు వారి విలువైన సహకారానికి సీనియర్ సభ్యులు, సంస్థ కమిటీ సభ్యులు, కళాకారులను గుర్తించి, సత్కరించారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన బ్లాక్ నెంబర్ 4లో నివసించే పి.సాయినాథ్ (26) అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, జానీ, ఫారూఖ్, ఖలీమ్, దుర్గేష్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పవిత్ర పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవడానికి ఈద్గాల వద్ద పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మికులతో సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. సుభాష్ నగర్ ఈద్గ పరిసరాలను ఊడ్చి, చెత్తాచెదారాలను, వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, ముస్లిం నాయకులు, కాలని వాసులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకనంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూ... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేని కలిసి శుభకార్యాలకు ఆహ్వానించగా, మరికొందరూ అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయవల సిందిగా అధికారులకు ఆదేశించారు. నియోజ కవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నారు.

వాకిటి రామ్ రెడ్డికి సాహిత్య పురస్కారం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి రంగారెడ్డినగర్ కు చెందిన అభినవ కవి,మానస టూల్ టెక్ అధినేత, ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డికి అరుదైన పురస్కారం లభించింది. భువన భారతీ, జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గడ్డం నరసింహ్మా రెడ్డి అధ్యక్షతన, జిరసం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య నిర్వహణలో క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలోని సోమా రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీ మూర్తి జిరసం వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత నానీల రూపకర్త ముఖ్య అతిథి డాక్టర్ ఆచార్య యన్. గోపి హజరయ్యారు. అంబేద్కర్ యూనివర్సిటీ పిఆర్‌ఓ పెసరు వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా మెమొంటో అందించి, శాలువతో వాకిటి రామిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపి మాట్లా డుతూ సాహిత్య, సామాజిక సేవలో కవి వాకిటి రామ్ రెడ్డి గొప్పగా రాణించారని భవిష్యత్తులో మరన్ని అవా ర్డులు అందుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెటల్ అసోసియేటెడ్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి, సోమా సీతారాములు ప్రముఖ వైద్యులు కస్తూరి లక్ష్మి నారాయణ, కొలుపుల అమరెందర్, పెసరు లింగారెడ్డి రెబ్బ మల్లికార్జున్, కవయిత్రిలు జయశ్రీ, గడ్డం సులోచన, కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా సాహితీ వేత్తలు, కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు వాకిటి రామ్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

'ఉగాది'అందరింటా భోగభాగ్యాలు వెల్లివిరియాలి

- దంపన బోయిన శ్రీనివాస్,
  జంట నగరాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు. (వై.ఎఫ్.సి.ఏ.)



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఈ క్రోధి నామ సంవత్సరం ఉగాది.. ప్రజలందరింటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని జంట నగరాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు (వై.ఎఫ్.సి.ఎ.) దంపన బోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉగాది పండుగ పురస్కరించుకుని నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. తెలుగువారి మొదటి తెలుగు సంవత్సరాది పండుగ ఉగాది.. (ఉ) అంటే నక్షత్రం (గా) అంటే గమనం. (ది) దైనందిన జీవితం..ఆ పండగే "ఉగాది"... చైత్ర శుద్ధ పాడ్యమినాడు బ్రహ్మదేవుడు విశ్వాన్ని సృష్టించాడని పురాణాలు చెబుతున్నాయి.

మరో కథనం ప్రకారం.. సోమకారుడు బ్రహ్మ దగ్గర నుండి వేదాలను దొంగలించాడని అప్పుడు విష్ణుమూర్తి మత్స్యావతారమున వెళ్లి సోమకారున్ని వాదించి వేదాల ను తీసుకొచ్చి బ్రహ్మ దేవుడికి అప్పగించాడని ఆ రోజునే 'ఉగాది'గా జరుపుకుంటామని పురాణాలు చెబుతున్నా యి... ఉగాది రోజు నుంచి తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుంది కాబట్టి తెలుగు వారి మొదటి పండుగ ఇల్లు, వాకిలి, శుభ్రపరచుకోవడం తలంటి స్నానాలు, కొత్త బట్టలు ధరించడం జరుగుతుంది. ఈ రోజున కొత్త పనులు ప్రారంభిస్తారు.

'ఉగాది'కి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి...

వసంత రుతు ఆగమనం ప్రారంభమైన రోజు ఈ రోజున షడ్రుచులు కలిపిన పచ్చడిని తయారు చేసి సేవిస్తారు...షడ్రుచులు కల ఈ పచ్చడిని తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే రుచులు గల బెల్లం చింతపండు,ఉప్పు, కారం,వేప పువ్వు, మామిడికాయలు తగిన మోతాదులో మన రుచికి తగినట్టుగా కలిపి తయారుచేస్తారు. అలాగే తెలుగు వారు ఉగాది పండుగ నాడు పంచాంగ శ్రవణం జరుపు ట ఆచారంగా వస్తుంది. పంచాంగ శ్రవణంలో ఆ సంవత్సరంలో మన స్థితిగతులను ముందే తెలుసు కోవచ్చు. ఆ సంవత్సరంలో మనం తీసుకునే నిర్ణయాల ను జాగ్రత్తగా ఆలోచించి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా సాయంకాలం కవులు ఒకచోట చేరి కవిసమ్మేళనం నిర్వహిస్తారు. ఇందులో కవితలు, పద్యాలు పాడుకోవడం జరుగుతుంది. క్రోధి నామ ఉగాది సందర్భంగా అందరికీ నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు... మీ దంపనబోయిన శ్రీనివాస్.

నారాయణ పాఠశాలలో 'ఉగాది' సంబరాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్,మాణిక్య నగర్ లోని నారాయణ పాఠశాల(చింతల్ బ్రాంచ్) లో "ఉగాది" పర్వదినం సందర్భంగా సోమవారం(క్రోధి నామ)సంవత్సర వేడుకలు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల, విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాల కేపీహెచ్‌బీ జోన్ ఏజీఎం. వైజయంతి, ఆర్ అండ్ డి.హెడ్.శ్రీలక్ష్మిలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదా యాలు ప్రతిబింబంగా తెలుగు ప్రజలు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగల్లో 'ఉగాది' ఒకటి అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వారి మనోభావాలకు అనుగుణంగా విద్యతో పాటు, క్రీడలు, సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి పండగ విశిష్టత తెలియజేయడంతో పాటు ఆయా పండగల వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తున్నామ న్నారు. ఉగాది వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం, చిలక జోస్యం వంటి విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్లు పార్వతి, సోనియాలు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆ దిశగా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నా మన్నారు. చింతల్ బ్రాంచ్ ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి పాఠశాల కోఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ.. విద్యార్థులందరికీ విద్య ఆయు రారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రాప్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన సమస్యలు కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఎలా తెలుస్తాయి

- ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరిం చుకొని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధ్యక్షతన సోమ వారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132-జీడిమెట్ల డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావే శానికి ఎంపీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, వారి భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయితే.. ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి కుర్చీ కోసం రాజకీయాలు చేసే పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు అని అన్నారు. ఇలాంటి పార్టీలను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ వ్యాపారాలు చేసుకుని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవని, పార్టీలకతీతంగా గత 25 ఏండ్లుగా సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎంపీగా ఉంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ది రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నగేష్ తదితరులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఓటు వేయడం బాధ్యతగా భావించాలి

- ఓటర్లను చైతన్య పరచడమే స్వీప్ ప్రధాన లక్ష్యం
- జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటు వేయడం భాధ్యతగా భావించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం సాయంత్రం మక్కా మజీద్‌లో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. వంద శాతం ఓటింగ్ అయ్యేలా ఓటర్లను చైతన్య పరచడమే స్వీప్ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా హైదరాబాద్ జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నామన్నారు. మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు గల ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు వేయాలని కోరారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిదీ చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మక్కా మసీద్ ఆవరణలో మూడు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, కొత్తగా ఓటరు నమోదుకు ఫారం -6, ఇల్లు మార్చినట్లైతే ఫారం -8 తీసుకుని అక్కడికక్కడే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మే,13 పోలింగ్ రోజున ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి ఓటు వేసి, ఓటింగ్ శాతం పెరిగేలా సహకరించాలని కోరారు. ఎలాంటి సంకోచాలు, అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. గతంలో కంటే ఎక్కువ ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఓటింగ్ పెరగక పోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు వాటిని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం జాయింట్ సీఈవో సర్ఫరాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కావాలన్నారు. ఓటర్ జాబితాలో ప్రతి ఒక్కరు తమ పేరు చెక్ చేసుకోవాలని, ఏప్రిల్ 15 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో ఓటర్ టర్న్ అవుట్ పెంచే దిశగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు డీఈఓ సహకారంతో చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఐ ఓట్ ఫర్ షుఉర్ అన్న నినాదం గల ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తయారు, అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ వెంకట్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారులు అరుణకుమారి, యుగెందర్ రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్, డిప్యూటీ కమిషనర్. సరిత కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, ఆర్పీల తదితరులు పాల్గొన్నారు.

హత్యకు ప్రతీకారంగా కత్తులతో పొడిచి హత్య



నవతెలంగాణ-దుండిగల్

యువకులు ముఖ్యంగా సోషల్ మీడియా, డ్రగ్స్‌కు బానిసలై తమకు తాము హీరోలుగా ఊహించుకుంటూ గ్యాంగ్ లూగా మారి ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకుంటూ హత్యలు వరకు దారి తీస్తున్న సంఘటనలు వివిధ ప్రాంతాలలో చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని నెలల క్రితం జరిగిన హత్యకు ప్రతీకారంగా ప్రత్యర్థి వర్గాలు హత్యకు హత్య అనే చందంగా దారి తీసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గత ఐదు నెలల క్రితం ఎస్ఆర్ నగర్ దాసరి బస్తీకి చెందిన తరుణ్ రాయ్ అనే రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. ఆ హత్యలో నిందితుడిగా ఉన్న తేజస్ అలియాస్ సిద్దు, రెండు నెలల క్రితమే జైలు నుంచి విడుదలయ్యాడు. తేజస్ ప్రాణ భయంతో ఎస్ఆర్ నగర్‌ను వదిలి అమ్మతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ చెరువు సమీపంలోని ఒక అపార్ట్ మెంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఈ క్రమంలో అక్కడ రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో తేజస్‌కు తెలిసిన ఒక వ్యక్తి అపార్ట్‌మెంట్‌కు వెళ్లి నెమ్మదిగా మాట్లాడుకుంటూ ఇద్దరు కిందకు వచ్చి దగ్గరలో ఉన్న ప్రగతి నగర్ బతుకమ్మ కుంట ఆవరణ వద్దకు వచ్చి కలిసి మద్యం సేవించారు. అప్పుడు నలుగురు వ్యక్తులు పాల్గొని వెంటనే తేజస్‌పై చాకుతో 11 కత్తిపోట్లతో దాడి చేసి.. ఇంకా మరణించాడా లేదా అని బండరాయితో తలమీద మోదినట్టు చేసి, ఆపై తామే చేసినట్లు రక్తంతో కూడిన చేతులతో డ్యాన్సులు చేస్తూ అట్టి వీడియో సోషల్ మీడియలో పోస్ట్ చేసి వైరల్ అయ్యే విధంగా చేసినట్లు గుర్తించారు. సంఘటన స్థలానికి డాగ్, క్లూస్ టీం రంగంలోకి దిగి ఆధారాలు చేపట్టారు. నిందితులు పరారీలో ఉండగా... మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసు అధికారులు మాట్లాడుతూ పాతకక్షల కారణంగానే హత్య జరిగినట్లు కనబడుతుందన్నారు. ఇంకా కేసు పరిశోధనలు చేయవలసి ఉందని నిందితులను త్వరలో పట్టుకొని చర్యలు తీసుకోనున్నట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు.

గొట్టిముక్కల పద్మారావును కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన పట్నం మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి , సోమవారం ఉదయం, సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కల పద్మారావుని, వివేకానంద నగంలోని ఆయన నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కుల పద్మారావు సానుకూలంగా స్పందించి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్, మేకల మైఖేల్, మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న ముస్లింల కోసం, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని డివిజన్, ఎల్లమ్మబండ ఈద్గా మైదానంలో, కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆదివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు గడ్డం ఆర్యన్ రెడ్డి, అల్లుడు రాజేష్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సిద్దార్థ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో, ముప్పై రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించి, ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరుపుతారని అన్నారు. ముస్లిం సోదరుల కోసం అనిల్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో డివిజన్ పరిధిలోని ముస్లిం

'ఆరోగ్య సమాజం' మాస పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

'ఆరోగ్య సమాజం' అనే మాసపత్రికను తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి ఆవిష్కరించి మాట్లాడారు. ఆరోగ్య సమాజం అనే మాస పత్రికను సంపాదకుడు అన్వర్ ఎంతో శాస్త్రీయంగా రూపు దిద్దారనీ, ఈ పత్రికలో వైద్య ఆరోగ్యశాఖలోని వివరాలను కూర్చడం అభినందనీయ మన్నారు. సమకాలిన పరిస్థితుల్లో వచ్చే వ్యాధులు, వాటి వివరాలను ఈ పత్రికలో పొందుపర్చడం గొప్ప విషయమన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది చేస్తున్న అపురూపమైన ఘటనలను కూడా పొందుపర్చడం అన్వర్ తీసుకున్న విషయం గొప్పదని పేర్కొన్నారు. ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల ప్రభుత్వ ఉత్తర్వులను కూడా మాస పత్రికలో ప్రచురించి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు చేయూతనియాలని పేర్కొన్నారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసపత్రికను రాష్ట్రంలోని వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది అందరూ ఆదరించాలనీ, క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది ఈ పత్రికలోని వివరాలను సామాన్య ప్రజానీకానికి చేరవేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదకుడు అన్వర్, ఎడిటర్ కర్ణాకర్, హైదరాబాద్ జిల్లా డీఐఓ డాక్టర్ శ్రీకళ, ఎస్‌బీహెచ్‌ఓలు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, మాస్ మీడియా అధికారులు నాగరాజు, మంజుల, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ నీటి బొట్టును పొదుపు చేద్దాం



- సామాజిక కార్యకర్త , పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జలమే జీవం..జలం లేకపోతే జీవం లేదు. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ అన్నారు. నీటి పరిరక్షణ అవసరాన్ని భావి పౌరులైన విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా నార్త్ సిటీ స్కూల్‌లో నీటి సంరక్షణ అవగాహన పై విద్యార్థులకు వివరించారు. వేసవికాలంలో నీటి కొరత ఉండకూడదు, హైదరాబాదు మరో బెంగుళూరు కాకూడదు అనే సదుద్దేశంతో నీటి పొదుపు పై అవగాహన కల్పిస్తూ...నీటి సంరక్షణ పై విద్యార్థులచే ప్రతిజ్ఞ ప్రమాణం చేయించామన్నారు. వేసవి సెలవుల్లో తన పిల్లలను జలాశయకు గాని, కాలువ గట్టుకు కాని చెరువుల వద్దకు పంపము జాగ్రత్తగా చేసుకుంటామని తల్లిదండ్రులుచే కుడా ప్రమాణం చేయించారు. రాబోవు తరాలకు నీటి కొరత ఉండ కూడదు... నీటి ని ఎలా ఉపయోగించాలో తెలుపుతూ బట్టలు ఉతికిన నీరును బాత్ రూమ్‌లో...అంట్లు తోమిన నీటిని చెట్లకు వాడాలి అని పేర్కొన్నారు. సూరారంలోని నార్త్ సిటీ స్కూల్ విద్యార్థులచే వర్షపు నీటిని పొదుపు ఎలా చేయాలనే విధంగా విద్యార్థులకు విషయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దీనిని విద్యార్థులంతా అవగాహన చేసుకున్న తదుపరి భవిష్యత్తులో నీటిని వృధా చేయమని ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం గాజులరామారం డివిజన్, గాజుల రామారంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కూనను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అనంతరం కూనను పలు సంక్షేమ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు, మాజీ ఎమ్మెల్యేను కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావ్, మాజీ కౌన్సిలర్లు బొబ్బ రంగా రావ్, ఈ.వి.సాగర్ రావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



రంజాన్ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ నగర్ షరీఫ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, టీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ నాయకులు విజయ్ కుమార్, ఖదీర్‌భాయ్, సర్దార్, జాకార్, అన్వార్, జాహిద్, తదితరులు పాల్గొన్నారు.

నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ లోని నవీన్ యాదవ్ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే అహజారుద్దీన్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నవీన్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, వెంకట యాదవ్, అజా రుద్దీన్ కుమారుడు అసదుద్దీన్, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస యాదవ్, ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

ఐపీఎల్ టిక్కెట్లు ఆటగాళ్లకా ? లేక ఆత్మీయులు..బంధుమిత్రులకా ?

- మ్యాచ్‌లు వీక్షించేందుకు నోచుకోని క్లబ్ ఆటగాళ్ళు దర్యాప్తు చేయాలంటున్న క్రీడాకారులు
- క్లబ్‌లలో ఆడుతున్న వారికి ఇవ్వాలంటున్న క్రీడాకారులు





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయనికి రెండు ప్రతిష్టాత్మకంగా అయిన క్రికెట్ క్లబ్‌లు ఉన్న సంగతి తెలిసిందే. దానిలో ఒకటి ఉస్మానియా యూనివర్సిటీ క్రికెట్ క్లబ్, రెండవది నిజాం కాలేజ్ క్రికెట్ క్లబ్ .వీటి ద్వారా ఎంతో క్రికెట్ క్రీడాకారులు దేశానికి రాష్ట్రానికి గతంలో ప్రాతినిధ్యం వహించారు. అలాంటి ప్రతిష్టాత్మకం అయిన ఈ రెండు క్లబ్స్ ఉత్సవ విగ్రహాలుగా మారాయి అనాటనికి ఉదాహరణయే ఈ క్లబ్స్‌లో ఆడుతున్న క్రికెటర్లకు టిక్కెట్లు ఇవ్వక పోవడం.

ఐపీఎల్ మ్యాచ్ తిలకించే భాగ్యం నోచుకోని క్లబ్ క్రీడాకారులు

క్రికెట్ క్రీడాకారులల్లో క్రీడా నైపుణ్యాలను పెంచడానికి, వారిలో కాన్ఫిడెన్షియల్ లెవల్స్ పెంపొందించడానికి, కిక్కిరిసిపో తు న్న ప్రేక్షకులను మధ్య ఒత్తిడిని తట్టుకోని ఎలా ఆడాలి, ఇలా అనేక అంశాలపై స్వీయ అనుభవాల కోసం క్లబ్స్ తరుపున ఆడు తున్న క్రికెటర్లకు హైదరాబాద్ క్రికెట్ అసిసోయేషన్ (హెచ్‌సీఏ) వారు, నిజం కాలేజ్ క్రికెట్ క్లబ్ కు, ఓయూ క్రికెట్ క్లబ్ జట్లలకు ఒకొక్క క్లబ్‌కు 12 కాంప్లిమెంటరి టిక్కెట్స్ చొప్పున రెండు క్లబ్స్ కు వేరు వేరుగా ఇస్తున్నారు. దానిలో క్రీడాకారులకు సాధారణ టిక్కెట్స్ , క్లబ్ అధ్యక్షుడు, సెకరేటరి, కోచ్ లకు వీఐపీ టికేట్స్ ఇస్తారు. ఇది ఇటు క్రీడాకారులకు ఈ ఐపీఎల్ మ్యాచ్‌లు స్వయంగా తిలకించి ఎంతో అనుభవంతో పాటుగా లోటుపాట్లు ఉంటే సవరించు కుంటు, తమ ఇష్టమైన ఆటగాళ్ళ నుండి కాస్త మెళుకువలు నేర్చు కుంటు ముందుకు పోతారు. ఈ ఐపీఎల్ వీరికి గోప్ప వేదికగా నిలుస్తాయి.ఇలాటిక్కెట్లతో ఐపీఎల్ తిలకించాల్సిన ఓయూ, నిజాం క్రికెట్ క్లబ్స్ క్రీడాకారులు గత కొన్ని సంవత్సరాలుగా క్రీడా కారులు, ఇటు కోచ్ లను టిక్కెట్స్ అందని ద్రాక్ష మారాయని సమాచారం. ఒక క్లబ్ కెప్టెన్‌ను , మరొక క్లబ్ కోచ్ ను ఈ విషయంలో అరా తీయగా మాకు టిక్కెట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఓయూ క్లబ్ సెకరేటరి ప్రొ.వి.సత్యనారాయణ వివ రణ కోరగా అసలు మా జట్టు చాలా రోజులు ఆడటం లేదని , మాకు టికెట్ల ఇవ్వడం లేదని అంటూ వివరణ ఇచ్చేందుకు కాస్త తడబడుతు నిరాకరించారు. వాస్తవానికి ఓయూ క్రికెట్ క్లబ్ , నిజం క్రికెట్ క్లబ్స్ కు వచ్చే టికెట్లు యూనివర్సిటీ కి సంబంధించిన పెద్దకు ఇస్తున్నట్లు సమాచారం. వీరు కూడా అయిష్టంగానే ఓయూ పెద్దకు టికెట్స్ ఉన్న ఫ్యాకింగ్ కవర్స్ ఇస్తున్నారు. ఇక పెద్ద వద్దకు పోయిన టిక్కెట్స్ ఒక్క క్రీడాకారునికి కానీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొపెసర్స్ , కనీసం పీడి లకు కూడా ఇవ్వడం లేదని సదరు టిక్కెట్స్ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తను అనుకున్న వారికి, అయిన వారికి టికెట్స్ ఇస్తున్నారు అని సమాచారం ఓయూ జోరు అందుకుంది. సుమారు గత రెండు మూడు ఐపీఎల్ సీజన్స్ నుండి టికెట్స్ అన్ని అయిన కను సన్నల్లోనే పంపిణీ జరుగుతుంది తప్ప అర్హులైన, అసలైన క్లబ్ ఆటగాళ్లకు ఇవ్వడం లేదని తెలిసింది. ఈ టిక్కెట్స్ పంపిణీ విషయంలో దర్యాప్తు చేయాలని అర్హులైన వారికే టికెట్స్ ఇవ్వాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ఆలయాలల్లో అన్నదానాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



అమావాస్యను పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీదేవినల్ల పోచమ్మ ఆలయం చిన్న తోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో సోమవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావు నరేందర్, శ్రీకాంత్, నర్సింహా. జహంగీర్, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నివేదిత



అమావాస్యను పరిష్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నేత దివంగత ఎమ్మెల్యే సోదరి నివేదిత రసూల్‌పు రాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్‌తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత భక్తులకు స్వయంగా భోజనాలను వడ్డించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధన్ రాజ్, కుమా ర్, శ్యాం రెడ్డి, నర్సింహ, అజ్జు, ఆంజనేయులు, చంద్రకాంత్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గణేష్



అమాస పరిష్కరించుకొని సోమవారం నల్ల పోచమ్మ దేవాలయంలో కాంగ్రెస్ కంటోన్మెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి రంగ రవీంద్ర గుప్తారేపాల వెంకటేశ్వర్లు నిర్వాకులు జాజుల రాజు తదితరులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లిలో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్



మోండా డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మారే డ్పల్లి డబుల్ బెడ్‌రూమ్ ప్రాంగణంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజెపి ఉంటేనే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈసారి ఓటర్లు అందరూ మళ్ళీ మోదీని అధికారంలో తెచ్చేందుకు బీజెపికి ఓట్లు వేయాలని కొంతం దీపిక నరేష్ అధ్యక్షతన ఆయన కోరారు. ఈ సీనియర్ నాయ కులు మోహన్‌సింగ్ ,శంకర్, సత్యనారాయణ, పిట్ల నాగేష్ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షుడు వీరవర్ధన్, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, పిట్ల శ్రీనివాస్ రాజగోపాల్, రఘు, సాయి సంజయ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంతోష్, వీరయ్య, మహిళ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రమణి పద్మ విశాలిని , స్థానికులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి సమస్యలను ఈటల రాజేందర్‌కి విన్నవించుకున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బంజారాహిల్స్



12వ తరగతి పూర్తి చేయాలనుకుంది. 2013 జనవరిలో బోర్డు పరీక్షలకు రెండు నెలల సమయం కూడా లేదు. తన తండ్రి సహాయంతో ట్యూషన్‌కు వెళ్లడం ప్రారంభించింది. పరీక్షల్లో మంచి మార్కులతో పాసైంది. సైన్స్ చదవటం కష్టమని భావించి కామర్స్‌కు మారింది. బెంగళూరు వంటి నగరంలో వైకల్యంతో కాలేజీకి వెళ్లడం కష్టం కాబట్టి, పుదుచ్చేరిలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి (బీబీఏ) డిగ్రీని పూర్తి చేసింది. అక్కడితో ఆగలేదు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ)నూ అభ్యసించింది. బ్యాంక్‌లో సేల్స్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరింది. అక్కడ సరైన గౌరవం దక్కలేదు. ఐటీ కంపెనీలో ఉద్యోగంలో చేరింది. డెస్క్ ఉద్యోగం.. ఒత్తిడి ఎక్కువైంది. ఉదయం తొమ్మిది నుంచి ఆరు వరకు ఆఫీసు పని, ఆ తర్వాత రాత్రి 9:30 గంటలకు మీటింగులు.. ఒక్కోసారి అర్ధరాత్రి అయ్యేది. కాలు మీద ఒత్తిడి కారణంగా ఇన్ఫెక్షన్ ఎక్కువైంది. ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. 2023 ఫిబ్రవరిలో ఉద్యోగం మానేయాలని నిర్ణయించుకుంది. ఆహారం పట్ల తనకున్న అభిరుచితో సొంతంగా ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకుంది.



'డ్యాన్సే నా జీవితమనుకున్నాను. రోడ్డు ప్రమాదం తర్వాత డాన్స్ చేయలేనన్న బాధ నన్ను చాలా కుంగదీసింది. ఎక్కువ కష్టపడాలి కాబట్టి సైన్స్ కూడా చదవలేనని అర్థమైంది. నిరాశకు గురయ్యాను. నా జీవితంలో అన్నీ కోల్పోయాను... మానసికంగా కుంగిపోయాను. చచ్చిపోవాలనుకున్నాను. ఆత్మహత్యకూ ప్రయత్నించాను' అంటుంది వీణ.

బెంగళూరులో తమిళ రుచి

బెంగుళూరులో అందుబాటులో లేని వాటిపై దృష్టి పెట్టింది. సాంప్రదాయకంగా మటన్ ఖీమాతో తయారుచేసే 'కరి దోస' తమిళనాడులోని మధురైలో ఫేమస్ వంటకం. అక్కడ దోసపైన ఆమ్లెట్, మటన్ కర్రీతో వెరైటీగా వేస్తారు. ఆమె 2023లో బెంగుళూరులోని జేపీ నగర్‌లో ఓ దోసె స్టాల్‌ని ప్రారంభించింది. దానికి 'కరి దోస' అని పేరు పెట్టింది. దీనికి ముందు వెరైటీ దోసెల రుచులను స్వయంగా చేస్తూ.. దాదాపు రెండు నెలలు పలు ప్రయోగాలు చేసింది. ఆమె ఉదయం 4:30 గంటలకు తన రోజును ప్రారంభిస్తుంది. స్టాల్ ఉదయం 7:30 నుంచి 11:30 వరకు తెరిచి ఉంటుంది. సాదా దోస ధర రూ.10, మటన్ కరి దోస ధర రూ. 150. సాదా దోసెతో మొదలైతే.. మటన్ కరి దోస, చికెన్ కరి దోస, రొయ్యల కరి దోస... ఇలా వివిధ దోస రకాలను రుచి చూసేందుకు స్థానికులు స్టాల్ ముందు ఓపికగా క్యూ కడతారు. వివిధ ప్రాంతాల నుండీ వస్తున్నారు. ఆమె ఫుడ్ స్టాల్ ముందు ఇప్పుడు ఉదయం పూట భారీ క్యూలే ఉంటాయి. చిరునవ్వుతో అందిస్తున్న ఆ దోసె తిని.. నిండైన కడుపుతో వెళతారు.



"కష్టాలు శాశ్వతం కాదు.. అవి ఎలాంటివైనా తట్టుకొని నిలబడాలి. వాటిని అధిగమించడానికి మార్గాలను కనుక్కోవాలి. మనకన్నా అధ్వాన్న పరిస్థితుల్లో వున్న వారిని ఒకసారి పరిశీలించండి.. వాళ్లే మీ స్టార్‌లు... పోరాటం చేయకుండా మనం ఏమీ సాధించలేం. జీవితమంటే అడ్డంకులను అధిగమించడమే" అంటున్న వీణకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

సొంతకాళ్లపై నిలబడాలనే

ఫుడ్ స్టాల్ అంటే.. శారీరక శ్రమే కాదు, ఎక్కువ సమయం నిలబడే ఉండాలి. స్టాల్ పెట్టటానికి ముందు కుటుంబసభ్యులు ఇష్టపడలేదు. కాలు లేకపోయినా.. సొంతకాళ్లపై నిలబడాలని దృఢ నిశ్చయమే ఆమెను నిలబెట్టింది. 'నేను ఏదైనా సాధించాలనుకున్నాను. నా సొంత బ్రాండ్‌ను సృష్టించాలనుకున్నాను. నా పరిమితులను అధిగమించాలి. రోజూ ఎనిమిది గంటలపైనే డెస్క్ జాబ్ చేయగలిగిన నేను.. నాలుగు గంటలు ఎందుకు నిలబడలేను?' అనుకుంది. చివరికి తన కుటుంబాన్ని ఒప్పించగలిగింది వీణ. షాపింగ్, వంట, వడ్డన అన్ని పనులు ఆమే స్వయంగా చేసుకుంటుంది. వృత్తిరీత్యా ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన ఆమె భర్త ప్రతిరోజూ బండిని సెటప్ చేయడంలో ఆమెకు సహాయం చేస్తున్నాడు. రోజుకు నాలుగు గంటలకు పైగా నిలబడటం వల్ల ఆమె కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నది. కానీ చేసే పనిలో సంతృప్తి, సంతోషం వీణను ముందడుగు వేయిస్తుంది. ఏసీ ఆఫీసులో ఉద్యోగం నుండి.. వీణ ఇప్పుడు బెంగళూరు వీధిలో.. విపరీతమైన పోటీతో కూడిన స్ట్రీట్ ఫుడ్ మార్కెట్‌లో ఎంతో ఉత్సాహంగా, విజయవంతంగా పనిచేస్తున్నది.

- కె లలిత

షడ్రుచుల సమ్మేళనం ఉగాది

తెలుగు వారి కొత్త సంవత్సరం 'ఉగాది'. ఈ పండుగ రోజు తినే పచ్చడికి ఎంతో ప్రత్యేకత ఉంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఉగాది పచ్చడి తింటే ఎంతో ఆరోగ్యం. తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు కలిపి ఉగాది పచ్చడిని చేస్తారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఈ షడ్రుచులు కలిపిన ఉగాది పచ్చడి తినాలని పెద్దలు చెబుతూ ఉంటారు. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఈ పచ్చడి ఇస్తుందంటారు. ఈ పచ్చడి తయారీ చూద్దాం...



అవసరమై పదార్థాలు: మామిడికాయ (ఓ మాదిరి పరిమాణం కలది)- 1
వేప పువ్వు- 1/2 కప్పు
సన్నగా తరిగిన కొబ్బరి ముక్కలు- 1/2 కప్పు
కొత్త చింతపండు- 100 గ్రాములు
కొత్త బెల్లం- 100 గ్రాములు
పచ్చిమిరపకాయలు- 2
అరటిపండ్లు - 2
ఉప్పు - సరిపడినంత
మిరియాల పొడి - కొద్దిగా

తయారీ విధానం: ముందుగా వేపపువ్వును కాడల నుంచి వేరు చేసి పెట్టుకోవాలి. చింతపండులో కొద్దిగా నీళ్లు పోసి నానబెట్టి పది నిమిషాల తర్వాత దాని గుజ్జును వేరుచేయాలి. మామిడికాయను, పచ్చిమిరపకాయలు, కొబ్బరిని సన్నగా తరగాలి. అరటి పండ్లను కూడా సన్నగా తరిగి పెట్టుకోవాలి. బెల్లాన్ని కూడా తురిమి పెట్టుకొని దాన్ని చింతపండు గుజ్జులో కలపాలి. ఈ మిశ్రమంలో మామిడికాయ ముక్కలు, తరిగిన కొబ్బరి, పచ్చిమిరపకాయ ముక్కలను వేసి చివరిగా ఒక అర స్పూను ఉప్పు, మిరియాలపొడి వేసి కలుపుకోవాలి. అంతే షడ్రుచుల ఉగాది పచ్చడి సిద్ధమైపోయినట్టే.

ఇట్ల చేద్దాం

ఒక కప్పు నీళ్ళల్లో గుప్పెడు తులసి ఆకులు, కొద్దిగా మిరియాల పొడి వేసి బాగా మరిగించి అందులో కొద్దిగా తేనె లేదా పంచదార కలిపి వేడిగా త్రాగితే జలుబు, దగ్గు తగ్గుతాయి.

'జైల్ కా జవాబ్ ఓట్ సే'

(మొదటిపేజీ తరువాయి)

జవాబ్ ఓట్ సే" ప్రచారా న్ని ప్రారంభించింది. 'ఆప్' పోటీచేస్తున్న నాలుగు లోక్‌సభ స్థానాల్లోనూ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తారని 'ఆప్' నేతలు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ మాట్లాడుతూ, కేజ్రీవాల్‌ను ఎన్నికలకు దూరంగా ఉంచాలనే ఆలోచనతోనే జైలుకు పంపిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. కేజ్రీవాల్ తన యావజ్జీవితం ప్రజల కోసమే పోరాడుతున్నారని తెలిపారు. ఢిల్లీ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి అందరికీ ఉత్తమ విద్య, ఆరోగ్యం, విద్యుత్, నీరు అందించేందుకు ఎంతో తపన పడుతున్నారని అన్నారు.

కేజ్రీవాల్ పీఏ, ఆప్ ఎమ్మెల్యేలను విచారించిన ఈడీ



ఢిల్లీ మద్యం స్కాంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు కొనసాగుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పీఏ వైభవ్ కుమార్, ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌ను సోమవారం విచారించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల కింద కుమార్ వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. గతంలో కూడా వీరిద్దరినీ ఈడీ ప్రశ్నించింది. దుర్గేష్ పాఠక్ సోమవారం ఉదయం ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకుని ఈడీ ముందు హాజరయ్యారు. 2022 సెప్టెంబర్‌లో ఆప్ నేత విజయ్ నాయర్ ఇంటిపై ఈడీ దాడులు నిర్వహించినప్పుడు దుర్గేష్ పాఠక్ అక్కడే ఉన్నారు. అప్పుడు పాఠక్ ఫోన్‌ను ఈడీ స్వాధీనం చేసుకుంది.

కేజ్రీవాల్ పిటీషన్‌పై నేడు తీర్పు

మనీలాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై ఢిల్లీ హైకోర్టు మంగళవారం తీర్పును వెల్లడించనుంది. మధ్యాహ్నం 2:30 గంటలకు జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ తీర్పును ప్రకటించనున్నారు. ఈ వివరాలను ఢిల్లీ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించారు. ఢిల్లీ మద్యం విధానం స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని ఛాలెంజ్ చేస్తూ కేజ్రీవాల్ ఈ పిటీషన్ వేశారు. అలాగే తనను ఇడి కస్టడీలో ఉంచడాన్ని కూడా కేజ్రీవాల్ ప్రశ్నించారు. అలాగే లోక్‌సభ ఎన్నికల సమయంలో తనను అరెస్టు చేయడాన్ని కూడా కేజ్రీవాల్ ప్రశ్నించారు. రాజ్యాంగం పేర్కొన్న స్వేచ్ఛాయుత, నిష్పాక్షితమైన ఎన్నికల నిర్వహణకు ఇది విఘాతం కలిగిస్తుందని కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రస్తుతం కేజ్రీవాల్ తీహార్ జైల్లో ఇడి కస్టడీలో ఉన్నారు.

ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేస్తే జైలులో ఎంత మంది ఉంటారో ఊహించండి

సుప్రీ యూట్యూబ్‌లో వ్యక్తుల వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై అవమానకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై 2021లో అరెస్టయిన యూట్యూబర్‌కు బెయిల్‌ను రద్దు చేసే ఉత్తర్వును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. "ఎన్నికలకు ముందు, మేము యూట్యూబ్‌లో ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరినీ కటకటాల వెనక్కి నెట్టడం ప్రారంభిస్తే, ఎంతమందికి జైలు శిక్ష పడుతుందో ఊహించండి" అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. సీఎంపై ఆరోపణలు చేయటంపై తన బెయిల్‌ను రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ దురైమురుగన్ సత్తాయి దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన ముకుల్ రోహత్గీ గతంలో సత్తాయ్‌పై దాఖలైన రెండు ఎఫ్ఐఆర్‌లను ఎత్తి చూపారు.నిరసన ప్రదర్శనకు అనుమతి నిరాకరించిన తర్వాత సత్తాయ్, నామ్ తమిళర్ కట్చి పార్టీకి చెందిన ఇతర సభ్యులు కోవిడ్ నిబంధనలను ఉల్లంఘించి సమావేశమయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో, సత్తాయి అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడనీ, ఫిర్యాదుదారు(డీఎంకే సభ్యుడు) ఆ ప్రసంగాన్ని చూశారన్నారు. మరోకరు ఒక యూట్యూబ్ ఛానెల్‌లో చూశారని వివరించారు.అయితే సత్తాయ్ తన స్వేచ్ఛను దుర్వినియోగం చేయలేదని కోర్టు పేర్కొన్నది. "ఈ కోర్టు అంతకుముందు మధ్యంతర బెయిల్‌ను కొనసాగించింది. అతను రెండున్నర సంవత్సరాలుగా బెయిల్‌పై ఉన్నాడు. బెయిల్‌ను రద్దు చేయడానికి మాకు ఆధారాలు లేవు. అందువల్ల మేము బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తాము.

వస్త్రపరిశ్రమ సంక్షోభాన్ని గట్టెక్కించాలి

- చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- పవర్‌లూమ్ కార్మికుల పోరాటానికి సంఘీభావం : కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్‌లో తీర్మానం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వస్త్రపరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ, కొత్త ఆర్డర్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిరిసిల్ల నేత కార్మికుల పోరాటానికి సంఘీభావంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ అధ్యక్షతన నిర్వహించారు. సిరిసిల్లలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న తడుక శ్రీనివాస్, సిరిపురం లక్ష్మీనారాయణ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పలు డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడారు. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమను బతికించాలని కోరుతూ నేతన్నలు 48 రోజుల నుంచి పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరిగాదన్నారు. అక్కడ పరిశ్రమ సంక్షోభంలోకి కూరుకుపోవడానికి కేంద్రంలోని బీజేపీ అనుసరి స్తున్న విధానాలు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డర్ల బిల్లులు విడుదల చేయకపోవడం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే కారణమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.485.89 కోట్ల బకాయిలను చెల్లించాలనీ, గతంలో మాదిరిగానే యూనిట్‌కు రెండు రూపాయల సబ్సిడీ ఇవ్వాలని కోరారు. నేతన్న బీమా, త్రిఫ్ట్ ఫండ్, యారన్ సబ్సిడీ పథకాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత, టెక్స్‌టైల్ బోర్డులను పునరుద్ధరించాలనీ, బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ హౌస్ కం వర్క్‌షెడ్, వర్కర్ టూ ఓనర్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ..పవర్‌లూమ్, చేనేత కార్మికులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా రెండేండ్లకోసారి కూలిరేట్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సహకార రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలొచ్చినా రైతులు, నేత కార్మికుల ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లశుద్ధి తప్ప నేతన్నల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే చిత్తశుద్ధి పాలకులకు లేదని విమర్శించారు. పవర్‌లూమ్ పరిశ్రమను దెబ్బతీసేలా కేంద్రం తీసుకున్న నిర్ణయాలపై ఏమాత్రం మాట్లాడని బండి సంజయ్‌కి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు మాట్లాడుతూ.. 30 వేల మంది కార్మికులు రోడ్డునపడ్డా, ఇద్దరు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కార్మికులను అణిచివేయాలని చూస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ..ధనికులు ఎక్కువగా వినియోగించే వజ్రాలు, బంగారం ఆభరణాలపై మూడుశాతం, విమాన ప్రయాణికులపై ఐదు శాతం జీఎస్టీ విధించి వస్త్రపరిశ్రమపై మాత్రం 12 శాతం విధించడం దారుణమన్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుంటే మేము ఏం చేయాలంటూ మంత్రులు మాట్లాడటం, అర్థంలేని వాదనలు చేయడం సరిగాదని హితవు పలికారు. నేత కార్మికుల పక్షాన జరిగే ఐక్యపోరాటాలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్ మాట్లాడుతూ..సిరిసిల్ల నేత కార్మికుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రౌండ్‌టేబుల్‌లో వృత్తిదారుల సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎమ్‌వీ రమణ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు, టీఎస్‌టీయూసీ అధ్యక్షులు ఎంకే.బోస్, పాశికంటి లక్ష్మీనరసయ్య (తెలంగాణ చేనేత కార్మిక సంఘం-ఏఐటీయూసీ), వనం శాంతికుమార్ (తెలంగాణ చేనేత కార్మిక సంఘం, సీఐటీయూ), యాటల సోమన్న (ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్), అడిగోపుల సత్యనారాయణ (ఆప్కో మాజీ డైరెక్టర్), ఉ. రామ్‌చందర్, ఉడుత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాల్లేకుండా మాట్లాడతారా ?

- రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలి : కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆధారాల్లేకుండా మాట్లాడినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని బీఆర్ఎస్ కోరింది. ఈ అంశంలో ఎన్నికల నియామావళిని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన రాహుల్ గాంధీని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ లేఖ రాసింది. తుక్కుగూడ సభలో తమ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పైన చేసిన వ్యాఖ్యల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

ఎన్నికల నియమావళి ప్రకారం ఇతర పార్టీల విధానాల పైన మాత్రమే మాట్లాడాలి గానీ, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా, అడ్డగోలుగా మాట్లాడకూడదంటూ స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని గుర్తు చేసింది.

కరువు నిధులడిగితే కదలరేం?

(మొదటిపేజీ తరువాయి)

మధ్య వివాదం వుండరాదు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు రావడాన్ని మేం చూస్తున్నాం." అని పేర్కొంది. కనివినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదలు, తుపాను వంటి రెండు ప్రకృతి విపత్తులను ఎదుర్కొనడానికి అవసరమైన దాదాపు రూ.38వేల కోట్ల నిధుల జారీ విషయంలో కేంద్రం, తమ పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఇటీవలనే తమిళనాడు ప్రభుత్వం కేంద్రంపై ఫిర్యాదు చేసింది. అలాగే కేరళ కూడా తమ రుణ పరిమితుల వ్యవహారంలో ఏకపక్షంగా జోక్యం చేసుకుంటోందం టూ కేంద్రంపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేరళను ఆర్థిక ఎమర్జన్సీలోకి నెట్టివేస్తోందంటూ విమర్శించింది. తీవ్ర కరువుకాటకాలను ఎదుర్కొంటున్న తమకు జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిధి (ఎన్‌డీఆర్ఎఫ్) నుంచి రూ.18,171.44 కోట్లు మంజూరు చేయాలంటూ ఆరు మాసాల క్రితం కేంద్రాన్ని కోరామని, కానీ కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేదని కర్నాటక తన పిటిషన్‌లో పేర్కొంది. రాష్ట్రంలో పంటల నష్టం రూ.35,162.05కోట్లుగా అంచనా వేసినట్లు తెలిపింది. కర్నాటక తరపు వాదనలు వినిపిస్తున్న డి.ఎల్.చందన మాట్లాడుతూ, 2023 ఖరీఫ్ సీజనులో 236 తాలుకాలకు గానూ 223 తాలుకాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించినట్లు తెలిపారు. గత జూన్‌లో మైనస్ 56శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. గత 122 సంవత్సరాల్లో రాష్ట్రానికి సంబంధించి ఇది మూడవ అత్యంత తక్కువ వర్షపాతమని చెప్పారు. వివిధ పద్దుల కింద మూడు కరువు సాయం మెమోరాండాలు అందచేసామని చెప్పారు. కానీ కేంద్రం నుంచి స్పందన లేదన్నారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయకుండా కేంద్రం నిరాకరించడమన్నది రాజ్యాంగంలో 14, 21 అధికరణల కింద కర్ణాటక ప్రజలకు కల్పించబడిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుఉందని కర్నాటక తన పిటిషన్‌లో పేర్కొంది. ఇరు పక్షాల వాదోపవాదాలు విన్న అనంతరం రెండు వారాల్లోగా సమాధానం చెప్పాల్సిందిగా కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

ఈసీ విశేషాధికారాలతో ఐటి అధికారులను ఆదేశించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తయ్యేవరకు అభ్యంతరకరమైన ఈ ఆదేశాలను నిలుపుచేయాల్సిందిగా ఐటీ అధికారులను ఆదేశించాల్సిందిగా ఆయన కోరారు. రాజ్యాంగంలోని 324 అధికరణ కింద ఎన్నికల కమిషన్‌కు కల్పించిన అధికారాలను ఇందుకోసం ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. కేంద్ర సంస్థ చర్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువస్తూ ఇటీవల కాలంలో లేఖ రాయడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు.

పార్టీ జిల్లా కమిటీ అకౌంట్‌కు ఐటి నోటీసులు జారీ చేయడం పూర్తిగా అక్రమమని, ఖండించదగ్గదని ఏచూరి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ అన్ని శాఖల ఖాతాలతోపాటూ ఈ శాఖ ఖాతా వివరాలను కూడా ఇప్పటికే చట్టానికి అనుగుణంగా ఐటీ శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అందజేశామని, అవి వారి వెబ్‌సైట్‌ల్లో కనిపిస్తున్నాయని కూడా చెప్పారు. ఏడాది కాలంగా వీటిపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని చెప్పారు. పైగా పన్నుల చట్టాలకు అనుగుణంగా వ్యవహరిస్తుందన్న రికార్డు సీపీఐ(ఎం)కు వుందంటూ గతంలో అనేకసార్లు ఐటీ అథారిటీ ప్రశంసించిన విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవడం సందర్భోచితమని ఏచూరి గుర్తు చేశారు. ఎన్నికల కమిషన్‌కు గతంలో అందచేసిన వివరాలే ఇవని అన్నారు. పైగా, ఏ చట్ట ప్రకారమైన నిబంధనల ప్రకారం అవసరం లేకపోయినప్పటికీ ప్రజా జీవితంలో నిజాయితీకి నిదర్శనంగా వుండేందుకు సీపీఐ(ఎం) ఈ వివరాలను తన వెబ్‌సైట్‌లో పెడుతోందని చెప్పారు. కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే ఎన్నికల ప్రక్రియప్రారంభం కాగానే ఈ చర్య తీసుకుందన్నది వాస్తవమని ఏచూరి తన లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల క్రమం పూర్తయ్యేవరకు ఏ బ్యాంక్ ఖాతాల స్తంభన అంశాల గురించి మాట్లాడబోమని ఇంతకుముందే, మరో పన్ను చెల్లింపునకు సంబంధించిన విషయంలో ఐటీ అథారిటీ సుప్రీంకోర్టుకు తెలియజేసిందని చెప్పారు. ఇటువంటి ఆక్షేపణీయమైన చర్య చేపట్టడానికి ముందుగా అమోదం కోసం ఈసీని ఐటీ అథారిటీ సంప్రదించిందా లేదా అన్నది తమకు తెలియదని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల నిబంధనావళి కూడా అమల్లోకి వచ్చేసినందున, ఐటి అథారిటీ తీసుకున్న ఈ చర్య స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించాలన్న లక్ష్యాన్ని, అన్ని పార్టీలకు గల సమాన అవకాశాలను ఉల్లంఘించినట్లవుతుందని పేర్కొన్నారు. త్రిస్సూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బీజేపీ పోటీ చేయడం కేవలం యాధృచ్ఛికమేనా? అని ఆయన ఆ లేఖలో ప్రశ్నించారు. అందువల్ల, ఎన్నికల కమిషన్‌కు గల విశేషాధికారాలను ఉపయోగించుకుని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఐటి నోటీసుల చర్యలను నిలుపుచేస్తూ ఐటీ అధికారులను ఆదేశించాల్సిందిగా ఏచూరి ఆ లేఖలో కోరారు.

94 మంది జల సమాధి

మొజాంబిక్ సముద్రంలోపడవ మునకతో విషాదం



మొజాంబిక్ (ఆఫ్రికా) : కలరా భయంతో ప్రధాన భూభాగాన్ని వీడేందుకు పడవలో బయల్దేరిన 94 మంది ఆ పడవ సముద్రంలో మునిగిపోవడంతో మరణించిన విషాద ఘటన ఆఫ్రికాలోని మొజాంబిక్‌లో జరిగింది. మరో 26 మంది గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. మొజాంబిక్ ఉత్తర తీర ప్రాంత సుముద్రంలో మత్స్యకార పడవ మునిగిపోవటంతో ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాద సమయంలో పడవలో 130 మంది ఉన్నారని చెప్పారు. అధిక సంఖ్యలో ప్రయాణికులను పడవలో ఎక్కించుకోవడంతో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో 94 మంది ప్రాణాలు కోల్పోయారని నంపులా ప్రావిన్స్‌కు సంబంధించిన స్టేట్ సెక్రటరీ జైమ్ నెటో వెల్లడించారు. బాధితుల్లో చాలా మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. సహాయక సిబ్బంది ఐదుగురిని ప్రాణాలతో రక్షించారని, మిగతా వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో అత్యంత పేదదేశాల్లో ఒకటైన మొజాంబిక్‌లో అక్టోబర్ నుంచి దాదాపు 15,000 కలరా కేసులు నమోదయ్యాయి. 32 మరణాలు సంభవించాయి. ఎక్కువగా నంపులా ప్రావిన్స్ ప్రభావితమైంది. పడవ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఉగాది పచ్చడి మాధుర్యం జీవితానుభవాల మాధుర్యాన్ని, వైవిధ్యాన్ని సూచిస్తుంది. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆత్మీయులతో గడిపిన అమూల్యమైన క్షణాలను ఆస్వాదిద్దాం. ఉగాది శుభాకాంక్షలు!

మెరుగైన పాలనే లక్ష్యం

జవహర్ నగర్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్

2006 నుండి 2011 ఎంపీటీసీగా
2019 నుండి కార్పొరేటర్ గా కొనసాగుతున్నారు.
2024 మార్చి 18న జవహర్ నగర్ కార్పొరేషన్ రెండవ మేయర్‌గా ప్రమాణ స్వీకారం.



జవహర్‌నగర్ నూతన మేయర్‌పై ప్రత్యేక కథనం

నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా నూతన మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ముందుకు కదులుతున్నారు. మున్సిపల్ సమస్యలన్నిటిని తీరుస్తానని ముఖ్యంగా ఈ ఎండాకాలంలో మంచినీటి సౌకర్యం కల్పిస్తానని, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాలు మొదలైన మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తానని వారు చెబుతున్నారు. ఉగాది పండుగ సందర్భంగా మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ప్రత్యేకంగా నవతెలంగాణతో మాట్లాడారు. ముందుగా జవహర్ నగర్ ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తన భర్త కోటేశ్ గౌడ్ ప్రోద్బలంతోనే రాజకీయాలలో రాణిస్తున్నాన్నారు. ప్రజాస్వామ్యానికి లోబడే పనిచేస్తానని, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్లందరిని కలుపుకొని అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో జవహర్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రజలకు హామీ ఇచ్చారు.



వ్యక్తిగత జీవితం...

జవహర్ నగర్ మేయర్ శాంతి స్వస్థలం ఏపీలోని గుంటూరు జిల్లా బాపట్ల మండలం ముత్తాయ పాలెం గ్రామం. పమ్మిడిబోయిన నాగేశ్వరరావు నాగేంద్రమ్మ దంపతుల ఆమె 5వ సంతానం. శాంతి ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుండగా ఆమె తల్లిదండ్రులు గుంటూరు జిల్లా కొల్లిపొర మండలం దావులూరు పాలెం గ్రామానికి చెందిన దొంతగాని సాంబయ్య గౌడ్ వెంకటేశ్వరమ్మ దంపతుల మొదటి సంతానం కోటేష్ గౌడ్‌కు 2000 సంవత్సరంలో ఆమెను ఇచ్చి వివాహం జరిపించారు. అయితే దొంతగాని సాంబయ్య గౌడ్ వెంకటేశ్వరమ్మ దంపతులు 1993వ సంవత్సరంలోనే గుంటూరు జిల్లా నుంచి తెలంగాణలోని జవహర్‌నగర్‌కు వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. అప్పటినుండి ఇప్పటివరకు టిఫిన్ సెంటర్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. కోటేశ్ గౌడ్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్‌గా పనిచేసేవాడు. కోటేశ్ గౌడ్, శాంతి దంపతుల సంతానంగా ఇద్దరు కుమార్తెలు ఉమాదేవి, వాసంతి ఉన్నారు. వారి వివాహం కూడా జరిపించారు.

రాజకీయ అరంగేట్రం...

బీసీ సామజిక వర్గం, గౌడ కులానికి చెందిన దొంతగాని కోటేష్ గౌడ్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న సమయంలో ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడు. కోటేష్ గౌడ్‌తో పాటు ఆయన భార్య శాంతి కూడా పలు కార్యక్రమాలలో పాల్గొనేవారు. అప్పటి జవహర్ నగర్ గ్రామ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్ గౌడ్ వీరిని గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించారు.





ఎంపీటీసీగా...

తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 2006 సంవత్సరంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ తన రాజకీయ గురువైన కారింగుల శంకర్ గౌడ్ సహకారంతో అప్పటి హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ అండదండలతో బాలాజీ నగర్ -2 ఎంపీటీసీగా సమీప అభ్యర్థి శ్రీరాములుపై ఘన విజయం సాధించారు. అప్పటి ఉమ్మడి శామీర్‌పేట మండలంలో 24 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగగా అందరికంటే అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికకు మన్నెం శేఖర్ బాబు, జోజయ్య చౌదరి, పార్టీ నాయకులు, ప్రజలు సహకరించారు. 2006 నుంచి 2011 వరకు ఎంపీటీసీ పదవిలో కొనసాగారు. ఆ సమయంలో పలు కాలనీలలో సీసీ రోడ్లు, డ్రయినేజీలు కనీస వసతులు కల్పించారు.

కార్పొరేటర్‌గా...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా 2019 డిసెంబర్‌లో జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో అప్పటి మంత్రి చామకూర మల్లారెడ్డి అండదండలతో 18వ డివిజన్ గబ్బిలాల పేట కార్పొరేటర్‌గా తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొత్తకొండ ఇందిరశంకర్‌పై ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికకు తురుగొండ రామన్న, కరాటే రాజు, నాగభూషణం, గుండె గిరి, పార్టీ కార్యకర్తలు, సహకరించారు. 2020 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కార్పొరేటర్ పదవిలో కొనసాగుతున్నారు. గబ్బిలాల పేట ప్రధాన రహదారితో పాటు కాలనీలలో సీసీ రోడ్లను, డ్రయినేజ్ లైన్‌లు వేయించారు. ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో బోర్లు వేయించారు. డంపింగ్ యార్డ్, బాలవికాస లాంటి సంస్థలతో మాట్లాడి మంచినీటి శుద్ధికరణ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు.





మేయర్‌గా....

ఇక జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌గా ఉన్న మేకల కావ్య పై నాలుగు సంవత్సరాల తర్వాత తెలంగాణ మున్సిపల్ ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో 20 మంది కార్పొరేటర్లతో క్యాంప్ రాజకీయాలు చేసి ఎట్టకేలకు 2024 మార్చి 18న జవహర్‌నగర్ మేయర్‌గా దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ప్రమాణస్వీకారం చేసి, పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జవహర్ నగర్ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. జవహర్ నగర్ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆమె చెబుతున్నారు. మేయర్ పదవి ఎన్నిక ప్రక్రియలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర జంగయ్య యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు సహకరించారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్టు చెప్పారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల(ళ)లో.. ఉగాది




శోభాకృత్ నామ సంవత్సరానికి శుభం పలికిన
క్రోధి నామ సంవత్సరానికి ఎన్నికళలో..
పాత జీవితాల్లోకి కొత్త సందళ్ళే ఎన్నికలు
రాజకీయులకు ఎన్నోకళలు నేర్పిన ఈ ఎన్నికలు
సామాన్యుడికి అవి పగటికలలు
ఐదేండ్లకు అభయమన్న హస్తం
రిక్త హస్తం చూపించకుంటే చాలు
షడ్రుచులనే ఆరు గ్యారంటీలు
చేదును మిగల్చకుంటే మేలు
ఆకాశాన్నంటిన ధరలు..ఆకలికేకలు..
నిరుద్యోగ నిస్పృహలు..
కుల,మత బేధ కొట్లాటలతో
కూనరిల్లుతున్న జీవితాలకు
పంచాంగశ్రవణం కాదు.. పంచేంద్రీయాలకు పదును పెట్టి
కనికట్టు రాజకీయులకు కళ్ళెం వేసి ఎన్నికలను యువత శాసించాలి
కలలో కన్న కళలను భావితరానికి అందించాలి

- భాగ్య









Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

వాహన పరిశ్రమపై హెచ్చూ వడ్డీ రేట్ల ఒత్తిడి

- చిన్న కార్లపై మరింత ప్రతికూలత
- ఎఫ్ఎడిఎ ఆందోళన



న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వరుసగా 14 మాసాల నుంచి వడ్డీ రేట్లను తగ్గించకపోవడంతో వాహన పరిశ్రమపై ఒత్తిడి నెలకొందని ఆ రంగం డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. అన్ని వాహనాల రిటైల్ అమ్మకాలపై ప్రభావం పడుతోందని.. ముఖ్యంగా చిన్న, ప్రవేశ స్థాయి వాహన కొనుగోలుపై హెచ్చు వడ్డీ రేట్లు ఒత్తిడిని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 42 లక్షల ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు జరిగాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) సోమవారం వెల్లడించింది. రేపోరేటు యథాతథంగా కొనసాగింపునతో ప్రాథమిక స్థాయి వాహనాలపై ఒత్తిడి ఎక్కువగా ఉందని తెలిపింది.

ఎఫ్ఎడిఎ రిపోర్ట్ ప్రకారం.. 2023-24లో ద్విచక్ర వాహన అమ్మకాలు ఇప్పటికీ కోవిడ్ ముందు స్థాయి కంటే వెనుకబడి ఉన్నాయి. చిన్న కార్ల విభాగం అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల నమోదవుతోంది. కొన్ని సంవత్సరాల క్రితంతో పోల్చితే 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ మారుతి సుజుకీ ఛైర్మన్ ఆర్‌సి భార్గవ ఎప్పటిలాగే ఆశాజనకంగా ఉన్నారు. ఎంట్రీ లెవల్‌లో కస్టమర్ల ఆదాయం పెరగడంతో 2026 నాటికి చిన్న కార్లకు మరింత డిమాండ్ పెరగొచ్చని భార్గవా పేర్కొన్నారు.

అధిక ద్రవ్యోల్బణానికి తోడు విత్త రేట్లలోనూ ఉపశమనం లేకపోవడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఎఫ్ఎడిఎ పేర్కొంది. రాబోయే ఎన్నికలతో పాటు, ఈ సవాళ్లు పరిశ్రమను ప్రభావితం చేస్తాయని విశ్లేషించింది. అన్ని విభాగాలలో వాహనాల అమ్మకాలపై ఒత్తిడి ఉండొచ్చు. ప్రస్తుతం 2024-25లో ఆశావాదం, సవాళ్ల మిశ్రమం మధ్య ఆటో పరిశ్రమ వృద్ధి స్థిరంగా ఉండొచ్చని ఎఫ్ఎడిఎ ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా అంచనా వేశారు. ప్రభుత్వ వ్యయంతో పాటు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, మంచి రుతుపవనాలు ఈ సంవత్సరం డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నామన్నారు. ఉగాది పండగ సందర్భంగా ఏప్రిల్‌లో అమ్మకాలు ఆశాజనకంగా ఉండొచ్చన్నారు. ఎన్నికల ప్రకటన తర్వాత వాణిజ్య వాహనాల కొనుగోళ్లలో తాత్కాలిక తగ్గుదల కనబడిందన్నారు.

అమ్మకానికి 75 లక్షల మంది బోట్ యూజర్ల డేటా

న్యూఢిల్లీ : ఆడియో, యాక్సెసరీస్ బ్రాండ్ బోట్ యూజర్ల వ్యక్తిగత సమాచారం లీక్ అయ్యింది. దాదాపు 75 లక్షల మంది బోట్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని డార్క్ వెబ్‌లో అమ్మకానికి పెట్టడం ఆందోళన కలిగించే అంశం. డేటా ఉల్లంఘనతో బాధిత కస్టమర్లు ఆర్థిక మోసాలకు, ఫిషింగ్ స్కామ్స్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. వినియోగదారుల పేర్లు, చిరునామా, కాంటాక్ట్ నెంబర్లు, ఇమెయిల్ ఐడిలు, కస్టమర్ ఐడిల వంటి కీలక వివరాలు డార్క్ వెబ్‌పై హ్యాకర్లు అమ్మకానికి పెట్టారు. షాపిఫైజీయువై అనే హ్యాకర్ ఈ దుశ్చర్యకు తెగబడినట్టు భావిస్తున్నారు. డేటా ఉల్లంఘనలపై కంపెనీల నుంచి సమాచారం రాబట్టడంలో భారత్ ఇంకా వెనుకబడి ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

త్వరలో సామ్‌సంగ్ నుంచి ఎఐ టివి

గుర్‌గావ్ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ భారత్‌లో ఏప్రిల్ 17న నూతన శ్రేణీ ఎఐ టివిలను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. జనరిలో గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లలో ఎఐని పరిచయం చేయగా.. గృహోపకరణాల కోసం బెస్పోక్ ఎఐ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. సామ్‌సంగ్ నియో క్యూఎల్ఇడి సిరీస్, నియో క్యూఎల్ఇడి 4కె సిరిస్‌లో ఈ ఏడాది నుంచి ఎఐ పవర్డ్‌గా ఉంటాయని పేర్కొంది.

షార్ప్ ఇండియా చైర్మన్‌గా సుజయ్ కరంపురి



హైదరాబాద్ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ షార్ప్ తన ఇండియా బిజినెస్ ఛైర్మన్‌గా సుజయ్ కరంపురిని నియమించింది. ఆయన డిస్‌ప్లే వ్యాపారానికి నాయకత్వం వహిస్తారని పేర్కొంది. దేశంలో షార్ప్ బ్రాండ్ ఉనికిని మెరుగుపరుస్తారని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. టి వర్క్స్ సిఇఒగా, తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఎండిగా పని చేసిన అనుభవం కరంపురికి ఉంది.

అదానీ టోటల్ ఎనర్జీస్‌తో ఎంజి మోటార్ ఒప్పందం


న్యూఢిల్లీ : ఇవి పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అదానీ టోటల్ ఎనర్జీస్ ఇ-మొబిలిటీ లిమిటెడ్ (ఎటిఇఎల్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఎంజి డీలర్‌షిప్‌లలో ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. విలువ ఆధారిత సేవల కోసం ఛార్జింగ్ సొల్యూషన్‌లను అభివృద్ధి చేయడానికి ఉమ్మడి సహకారం మద్దతు చేయనుందని తెలిపింది.

కార్పొరేట్ కనెక్షన్స్ నూతన చాప్టర్ ఏర్పాటు

ప్రారంభించిన జయేష్ రంజన్

హైదరాబాద్ : గ్లోబల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్, కార్పొరేట్ కనెక్షన్స్ తన కార్యకలాపాలను విస్తరించింది. హైదరాబాద్‌లో చాప్టర్ 7ను తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెర్మినస్ గ్రూప్ సిఎండి ఎస్‌పి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎస్ శరద్ మహిశ్వరి, మాస్టర్ ఫ్రాంచైజ్ కెవిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్‌కి హైదరాబాద్‌లో ఇప్పటికే రెండు చాప్టర్లు ఉండగా.. ఇది మూడోది. కొత్త చాప్టర్‌లో 21 మంది వ్యక్తులు, వ్యాపార యజమానులు ప్రారంభ సభ్యత్వాన్ని కలిగి ఉన్నారని శరద్ మహిశ్వరి పేర్కొన్నారు. ఒక్కో అధ్యాయానికి 25 మంది సభ్యత్వాన్ని పరిమితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ.. "తెలంగాణ ప్రగతిశీల రాష్ట్రమన్నారు. కానీ మన పురోగతి కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యింది. పెద్ద కంపెనీలు బాగా రాణిస్తుండగా ఎంఎస్ఎంఇలు ఇబ్బందులు పడుతున్నాయి. కొన్ని మూతపడుతున్నాయి. పట్టణ నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతుండగా, గ్రామీణ ప్రాంతాలు స్తబ్దుగా ఉన్నాయి. తద్వారా రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేయాల్సిన అవసరం ఉంది." అని అన్నారు.

అపోలో మైక్రో సిస్టమ్స్ ఎస్‌బీఐ రూ.252 కోట్ల రుణం



హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)తో రూ.252.5 కోట్ల టర్మ్ లోన్ కోసం ఒప్పందం కుదర్చుకున్నట్లు అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ తెలిపింది. హైదరాబాద్ హార్డ్‌వేర్ పార్క్‌లో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఫర్ ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్ కోసం రూ.110 కోట్ల టర్మ్ లోన్‌ను వాడనున్నట్లు పేర్కొంది. మరో రూ.142 కోట్లతో రుణాల పునరుద్దరణ చెల్లింపులు చేయనున్నట్లు తెలిపింది.

సర్వేశ్వర్ ఫుడ్స్ చేతికి సింగపూర్ గ్రీన్ పాయింట్

న్యూఢిల్లీ : ఆహారోత్పత్తుల సంస్థ సర్వేశ్వర్ ఫుడ్స్ సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న గ్రీన్ పాయింట్ ప్రయివేటు లిమిటెడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఇకపై గ్రీన్ పాయింట్ తమ పూర్తి యాజమాన్యం కిందకి వస్తుందని పేర్కొంది. 2023 మార్చి 31 నాటికి గ్రీన్ పాయింట్ టర్నోవర్ 31,39,471 అమెరికన్ డాలర్లుగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు నాణ్యమైన బియ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సర్వేశ్వర్ ఫుడ్స్ పేర్కొంది.

యూట్యూబ్ ఛానెల్స్ బ్లాక్‌పై డీయూజే ఆగ్రహం

- ఐటీ చట్టం దుర్వినియోగమవుతున్నదని ఆరోపణ
- మోడీ సర్కారు తీరుపై ఖండన



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు డిజిటల్ హిందీ న్యూస్ ఛానెల్ 'బోల్తా హిందుస్థాన్' యూట్యూబ్ ఛానెల్ తొలగించబడింది. ఈ ఛానెల్ 2015 నుంచి ప్రసారమవుతున్నది. న్యూస్ ఛానెల్ ఎడిటర్ సమర్ రాజ్ ఈ అంశంపై స్పందించారు. యూట్యూబ్ ఛానెల్‌ను బ్లాక్ చేయటానికి ఎలాంటి కారణాన్ని కూడా తమకు అందించలేదని చెప్పారు. ఈ విధంగా సోషల్ మీడియా ఛానెల్స్‌ను బ్లాక్ చేయటంపై ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డీయూజే) ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ప్రభుత్వ తీరును ఖండించింది. సోషల్ మీడియా, ఖాతాలను మూసివేయటానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2021 దుర్వినియోగం పెరిగిపోతున్నదని ఆందోళనను వ్యక్తం చేసింది.

దీనిని మీడియా బెదిరింపుగా అభివర్ణించింది. బ్లాక్ అయిన ఇతర ఛానెళ్లతో పాటు ప్రస్తుత ఛానెల్‌ను కూడా వెంటనే పునరుద్ధరించాలని డీయూజే డిమాండ్ చేసింది. "సోషల్ మీడియా ఛానెల్‌లు, హ్యాండిల్ షట్‌డౌన్‌లు తరచుగా జరుగుతున్నాయని మేము గమనించాము. ఈ ఏడాది ఫిబ్రవరి 27న 'ఆర్టికల్19-ఇండియా' ఫేస్‌బుక్ ఖాతా పరిమితం చేయబడింది.

గతేడాది నవంబర్ 27న యూట్యూబ్ మీడియా స్టార్ వరల్డ్ ఛానెల్ ఆకస్మికంగా రద్దైంది. అయితే నిరసనల తర్వాత దాన్ని పునరుద్ధరించారు. గతేడాది ఆగస్టులో గ్రామీణ భారత్‌పై నివేదికలు అందించే వార్తా వెబ్‌సైట్ 'గావ్ సవేరా' సోషల్ మీడియా హ్యాండిల్‌లు ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనల మేరకు బ్లాక్ చేయబడ్డాయి. జర్నలిస్ట్ మన్‌దీప్ పునియా తన ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాలను బ్లాక్ చేసే చర్య బహుశా రైతుల ఆందోళనపై తన విస్తృతమైన కవరేజీని ఆపివేసినట్టు చెప్పారు. అలాగే, 'ది కాశ్మీర్ వాలా' వెబ్‌సైట్, సోషల్ మీడియా ఖాతాలు గతేడాది ఆగస్టులో భారత్‌లో నిలిపివేయబడ్డాయి"అని డీయూజే ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఐటీ రూల్స్, 2021.. పౌరులు, సంస్థల ప్రాథమిక భావ వ్యక్తీకరణ హక్కును ఉల్లంఘిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని వివరించింది.

గూగుల్(దీని ఆధీనంలోనే యూట్యూబ్ ఉంటుంది) కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఛానెల్‌ని తీసివేస్తున్నట్టు బోల్తా హిందుస్థాన్‌కు తెలియజేయటం గమనార్హం. అయితే ఇందుకు ఎలాంటి కారణాలనూ అందించలేదు. "ప్రజాస్వామ్యంలో పారదర్శకత ప్రధానమైనది. బోల్తా హిందుస్థాన్‌పై చర్య తీసుకోవడానికి మంత్రిత్వ శాఖ, గూగుల్ వెంటనే ఆధారాలను అందించాలి.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి లేదా సంస్థకు పూర్తి కారణాలను అందించాలి అనేది చట్టంలో ప్రాథమిక సూత్రం" అని డీయూజే వివరించింది. రెండు నెలల క్రితం బోల్తా హిందుస్తాన్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా కూడా ఏకపక్షంగా తొలగించబడిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఐటీ చట్టంలోని నిబంధనలతో కేంద్ర బెదిరింపులకు పాల్పడుతున్నదని ఆరోపించింది.

జర్నలిస్టులకు వ్యతిరేకంగా.. అధికార బీజేపీ నాయకుడు, సీనియర్ న్యాయవాది గౌరవ్ భాటియా ఈనెల 5న ఢిల్లీ హైకోర్టులో 'ఆర్టికల్-19'కి చెందిన యూట్యూబర్ నవీన్ కుమార్, నీలుపై పరువు నష్టం దావా వేసిన సందర్భాన్ని డీయూజే ఉదహరించింది.

గడిచిన ఆనవాళ్లు దిశానిర్దేశం చేస్తాయి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

నవతెలంగాణ-కల్చరల్



చరిత్రను వాస్తవిక దృష్టితో చూడాలి.. గగిచిన ఆనవాళ్ల వర్తమానంలో దిశా నిర్దేశం చేస్తాయని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. బ్రిటిష్ వారు మనకు ఇచ్చిపోయిన బానిస చరిత్రనే ఇప్పటి వరకు బోధించారన్నారు. చరిత్రను ఎవరి దృక్పథంలో వారు వ్యాఖ్యానించుకునే శాస్త్రీయత ఉండాలని అన్నారు. "జస్టిస్ ఆవుల సాంబశివరావు పురస్కారాలు 2023"కు గాను ప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు ఆచార్య వకులాభరణం రామకృష్ణకు, 2024కు గాను మనసు ఫౌండేషన్ స్థాపకులు మన్నం వెంకట రాయుడుకు హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఎన్‌టీఆర్ కళా వేదికపై వెంకయ్య నాయుడు పురస్కారాలు ప్రదానం చేసి మాట్లాడారు. ఆవుల సాంబశివరావు నిబద్ధత, నిజాయితీ కలిగిన న్యాయమూర్తిగా పేరు పొందారన్నారు. ఆయన నిరాడంబర వ్యక్తిత్వం, తెలుగు భాష సంస్కృతి పట్ల గౌరవం కలవారని చెప్పారు. తెలుగు భాష సంస్కృతి పట్ల యువతలో ఆసక్తి తగ్గుతోందని, నూతన విద్యా విధానం మాతృభాషలో విద్య బోధనకు సముచిత స్థానం ఇచ్చిందని తెలిపారు. ఆంధ్రుల చరిత్రపై లోతైన అధ్యయనం జరిగి సమగ్రంగా రావల్సి ఉందన్నారు. పురస్కార గ్రహీతల్లో ఒకరు చరిత్ర పరిశోధకులు కాగా, మరొకరు తెలుగు భాషా ప్రేమికులు అని అభినందించారు.

తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య కిషన్‌రావు మాట్లాడుతూ.. ఆవుల సాంబశివరావు నిబద్ధత కలిగిన మానవతామూర్తి అన్నారు. మాజీ ఉపాధ్యక్షులు ఆచార్య ఆవుల మంజులత మాట్లాడుతూ.. తెలుగులో తీర్పులు లోకాయుక్తగా తమ తండ్రి ఆవుల సాంబశివరావు ఉన్న సమయంలో ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం పాలకుల విధానాల వల్ల తెలుగే కాదు మరే భాషా సరిగా రాని పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్‌లో అంతరించి పోతున్న భాషల్లో తెలుగు కూడా చేరుతుందన్న ఆందోళన ఉందన్నారు. ఎంతో విజ్ఞాన విషయాలు తెలుగు భాషలో ఉన్నాయని తమ తండ్రి సాంబశివరావు చెప్పేవారని గుర్తు చేశారు. పురస్కార గ్రహీత ఆచార్య వకులాభరణం రామకృష్ణ మాట్లాడుతూ.. భాషా సంస్కృతులు ప్రజల ఆదరణతోనే నిలుస్తాయని, తెలుగు భాష నేర్చుకున్న వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటే.. భాష పది కాలల పాటు ఉంటుందని చెప్పారు. మరొక పురస్కార గ్రహీత వెంకట రాయుడు.. మనసు ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ స్వాగతం పలికిన కార్యక్రమానికి రెడ్డి శ్యామల వ్యాఖ్యానం చేశారు.

కర్నాటకలో నగదు ప్రవాహం

- ఎన్నికల ముందు రూ.5 కోట్ల డబ్బు స్వాధీనం

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్నాటకలో నగదు ప్రవాహం విచ్చలవిడిగా జరుగుతున్నది. సోదాల్లో భాగంగా పోలీసులు బళ్లారిలోని కంబళి బజార్‌లోని హేమ జ్యువెలర్స్ దుకాణం యజమాని ఇంటిపై దాడి చేశారు. ఇందులో భాగంగా వారి నుంచి రూ.5.60 కోట్ల నగదు, 3 కిలోల బంగారం, 103 కిలోల వెండి ఆభరణాలు, 68 వెండి కడ్డీలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.7.6 కోట్లుగా ఉంటుందని తెలుస్తున్నది. నగల దుకాణం యజమాని నరేష్ సోనీని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు హవాలా లావాదేవీకి సంబంధించినవిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ లావాదేవీలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా ఎన్నికలకు కొన్ని రోజుల ముందే బళ్లారిలో ఇంత పెద్ద మొత్తంలో నగదు, బంగారు, వెండి ఆభరణాలు బయటపడటంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తున్నది. ఇటీవల బీజేపీలో చేరిన గాలి జనార్ధన్, ఆయన కుటుంబం ప్రభావం బళ్లారిలో అధికంగా ఉంటుందనీ, అధికారులు మాత్రం ఇక్కడ ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

చివరి దశలో పంటలెండుతున్నాయ్..

- ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఆదుకోవాలి : రైతుల రాస్తారోకో



నవతెలంగాణ - చొప్పదండి

చివరి దశలో నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయి.. వెంటనే ఎస్‌ఆర్‌ఎస్‌పీ ప్రధాన కాలువ నుంచి డీ-86, డీ-87 కాలువకు నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం సమీపంలోని డీ-87 కాలువ వద్ద ప్రధాన రహదారిపై కొలిమికుంట, చాకుంటా, వెదురుగట్ట, చొప్పదండి గ్రామాల రైతులు సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న పంటలు చివరి దశలో నీళ్లలేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ వరకు ఎస్సారెస్పీ నీళ్ల వచ్చాయన్నారు. ఈ ఏడాది అధికారులు నీళ్ల విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు ఉన్నతాధికారులు స్పందించి.. చివరి మడి వరకు ఎస్‌ఆర్‌ఎస్‌పీ మెయిన్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రచారి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయగా.. ఎమ్మెల్యే, కలెక్టర్ రావాలని నినాదాలు చేశారు. ఎస్ఐ రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

100 రోజులు దాటింది..హామీలేమయ్యాయి? : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ శివారులోని హిమాయత్‌నగర్‌లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో పోలీసు శాఖలో కూడా లవ్‌జిహాదీలు జరుగుతున్నాయనీ, దానికి సీఎం రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. త్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేస్తే ముస్లిం మహిళలందరూ హర్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. క్వింటా వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఏమైందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. తెలంగాణలో బీజేపీ అధిక సీట్లు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ అనంతగిరి కొండల్లోని అనంత పద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందనీ, తాను అధిక మెజార్టీతో గెలువబోతున్నానని చెప్పారు. కేంద్రంలో మోడీ సర్కారు రాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకునిపై వైద్య సంఘాల ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ములుగు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్‌పై ఆ జిల్లా కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు బానోతు రవిచందర్ బెదిరింపులకు దిగడంపై పలు వైద్యసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం, టీవీవీపీ రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘంతో పాటు ఇతర సంఘాల నాయకులు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. రవిచందర్ వెంటనే బేషరతుగా, రాతపూర్వకంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దుకు లేని కమిటీ... వర్గీకరణకు ఎందుకు

- బీజేపీకి సతీష్ మాదిగ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దు చేసేందుకు అవసరం లేని కమిటీ, షెడ్యూల్ కులాల వర్గీకరణకు ఎందుకని మాదిగ దండోరా అధ్యక్షులు, కాంగ్రెస్ నేత దేవనీ సతీష్ మాదిగ కేంద్రంలోని బీజేపీని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 జిల్లాల మాదిగ దండోరా ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ కోసం ఉషామెహ్రా కమిషన్ వేసిందని తెలిపారు. అందుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారని గుర్తుచేశారు. ఇలాంటి వాస్తవాలను విస్మరించిన మందకృష్ణ మాదిగ మాదిగల ఓట్లు దండుకోవడాని మోసం చేస్తున్న బీజేపీని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మాదిగలకు న్యాయం చేస్తానంటూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చెప్పే మాటలు నమ్మొద్దని సూచించారు. రిజర్వేషన్లు ఎత్తేసేందుకు బీజేపీ చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ అంటూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందని తెలిపారు.

రెండు లక్షల రుణమాఫీ ఏమైంది?

- ఆర్, బీ ట్యాక్స్ వసూళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి : ఏ.మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులకు డిసెంబర్ 9 తేదీనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ. సుభాష్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కరువుతో రైతుల పంటలెండిపోతున్నా సీఎం రేవంత్‌రెడ్డికి పట్టదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు రైతులకు రుణమాఫీ ఎలా ఎగ్గొట్టాలనే ఆలోచనలో ఉందని విమర్శించారు. రుణమాఫీ అవుతుందననే ఆశతో బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుంటే ఇప్పుడు మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నదనీ, బ్యాంకర్లు రైతులకు నోటీసులిచ్చి కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. రైతుబంధు కోసం కేటాయించిన రూ. 7 వేల కోట్లు ఎక్కడ పోయాయనే దానిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.17 వేల కోట్ల అప్పు తెచ్చి బీ, ఆర్ ట్యాక్స్‌ల కోసం ఖర్చుపెడుతున్నదని విమర్శించారు. సీఎం కాకముందు రైతులకు రూ.20 వేల నష్టపరిహారం డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు రూ.10 వేలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేసి 9 శాతం కమీషన్లను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తమకు కమీషన్లు రావనే దురుద్దేశంతోనే రైతులకు నష్టపరిహారం చెల్లించడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.

మత్స్యకారులకు రాహుల్ గాంధీ వరాలజల్లు

- మెట్టు సాయికుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మత్స్యకారుల కుటుంబాలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వరాల జల్లు కురిపించారని టీపీసీసీ ఫిష్మెన్ కమిటీ చైర్మెన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల ద్వారా క్రెడిట్ కార్డులు, బోట్లకు సబ్సిడీతో పెట్రోల్, డీజిల్, చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు మూడు నెలల్లో నే జీవిత బీమా తదితర పథకాలను తమ పార్టీ ఇవ్వబోతుందని తెలిపారు. మత్స్యకారులను ఏనాడు పట్టించుకోనీ బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ వల్లే కరువు

- సామా రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చిన కరువు బీఆర్ఎస్ కట్టిన ప్రాజెక్టుల పుణ్యమేనని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మెన్ సామా రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిపోయిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులే ప్రస్తుతం తెలంగాణను ఆదుకుంటున్నాయని చెప్పారు.

ఏ మత బోధనల్లోనూ విద్వేషం, శత్రుత్వం, హింస భాగం కాదు



జోహెన్స్ బర్గ్ : ఏ మత బోధనల్లోనూ విద్వేషం, శత్రుత్వం, హింస భాగం కాదని మహాత్మాగాంధీ మనవరాలు, దక్షిణాఫ్రికా శాంతి కార్యకర్త ఎలా గాంధీ పేర్కొన్నారు. మతం పేరుతో ఈ చర్యలను ప్రోత్సహించే హిందూ విశ్వాసాలను వ్యక్తిగత కారణాలతో తప్పుగా విశ్లేషిస్తున్నారని, అలాంటి వారికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. విభజనలు, విద్వేషాలను రెచ్చగొట్టే అలాంటి శక్తులను ప్రతిఘటించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ చర్యలు హిందూ ముస్లింల మధ్య విభజనలను సష్టించడంతో పాటు గాంధీజీని, తనను హిందూ కమ్యూనిటీ నుంచి వేరుచేయడానికి చేసే ప్రయత్నమని ఎలా గాంధీ పేర్కొన్నారు. ఫీనిక్స్ సెటిల్‌మెంట్ దర్బాన్‌లో నిర్వహించిన సర్వమత సమావేశంలో గాంధీ డెవలప్‌మెంట్ అండ్ ఫీనిక్స్ సెటిల్‌మెంట్ ట్రస్ట్ ఉద్దేశపూర్వకంగా హిందూ ప్రార్థనలను విడిచిపెట్టిందన్న సోషల్ మీడియా పోస్టులపై ఆమె పైవిధంగా స్పందించారు. దర్బన్, జోహెన్స్ బర్గ్‌లోని టోల్‌స్టాయ్‌లలో మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీ ఈ సమావేశాలను ప్రారంభించారు. అప్పటి నుండి ప్రతి ఏడాది నిరవధికంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎలా గాంధీ ఫీనిక్స్ సెటిల్‌మెంట్ ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. మన విశ్వాసాలు, మత గ్రంథాలు తమను మంచి మార్గంలో నడిచేందుకు, ప్రజలపై దయ, ప్రేమ వ్యక్తం చేసేందుకు రూపొందించారని అన్నారు. వాస్తవాలను బహిరంగంగా వెల్లడించడం చాలా ముఖ్యమని, తద్వారా ప్రస్తుతం జరుగుతున్న దుశ్చర్యలను అరికట్టవచ్చని ఎలా పోస్ట్ చేసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటం ప్రాథమిక, మానవ హక్కు

సుప్రీం రూలింగ్

- పరిశుభ్రమైన వాతావరణ కొరవడితే పలు హక్కుల ఉల్లంఘనలకు దారి తీస్తుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని రాజ్యాంగంలో ప్రత్యేక ప్రాథమిక హక్కుగా, మానవ హక్కుగా సుప్రీం కోర్టు గుర్తించింది. "వాతావరణ మార్పుల వల్ల సంభవించే దుష్ప్రభావాలపై పోరాడేందుకు ప్రజలకు హక్కు వుందని ఇంకా స్పష్టంగా వ్యక్తీకరించాల్సి వుంది. బహుశా ఈ హక్కు, అలాగే పరిశుద్ధ పర్యావరణ హక్కు ఈ రెండూ కూడా ఒకే నాణానికి రెండు కోణాలు వంటివి కావడం ఇందుకు లింగ సమానత్వం, అభివృద్ధి హక్కు వంటివి పలు హక్కులు దీనితో ముడిపడి వుంటాయని పేర్కొంది. వాతావరణ మార్పులకు సంబంధించి ఎలాంటి రుగ్మతలు లేని ఆరోగ్యకరమైన వాతావరణం ప్రతి ఒక్క మానవుని ప్రాథమిక హక్కు, మానవ హక్కు అని స్పష్టం చేసింది. ఆరోగ్య పర్యావరణానికి సంబంధించిన హక్కు ఉల్లంఘించబడితే ఆ ప్రభావం అనేక హక్కులపై



పడుతుందని, జీవన హక్కు, వ్యక్తిగత సమగ్రత, ఆరోగ్యం, నీరు, గృహ నిర్మాణం, సమాచార హక్కు, భావ వ్యక్తీకరణ హక్కు, ప్రాతినిధ్య హక్కు ఇలా ప్రతి ఒక్కదానిపైనా పడుతుందని కోర్టు పేర్కొంది. అసమానమైన ఇంధన అవకాశాలు మహిళలను, బాలికలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, ఎలాంటి జీతం బత్తెం లేని ఇళ్లల్లో పనులకు ఎక్కువ సమయం ఖర్చు పెట్టడం వల్ల వారి బాధ్యతలు కూడా పెరుగుతాయని పేర్కొంది.వాతావరణ మార్పుల వల్ల తలెత్తే సమస్యలను కట్టడిచేసేందుకు కోర్టు ఒక సూచన కూడా చేసింది. సౌర విద్యుత్ పాత్ర ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది.

భారత్ తక్షణమే సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించింది. ఇందుకు మూడు కారణాలను పేర్కొంది. ఒకటి, రాబోయే రెండు దశాబ్దాల్లో అంతర్జాతీయంగా పెరగనున్న ఇంధన డిమాండ్‌లో భారత్ వాటా దాదాపు 25శాతం వుండొచ్చునని పేర్కొంది. రెండోది, విచ్చలవిడిగా వాయు కాలుష్యంతో పరిశుద్ధమైన ఇంధన వనరులు అవసరమవుతున్నాయని అంది. తగ్గుతున్న భూగర్భ జలాలు, క్షీణిస్తున్న వార్షిక వర్షపాతం మూడో కారణమని పేర్కొంది.